WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

మంగళవారం ఏప్రిల్ 22, 2025 | సంపుటి - 21 | సంచిక 215 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## కేటీఆర్‌కు బిగ్ రిలీఫ్

మహదేవ్‌పూర్ పోలీసులు నమోదు చేసిన కేసులను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ధర్మాసనం



**హైదరాబాద్, (నినాదం):** సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది

## ఆల్ టైం హై
### గ్రా.10 రూ. లక్ష దాటేసిన బంగారం ధర

2



## మా పాలసీలతో వెయ్యేళ్ల భవిష్యత్

**భారత్‌లో ఆశావాహ సమాజ ఆశయాలు.. అసాధారణ రీతికి చేరుకుంటున్నాయని, ఆ కలల్ని నిజం చేసేందుకు అమితమైన వేగంతో పని చేయాల్సి ఉంటుందన్నారు. సమగ్ర దేశాభివృద్ధి ముఖ్యమని, ప్రతి గ్రామం.. ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడిని వదలకుండా అభివృద్ధి సాగాలన్నారు.**

**న్యూఢిల్లీ, (నినాదం):** తమ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు, తాము తీసుకుంటున్న నిర్ణయాలు.. దేశ భవిష్యత్తును మరో వెయ్యేళ్ల పాటు తీర్చిదిద్దనున్నట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ▸▸తరువాయి 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయండి



- తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష
- ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదు
- మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోం
- కేసీఆర్‌కు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య వారధిగా ఉంటా: ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణను కాపాడటమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని పేర్కొన్నారు. ▸▸తరువాయి 2లో

## ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్

### ఘనంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు





**హైదరాబాద్, (నినాదం):** జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ రాష్ట్రం తన ప్రత్యేకమైన పెవిలియన్‌ను ఘనంగా ప్రారంభించింది. కిటాక్యూషు నుంచి ఒసాకా చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం భారత పెవిలియన్లో అడుగు పెట్టింది. భారత పెవిలియన్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ జోన్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ప్రారంభించారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఒసాకో ఎక్స్పో నిర్వహిస్తారు. ఒసాకో ఎక్స్‌పోలో పాల్గొన్న మన దేశంలోని తొలి రాష్ట్రం తెలంగాణ కావటం విశేషం. ▸▸తరువాయి 2లో

# నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం



## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

***తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్‌పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది.***

### జపాన్ వ్యాపారవేత్తలను ఆహ్వానించిన ముఖ్యమంత్రి
### ఒసాకా ఎక్స్ పోలో ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్

**హైదరాబాద్, (నినాదం):** భారత మార్కెట్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోండి..' అని జపాన్ కంపెనీలను సీఎం తెలంగాణకు ఆహ్వానించారు. తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలున్నాయని, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణతో

**హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్‌పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘ కాల భాగస్వామ్యంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయన్నారు.'హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి..





2లో..

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత



వివరాలు 2లో..

**వాటికన్ సిటీ:** పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూశారు. సోమవారం ఉదయం ఏడున్నరకు చనిపోయినట్లు వాటికన్ వర్గాలు ప్రకటించాయి. దీనిపై వీడియో ప్రకటనను వాటికన్ విడుదల చేసింది. వాటికన్ కామెర్లెంగో కార్డినల్ కెవిన్ ఫెరెల్ ఈ విషాద వార్తను ప్రకటించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పోప్ ఫ్రాన్సిస్.. వాటికన్ సిటీలో కన్నుమూశారు.

## బ్లాక్ మెయిల్ యూట్యూబ్ ఛానళ్లపై చర్యలు తీసుకోండి

### వారివల్ల జర్నలిజం వ్యవస్థకే చెడ్డ పేరొస్తోంది

- రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి దుర్భరం
- ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి మరింత సాయం చేస్తానని హామీ



- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్, (నినాదం న్యూస్):** జర్నలిజం అనుభవం లేకున్నా యూట్యూబ్ ఛానళ్ల ముసుగులో ఇష్టానుసారం వ్యక్తిగత దూషణలు చేస్తూ కుటుంబాలపై బురద చల్లుతూ బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వీరి వల్ల నిజమైన జర్నలిస్టులకు కూడా చెడ్డపేరు వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టు సంఘాలు, ప్రెస్ క్లబ్ నిర్వాహకులు కూడా ఈ విషయంలో కఠినంగా ఉండాలని కోరారు. అదే సమయంలో ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే యూట్యూబ్ ఛానళ్లను కచ్చితంగా ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఈ విషయంపై త్వరలోనే ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని చెప్పారు. రాష్ట్రంలో జర్నలిస్టులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్న జర్నలిస్టులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈసారి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది భారతీయ జనతా పార్టీయేనని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులందరికీ ఇండ్లు నిర్మించడంతోపాటు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతోపాటు సమాజంలో జర్నలిస్టులు గౌరవప్రదంగా జీవించేలా చర్యలు తీసుకుంటా, వేములవాడకు విచ్చేసిన కేంద్ర మంత్రి స్థానిక ▸▸తరువాయి 2లో

## అకాల వర్షం అపార నష్టం

**ఆరుగాలం కష్టమంతా వృధా అయింది. రాత్రింబవళ్లు పడిన శ్రమంతా నీటిపాలైంది**

### అకాల వర్షం అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చింది



2

వరణుడి ప్రకోపం.. రైతులకు తీరని శోకాన్ని కలిగించింది. తెలుగు రాష్ట్రాల్లో ఓవైపు భానుడి భగభగలతో ప్రజలు ఉక్కపోతకు గురవుతుంటే.. మరోవైపు ఈదురుగాలతో కూడిన వడగళ్ల వర్షాలు రైతుల్ని దెబ్బతీస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట పనికి రాకుండా పోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.



## రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తున్నారు

### సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ

**శంషాబాద్ రూరల్, (నినాదం):** రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ విమర్శించారు.

2

## వాళ్లు హంతకుల కంటే ప్రమాదకరం

### పిల్లల అక్రమ రవాణాపై సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, (నినాదం):** దేశ రాజధాని ఏరియాలో ఇటీవల అదృశ్యమైన ఆరుగురు పిల్లలను రక్షించాలని ఢిల్లీ పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది.






## ముఖంపై కారం చల్లి.. కత్తితో భర్తను పొడిచి..

**కర్నాటక మాజీ డీజీపీని ఆయన భార్యే చంపినట్లు తెలిసింది. ముందుగా ముఖంపై కారం చల్లి.. ఆ తర్వాత కత్తితో పొడిచింది. ఆరు సార్లు మెడలో పొడిచినట్లు తెలుస్తోంది. ఈ మర్డర్ కేసులో తల్లీ కూతుళ్లను అరెస్టు చేశారు.**



2

## 23న 10వ తరగతి ఫలితాలు

### వెల్లడించిన పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు





వివరాలు 2లో..

## రూ.లక్ష కోట్ల కాళేశ్వరం నిరుపయోగం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

***బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లతో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా మారిందని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టుకు గత ప్రభుత్వం రూ.1.81 కోట్లు ఖర్చు పెట్టినా ఒక్క ఎకరానికీ నీరివ్వలేదని, ఒకటి రెండు నెలల్లో పనులు ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని అన్నారు. గుత్ప ఎత్తిపోతల పథకం విస్తరణకు నిదులు మంజూరు చేసి పూర్తి చేస్తామని, అవసరమైన చోట్ల చెక్ డ్యాములు నిర్మిస్తామని మంత్రి అన్నారు.***

# రైతు భరోసా త్వరలోనే ఇస్తాం

### అన్ని పరిస్థితుల్లోనూ రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది
### రైతు మహోత్సవం ప్రారంభోత్సవంలో వ్యవసాయ మంత్రి తుమ్మల

**నిజామాబాద్ ప్రతినిధి, (నినాదం న్యూస్) :** రైతులు ఆదాయం ఉన్న పంటలను సాగు చేయాలని, అన్ని పరిస్థితుల్లోనూ రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన రైతు మహోత్సవాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్, జూపల్లి, ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణతో కలిసి మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

## ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్

ఒసాకా ఎక్స్‌పో వేదికపై తెలంగాణ తన వైవిధ్యమైన సంస్కృతి, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక అనుకూల వాతావరణం, సాంప్రదాయ కళలు మరియు పర్యాటక ఆకర్షణలను ప్రపంచం నలుమూలాల నుంచి వచ్చే సందర్శకులకు చాటిచెప్పనుంది.తెలంగాణ పెవిలియన్‌లో రాష్ట్ర సాంకేతిక పురోగతి, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక సంపదను ప్రతిబింబించే ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ వేదిక ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే దిశగా తెలంగాణ అడుగులు వేస్తోంది.

# నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం

పాటు ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఐటీ, బయో టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నామని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు. జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లతో పాటు ఆర్ఆర్ఆర్కు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఏరో స్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందన్నారు. ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్ ను తెలంగాణలో ఏర్పాటు చేస్తు న్నట్లు వివరించారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు.నైపుణ్యాల శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఈ యూనివర్సిటీ రాష్ట్రంలో ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.

# రాజ్ కసిరెడ్డిని అరెస్ట్

**అమరావతి (నినాదం):**సిట్ అధికారులు పక్కా సమాచారంతో సోమవారం ఆయన్ని అరెస్ట్ చేశారు. దుబాయ్ నుంచి హైదరాబాద్ వచ్చిన రాజ్ కసిరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఎయిర్‌పోర్టులో కాపు కాసి మరీ సిట్ అధికారులు ఆయన్ని పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సిట్ అధికారులు మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడైన రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేశారు. గత కొద్దిరోజుల నుంచి సిట్ బృందాలు రాజ్ కసిరెడ్డి కోసం వెతుకుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే సిట్ అధికారులు పక్కా సమాచారంతో సోమవారం ఆయన్ని అరెస్ట్ చేశారు. దుబాయ్ నుంచి హైదరాబాద్ వచ్చిన రాజ్ కసిరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఎయిర్‌పోర్టులో కాపు కాసి మరీ సిట్ అధికారులు ఆయన్ని పట్టుకున్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడ తరలిస్తున్నారు. మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి రాజ్ కసిరెడ్డి విచారణకు హాజరుకావాలంటూ ఏపీ హైకోర్టు ఆయనకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఆయన సిట్ అధికారులనుంచి తప్పించుకుని తిరుగుతున్నారు. ఆయన కోసం సిట్ బృందాలు గాలింపు చేపట్టాయి. హైదరాబాద్లోని జూబ్లీహిల్స్‌తో పాటు గచ్చిబౌలి, ఫైనాన్స్ డిస్ట్రిక్‌లో గాలించాయి. ఈ క్రమంలో అతడి నివాసానికి నోటీసులు అంటించాయి. అతడి కుటుంబ సభ్యులు డైరెక్టర్లుగా వ్యవహరిస్తున్న రాయదుర్గంలోని ఆరేట ఆసుపత్రితోపాటు రాజ్ కసిరెడ్డికి చెందిన ఈడీ క్రియేషన్స్ కార్యాలయంలో సోదాలు నిర్వహించాయి.

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత


ఉదయం 7:35 గంటలకు రోమ్‌లోని జెమెల్లి ఆసుపత్రిలో ఫ్రాన్సిస్ కన్నుమూశారు. నిన్న ఈస్టర్ వేడుకల్లో ఆయన పాల్గొనడం విశేషం. ఆయన 88 సంవత్సరాల వయస్సులో మరణించారు. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితమై పని చేశారు. ఆయన జీవితం విలువలతో నిండి ఉందని, విశ్వాసం, ధైర్యం, సార్వత్రిక ప్రేమకు పోప్ ప్రతీక అని ఫెర్రెల్ తెలిపారు. 1936 డిసెంబర్ 17న అర్జెంటీనాలో జన్మించిన పోప్ ఫ్రాన్సిస్.. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఎన్నికయ్యారు.

**మార్పునకు మార్గదర్శకుడు..**మార్చి 23న, పోప్ ఫ్రాన్సిస్ ఆరోగ్య సమస్యల నుంచి కోలుకుని ఆసుపత్రి నుంచి పోప్ డిశ్చార్జ్ అయ్యారు. న్యూమోనియాతో ఐదు వారాల చికిత్స తరువాత ఆయన తిరిగి వాటికన్‌కు చేరుకున్నారు. వయస్సు, ఆరోగ్య సమస్యలు ఉన్నా కూడా ఆయన సేవ విషయంలో మాత్రం వెనుకడుగు వేయకుండా ముందుకు కొనసాగారని చెప్పవచ్చు. 2013లో పోప్‌గా ఎన్నికైనప్పటి నుంచి ఫ్రాన్సిస్ చాలా విషయాల్లో తన ప్రత్యేకతను చూపించారు.

**వాటికన్ మార్పునకు కృషి..** వాటికన్ ఆర్థిక వ్యవస్థ, పాలనను సంస్కరించడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. మతపరమైన సంప్రదాయాలు, సమాజానికి ఉపయోగపడే అనేక విషయాలను అనుసరించారు. వలసదారులు, పేదలు, ఖైదీలు, అణగారినవారు అందరికీ చోటు ఇవ్వాలనే తపనతో ఆయన ముందుకు సాగారు. పర్యావరణ పరిరక్షణ, అణు ఆయుధాలపై వ్యతిరేకత, శాంతియుత జీవన విధానంపై ఆయన చేసిన ప్రచారం అనేక మందికి మార్గదర్శనం అయ్యింది. దీంతోపాటు చర్చిలలో మహిళలకు కూడా ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు పోప్.

# 23న 10వ తరగతి ఫలితాలు

**విజయవాడ, (నినాదం):** పదవ తరగతి పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఏప్రిల్ 23వ తేదీన ఈ పరీక్ష ఫలితాలు విడుదల చేస్తామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు వెల్లడించారు. సోమవారం విజయవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అధికారిక వెబ్ సైట్, వాట్సాప్ (మన మిత్ర), లీప్ యాప్‌లలో ఫలితాలు చూసుకోవచ్చని వివరించారు. మార్చి 2025, ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల ఫలితాలు, ఓపెన్ స్కూల్ పదో తరగతితోపాటు ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేస్తామని చెప్పారు. ఆ రోజు ఉదయం 10.00 గంటలకు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఫలితాలను అధికారిక https://bse.ap.gov.in, https://apopenschool.ap.gov.in/ వెబ్ సైట్లు, 'మన మిత్ర'(వాట్సాప్), LEAP మొబైల్ యాప్‌లలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఇక అభ్యర్థులు ఫలితాలను వాట్సాప్‌లో 9552300009 నంబర్‌కు "Hi" అని మెసేజ్ పంపి, విద్యా సేవలను ఎంచుకుని, ఆపై SSC పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఎంచుకుని..వారి రోల్ నంబర్‌ను నమోదు చేయడం ద్వారా వారి ఫలితాల PDF కాపీని పొందవచ్చు. అలానే సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాల లాగిన్‌ల ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. LEAP మొబైల్ యాప్ ఉపాధ్యాయులు, విద్యార్థుల లాగిన్‌ల ద్వారా కూడా ఫలితాలు పొందే సౌలభ్యం కలిగించినట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 17 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ప్రభుత్వం నిర్వహించింది. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 6,19,275 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ఇంగ్లిష్ మీడియంలో 5,64,064 మంది, తెలుగు మీడియంలో 51,069 మంది పరీక్షలు రాశారు. ఈ పరీక్షలకు హాజరయ్యేందుకు 6,49,884 మంది విద్యార్థులు ఫీజుకట్టారు. కానీ వారిలో 6,19,275 మంది పరీక్షలు రాశారు. ఈ పదో తరగతి పబ్లిక్ పరీక్ష పత్రాల మూల్యాంకనం మొత్తం 26 జిల్లాల్లో ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభమై.. ఏప్రిల్ 9వ తేదీతో ముగిసింది. ఇక మార్కులను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేసే ప్రక్రియ కూడా ముగిసింది. దీంతో ఫలితాల విడుదలకు ప్రభుత్వ రంగం సిద్ధం చేసింది.



# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయండి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, పార్టీ కార్యకర్తలకు వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, ఏ చిన్న అవసరమున్నా తనను కార్యకర్తలు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యకర్తలను కాపాడుకోవడాన్ని బాధ్యతగా భావిస్తానని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని విమర్శించారు. మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్దాలు చెబుతున్నారని తెలిపారు. 2004లో చచ్చిన పీనుగులా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. 2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్లు ప్రజలను ఏడిపించిందని అన్నారు. వందలాది మంది బిడ్డలను పొట్టనపెట్టుకొని తెలంగాణ ఇచ్చారు తప్పా ఉట్టిగా ఇవ్వలేదని అన్నారు. లక్షా 60 వేల కోట్లకుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారని తెలిపారు. తెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే చెప్పబోమని అంటున్నారని పేర్కొన్నారు. తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. 40 వేల కోట్ల విలువైన భూములను 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 10 వేల కోట్లతో రైతు భరోసా, రుణమాఫీ చేశామని మంత్రులు చెబుతున్నారు కానీ ఇప్పటికీ 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదు, 50 శాతం మందికి రైతు భరోసా రాలేదని పేర్కొన్నారు. మరి ఈ 10 వేల కోట్లు ఎక్కడ పోయినట్లు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని సూచించారు. ప్రస్తుత పాలకులు చూడటానికి తెలంగాణ వ్యక్తుల్లా ఉంటారు... కానీ పనిచేసేది తెలంగాణకు వ్యతిరేకంగా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు చెప్పింది.. లేనిపోని హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌ది అని ఎమ్మెల్సీ కవిత కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకండ్ కూడా విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారని పేర్కొన్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ ఉద్యమం పుట్టిందే ఖమ్మం జిల్లా నుంచి అని చెప్పారు.1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా పాకిందని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ద్రోహి అని విమర్శించారు. భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్ఎస్ పార్టీదే అని చెప్పారు. అలాంటి ద్రోహులను చాలామందిని చూశామని.. కుట్రలను చూశామన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఏమరపాటుగా ఉంటే కచ్చితంగా తెలంగాణను కాంగ్రెస్ ఆగం చేస్తుందని అన్నారు.

# ముఖంపై కారం చల్లి.. కత్తితో భర్తను పొడిచి..

బెంగళూరు: కర్ణాటక మాజీ డీజీపీఓం ప్రకాశ్ హత్యకు చెందిన కొన్ని డిటేల్స్ బయటకు వచ్చాయి. అతని భార్య పల్లవి అతన్ని చంపినట్లు తెలిసింది. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిన తర్వాత.. భర్త ఓం ప్రకాశ్ ముఖంపై భార్య కారంపొడి చల్లింది. ఆ తర్వాత కత్తితో భర్తను కసి తీరా పొడిచినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది. బెంగుళూరులోని తన నివాసంలో ఆదివారం కర్నాటక మాజీ డీజీపీ హత్యకు గురయ్యారు. ఈ మర్డర్ కేసులో భార్య పల్లవి అనుమానితురాలిగా ఉన్నారు. దీంతో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డీజీపీ కూతురు కీర్తిని కూడా ఈ కేసులో అరెస్టు చేశారు. బీహార్‌కు చెందిన ఓం ప్రకాశ్ 1981 ఐపీఎస్ బ్యాచ్ ఆఫీసర్. బెంగుళూరులోని విలాసవంతమైన హెచ్ఎస్ఆర్ లేవుట్‌లో మాజీ డీజీపీ ఇల్లు ఉన్నది. మాజీ డీజీపీ భారీ కాయుడు కావడం వల్ల కారం చల్లడంతో అతను ఉక్కిరిబిక్కిరయ్యాడు. అయితే కళ్ల మంటతో ఉపశమనం కోసం ఎదురుచూస్తున్న సమయంలో.. భార్య పల్లవి కత్తితో పలుమార్లు భర్తను పొడిచేసింది. ఆ స్పాట్‌లోనే అతను చనిపోయినట్లు కొన్ని వర్గాల ద్వారా తెలిసింది. భర్తను చంపిన ఆవేశంలో పల్లవి ఓ మిత్రురాలికి వీడియో కాల్ చేసింది. రాక్షసుడిని చంపేశానని ఆమె ఆ వీడియో కాల్‌లో చెప్పింది. అయితే ఇటీవల కొన్నాళ్ల నుంచి డీజీపీ దంపతుల మధ్య గొడవలు అవుతున్నాయి. ఆ దంపతులు మూడు అంతస్తుల బిల్డింగ్‌లో ఉంటున్నారు. అయితే గ్రౌండ్ ఫ్లోర్‌లో భర్తపై భార్య అటాక్ చేసినట్లు తెలిసింది. లంచ్ ముగిసిన తర్వాత సాయంత్రం 4 గంటల ప్రాంతంలో మర్డర్ జరిగింది. రెండు కత్తులతో కనీసం ఆరుసార్లు మెడలో, నెత్తి వెనుకు భాగంలో పొడిచింది. ఫ్యామిలీలో ప్రాపర్టీ ఇష్యూ ఉన్నట్లు తెలిసింది. కర్నాటకలోని దండేలిలో ఉన్న భూమి కోసం ఇంట్లో తరుచూ గొడవలు జరుగుతున్నాయి. మాజీ డీజీపీ ఓం ప్రకాశ్‌పై ఫిర్యాదు చేసేందుకు కొన్ని నెలల క్రితం హెచ్ఎస్ఆర్ లేవుట్ పోలీసు స్టేషన్‌కు ఆయన భార్య పల్లవి వెళ్లింది. ఆ పోలీసు స్టేషన్ సిబ్బంది ఆమె ఫిర్యాదు స్వీకరించేందుకు నిరాకరించారు. దీంతో ఆమె అక్కడే ధర్నా చేపట్టింది. పోలీస్ స్టేషన్ ఎదుటే బైఠాయించింది. పల్లవికి చాన్నాళ్ల నుంచి ఆరోగ్యం సరిగా లేదు. ఆమెకు షిజోఫ్రేనియా ఉన్నట్లు తెలిసింది. ఆ వ్యాధి చికిత్స తీసుకుంటోందామె. 68 ఏళ్ల రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ స్వస్థలం బీహార్‌లోని చంపారన్. అతను జియాలజీ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ చేశాడు. మార్చి 1, 2015 నుంచి బెంగుళూరు డీజీపీగా చేశారు. పూర్తి విచారణ తర్వాత హత్య వివరాలు తెలుస్తాయని కర్నాటక హోంశాఖ మంత్రి జీ పరమేశ్వర్ తెలిపారు.

# అకాల వర్షం.. అపార నష్టం

నాగర్ కర్నూల్ జిల్లాలో మామిడి రైతులను అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. అచ్చంపేట మండలం లింగోటంలో మామిడి కాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. మరోవైపు కోతకు వచ్చిన వరి నేలవాలగా, కల్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. అప్పులు చేసి పంటకు పెట్టుబడిగా పెడితే.. కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతన్నలు వాపోతున్నారు. వరంగల్, ములుగు, మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ జిల్లాల్లో అకాల వర్ష బీభత్సంతో ఊహించని నష్టం వాటిల్లింది. పంట మొత్తం వర్షార్పణమైంది. వరి, మామిడి, మొక్కజొన్న, మిర్చి పంటలు నీటిపాలయ్యాయి. కళ్లెదుటే ధాన్యం నీళ్లలో కొట్టుకుపోవడంతో కర్షకులు కన్నీటిపర్యంతమయ్యారు. సుమారు 21 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనాలు చేశారు. ఆరబోసిన ధాన్యం తడవడంతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఈదురు గాలులతో వర్షం బీభత్సం సృష్టించింది. పలు చోట్ల భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో జనాలు భయాందోళనకు గురయ్యారు. ఈదురు గాలుల ధాటికి పలు చోట్ల ఇళ్ల పైకప్పులు ఎగిరిపడ్డాయి. కర్నూలు జిల్లాలో పిడుగుపాట్లూ కలకలం రేపాయి. ముగ్గురు మృతి చెందారు. వేరువేరు చోట్ల జరిగిన ఈ ప్రమాదాల్లో స్థానికంగా విషాదం నెలకొంది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఇద్దరు.., ఆలూరు నియోజకవర్గంలో మరొకరు మృతి చెందారు.

## వాళ్లు హంతకుల కంటే ప్రమాదకరం

ఈ సందర్భంగా పిల్లల అక్రమ రవాణాపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడేవారిని చట్టం ముందు నిలబెట్టాలని, అలాంటి ముఠాలు ఈ సమాజానికి ఎంతో ప్రమాదకరమని హెచ్చరించింది. నవజాత శిశువులను లక్షల రూపాయలకు అమ్ముతున్నట్లు వచ్చిన వార్తలపై జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్ మాధవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం సుమోటోగా విచారణ చేపట్టింది. 'ఆ ఆరుగురు చిన్నారుల ఆచూకీని గుర్తించండి. పిల్లలను అమ్ముతున్న, కొంటున్న వారిని చట్టం ముందు నిలబెట్టండి. వారందరూ నిందితులే. వారంతా సమాజానికి పెద్ద ముప్పుగా పరిణమించారు' అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిల్లల అక్రమంగా రవాణా చేసేవాళ్లు హంతకులకంటే ప్రమాదకరమని జస్టిస్ పార్థీవాలా అన్నారు. 'ఎవరైనా ఒక వ్యక్తిని హత్య చేస్తే దాని వెనుక పలు కారణాలు, ఉద్దేశాలు ఉంటాయి. ఆ తర్వాత అతడు మరో హత్య చేయకపోవచ్చు. కానీ పిల్లలను కిడ్నాప్ చేసి అమ్మేవారు ఆ నేరాలకు మళ్లీమళ్లీ పాల్పడుతున్నారు. వారు ఈ సమాజానికి హంతకుల కంటే ప్రమాదకరమైనవారు' అని సుప్రీంకోర్టు ఆందోళన వెలిబుచ్చింది. ఢిల్లీలో పిల్లల అక్రమ రవాణా రాకెట్ వెనుకున్న కీలక సూత్రధారిని వెంటనే పట్టుకోవాలని పోలీసులను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో చిన్నారులను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు విక్రయిస్తున్నారని, దీని వెనుక ఒక పెద్ద ముఠా పనిచేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని పేర్కొంది. ఈ సందర్భంగా పోలీసులు.. కొందరు పిల్లలను ఎవరూ కిడ్నాప్ చేయడం లేదని, తల్లిదండ్రులే విక్రయిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దాంతో పిల్లలు దొరికినా ఎవరైనా తల్లిదండ్రులు వారిని తిరిగి తీసుకోవడానికి తల్లిదండ్రులు సిద్ధంగా లేకపోతే.. ప్రభుత్వమే వారి బాధ్యత తీసుకోవాలని కోర్టు సూచించింది. ప్రతి ఏడాది దాదాపుగా రెండు వేల మంది పిల్లల అక్రమ రవాణా కేసులు వెలుగులోకి వస్తున్నాయని జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

## రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తున్నారు

హైదరాబాద్ శంషాబాద్ పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మొదటి రోజు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో బహిరంగ సభ స్థానిక ఎంఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో ప్రధాని నరేంద్రమోదీ ఉన్నారని నారాయణ విమర్శించారు. అందులో భాగంగానే అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను రద్దు చేశారని వివరించారు. కార్మికుల హక్కులను కాలరాయడంతో కార్మికులు యాజమాన్యాలు చెప్పిన విధంగా ఉండాలనే చట్టాలు తీసుకువచ్చారని మండిపడ్డారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో అన్ని వర్గాలకు న్యాయం చేయకుండా కేవలం బీజేపీ నాయకులు పెట్టుబడిదారులకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకోవడం కోసం కృషి చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అడ్డుకోవడం కోసం సీపీఐ కృషి చేస్తూ అనేక పోరాటాలు చేస్తుందని వివరించారు. దేశంలో ఇతర మతాలను కించపరిచే విధంగా వారి హక్కులను లేకుండా చేస్తున్న బీజేపీకి ప్రజలు తగ్గిన బుద్ధిచెప్పాలని నారాయణ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి సైతం తెలంగాణను అభివృద్ధి చేయకుండా పట్టుబడుల పేరుతో విదేశాలలో జల్సాలు చేస్తున్నారని ఆరోపించారు. అనేక వనరులు ఉన్న తెలంగాణలో అభివృద్ధి చేయలేని రేవంత్‌రెడ్డి విదేశాలలో పర్యటించి తెలంగాణ ప్రజల సొమ్ముతో సోకులు చేస్తున్నారని విమర్శించారు. పేదలకు న్యాయం జరిగే విధంగా అభివృద్ధి పనులు చేయాలని సలహా ఇచ్చారు.

# గ్రా.10 రూ. లక్ష దాటేసిన బంగారం ధర

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం ఇవాళ ఆల్ టైం హై కి చేరింది. అంతర్జాతీయంగా అమెరికా–చైనా సుంకాల ఉద్రిక్తతల మధ్య బంగారం ధర లక్ష రూపాయల మార్క్ చేరుకుంది. డాలర్ బలహీనం కావడం కూడా బంగారం రేటు పెరుగుదలకు దారి తీసింది. ఢిల్లీలో బంగారం ధర పది గ్రాములకు రూ.1 లక్ష రూపాయల దగ్గరకు చేరింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం సోమవారం 10 గ్రాములకు రూ.99,800గా ఉంది. దీనికి 3శాతం జీఎస్టీ కలిపితే పది గ్రాముల గోల్డ్ ధర అక్షరాలా.. ఒక లక్షా 2వేల 794(1,02,794). శుక్రవారం 10 గ్రాముల ధర రూ.98,150 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితులే బంగారం పెరుగుదలకు కారణంగా మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అటు, 99.5% స్వచ్ఛమైన బంగారం కూడా గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది. మునుపటి మార్కెట్ ముగింపులో 10 గ్రాములకు రూ.97,700 కాగా, ఇవాళ 10 గ్రాములకు రూ.99,300 కొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది. కాగా, ఈ సంవత్సరం ప్రారంభం నుండి, బంగారం ధర రూ.20,850 పెరిగింది. ఇది గత సంవత్సరం ముగింపు నుండి 10 గ్రాములకు 26.41% పెరుగుదలను నమోదు చేసింది. బంగారంతో పాటు, ఇవాళ వెండి ధరలు కూడా పెరిగాయి. కిలోకు రూ.500 పెరిగి రూ.98,500కి చేరుకున్నాయి. శుక్రవారం కిలోకు రూ.98,000 వద్ద వెండి రేటు ఉంది. ఇక, మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో, జూన్ డెలివరీ గోల్డ్ ఫ్యూచర్స్ రూ.1,621 పెరిగి, (1.7 శాతం) 10 గ్రాములకు రూ.96,875 కొత్త గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో, స్పాట్ గోల్డ్ కూడా వార్తల్లో నిలిచింది. ఔన్సుకు USD 3,397.18 రికార్డు గరిష్టానికి చేరుకుంది. తరువాత ఔన్సుకు USD 3,393.49కి కొద్దిగా తగ్గింది. ప్రపంచ స్థాయిలో, బంగారం ఫ్యూచర్స్ మొదటిసారిగా గణనీయమైన USD 3,400 పరిమితిని అధిగమించడం విశేషం. ఇక హైదరాబాద్ మార్కెట్లో ఇవాళ ధరలు చూస్తే 24 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములకు 94,660గా ఉంది. అదే, 22 క్యారెట్ల బంగారం ధర అయితే, 90, 150 ఉంది. విజయవాడలో కూడా ఇవే ధరలు ఉన్నాయి.

## బ్లాక్ మెయిల్ యూట్యూబ్ ఛానళ్లపై కఠిన చర్యలు తీసుకోండి

ప్రెస్ క్లబ్ (ఐజేయూ)ను సందర్శించారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి గతంలో రూ.10 లక్షల మేరకు ఎంపీ లాడ్స్ నిధులను మంజూరు చేశారు. ఆ నిధులతోపాటు దాతల సాయంతో నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బండి సంజయ్ ను గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ, నేను ఈరోజు ఈస్థాయికి వచ్చానంటే మీడియా సహకారమే కారణం. ప్రజల కోసం తాను చేసిన ఉద్యమాలను, కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంవల్లనే నాకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు వచ్చింది. మీడియా సహకారం లేకపోతే కరీంనగర్ కే పరిమితమయ్యేవాడిని. గత ఐదేళ్లలో బీజేపీ అనేక ఉద్యమాలు చేసిందన్నారు. ఏ ఉద్యమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేయకపోయినా కాంగ్రెస్ కు అధికారం లభించడంతో ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. గత 17 నెలలుగా కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడంతో ప్రజల పరిస్థితి పెనం నుండి పొయ్యిలో పడ్డట్లయింది. జర్నలిస్టుల జీవితాలు కూడా దుర్భరంగా మారాయి. హెల్త్ కార్డులు పనిచేయడం లేదు. డబుల్ బెడ్రూం ఇండ్లు కలగానే మారాయి. ఇటీవల కాలంలో యూట్యూబ్ ముసుగులో జర్నలిజం అనుభవం లేని జర్నలిజం అనుభవం లేకున్నా యూట్యూబ్ ఛానళ్ల ముసుగులో ఇష్టానుసారం వ్యక్తిగత దూషణలు చేస్తూ కుటుంబాలపై బురద చల్లుతూ బ్లాక్ మెయిలింగ్ పాల్పడుతున్నారు. వేములవాడ ఆలయ అభివృద్ధికి నేను కట్టుబడి ఉన్నాను. ఈ ఏడాది కచ్చితంగా కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తా. ఈ విషయంలో మొండిపట్టుదలతో ఉన్నా. అంతేగాకుండా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం అహర్నిశలు క్రుషి చేస్తా. ఇప్పటికే నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రూ.5 లక్షల చొప్పున ఉపాధి హామీలిచ్చాను. సీఎస్సార్ ఫండ్స్ కింద వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన. అయినా కొందరు కావాలని కరీంనగర్ కు బండి సంజయ్ నయాపైసా కూడా తేలేదని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

# కేటీఆర్‌కు బిగ్ రిలీఫ్

న్యాయస్థానం. మరి ఇంతకీ ఆయనపై ఏం కేసు పెట్టారు.. హైకోర్టు ఏ కేసును కొట్టేసింది.. పూర్తి వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం. మేడిగడ్డ బ్యారేజీపై డ్రోన్ ఎగురవేశారనే కారణంతో కేటీఆర్ సహా మరికొంతమందిపై మహదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అయితే, ఈ కేసును సవాల్ చేస్తూ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. గత కొంతకాలంగా ఈ వ్యవహారంపై హైకోర్టులో విచారణ జరుగుతోంది. సోమవారం కూడా కోర్టులో విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమేమీ కాదని కేటీఆర్ తరపు న్యాయవాది టీవీ రమణారావు వాదించారు. రాజకీయ కక్షతనే కేసు నమోదు చేశారని న్యాయవాది టీవీ రమణ కోర్టుకు తెలిపారు. దీనికి రియాక్ట్ అయిన పబ్లిక్ ప్రాసిక్యూటర్.. డ్రోన్ ఎగురవేయడం డ్యామ్ భద్రతకే ప్రమాదమన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. కేటీఆర్‌పై మహదేవ్‌పూర్ పోలీసులు నమోదు చేసిన కేసులను కొట్టేసింది. ఈ మేరకు తీర్పు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. మేడిగడ్డ బ్యారేజీ కూలిపోయిందంటూ, బీఆర్ఎస్ అవినీతికి ఇదే నిదర్శనం అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కేటీఆర్.. తమ పార్టీ నేతలతో కలిసి జూన్‌లో భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు. ఆ టైమ్ లో బీఆర్ఎస్ కార్యకర్తలు కొందరు డ్రోన్ ఎగురవేసి మేడిగడ్డ బ్యారేజీ వీడియోలు తీశారు. ఆ వీడియోలను యూట్యూబ్, ఫేస్ బుక్, ఎక్స్ తదితర సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌లో అప్ లోడ్ చేశారు. దాంతో అవి కాస్తా వైరల్ అయ్యాయి. ఈ వీడియోలను పోస్ట్ చూస్తే.. మేడిగడ్డ బ్యారేజీకి ఏం కాలేదని, పెద్ద ఎత్తున వరద వచ్చినా తట్టుకున్నదని, ప్రభుత్వం కావాలనే మేడిగడ్డపై రాజకీయం చేస్తుందని ప్రచారం చేశారు. అయితే, డ్రోన్ కెమెరాతో వీడియో చిత్రీకరణకు బీఆర్ఎస్ ముందస్తు అనుమతి తీసుకోలేదంటూ ఇరిగేషన్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేటీఆర్, బాల్క సుమన్, గండ్ర వెంకటరమణా రెడ్డి సహా పలువురిపై మహదేవ్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనపై నమోదైన కేసును కొట్టివేయాలని హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, కేవలం రాజీయ కక్షతనే తనపై కేసు నమోదు చేశారని, తక్షణమే ఆ కేసును కొట్టివేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో పలు దఫాలుగా వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. సోమవారం నాడు కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

# రైతు భరోసా త్వరలోనే ఇస్తాం

రైతు మహోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శాస్త్రవేత్తల సూచనలకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని కోరారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. డ్రిప్ వ్యవసాయం చేసే రైతులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. త్వరలోనే రైతు భరోసా అందజేస్తామని, రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు ఉన్నా రూ.33వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు.

**వడగండ్ల బాధిత రైలుకు కేసీఆర్ పరిహారం ఇవ్వలేదు**

**: ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

గత పదేళ్ళలో కేసీఆర్ వడగండ్ల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. రాష్ట్ర మంత్రులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. బీఅరెస్ హయాంలో అధికారులు కేసీఆర్ భజన చేశారని, వారు పద్ధతి మార్చుకోవాలని సూచించారు. అధికారుల దొంగమాటలు నమ్మకుండా ,ప్రాణహిత చేవేళ్ళ ప్యాకేజి 21,21 పనులు పూర్తి చేయించాలని మంత్రులకు షబ్బీర్ విజ్ఞప్తి చేశారు.

**ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా రైతుల కోసం పథకాలు**

**: జిల్లా ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**

బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.8లక్షల కోట్లు అప్పులు చేయగా అధికారంలోకి వచ్చిన తరువాత తమ ప్రభుత్వం రూ.లక్షా 40వేల కోట్ల వడ్డీ చెల్లించిందని జిల్లా ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రాష్ట ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా రైతుల కోసం పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. తమది రైతు ప్రభుత్వమని, రైతులు ఓటు వేస్తేనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన సాగుతోంది. మళ్ళీ 90 సీట్లకు పైగా గెలుస్తామని అన్నారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల్లో పూడిక తీత పనులు చేపట్టి నీటి నిలువ సామర్థ్యం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మా పాలసీలతో వెయ్యేళ్ల భవిష్యత్తు



ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 17వ సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ఆయన ప్రసంగించారు. భారత్‌లో ఆశావాహ సమాజ ఆశయాలు.. అసాధారణ రీతికి చేరుకుంటున్నాయని, ఆ కలల్ని నిజం చేసేందుకు అమితమైన వేగంతో పని చేయాల్సి ఉంటుం దన్నారు. సమగ్ర దేశాభివృద్ధి ముఖ్యమని, ప్రతి గ్రామం.. ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడిని వదలకుండా అభివృద్ధి సాగాలన్నారు. ప్రభుత్వ స్కీములు ప్రజలకు చేరిన తీరును బట్టి.. పరిపాలనా నాణ్యత తెలుస్తుందన్నారు. ప్రజలకు అన్ని స్కీములు చేరితే అప్పుడు ఆ ప్రభావం గ్రౌండ్ స్థాయి నుంచి మారుతుందన్నారు. గత పదేళ్లలో భారత్ అసాధారణ రీతిలో మార్పులను చవిచూసిందన్నారు. పరిపాలన, పారదర్శకత, ఆవిష్కరణ అంశాల్లో భారత్ కొత్త ప్రమాణాలను నెలకొల్పిందన్నారు. ఇది టెక్నాలజీ యుగమని, అయితే వ్యవస్థలను సమర్థవంతంగా మేనేజ్ చేయడమే పరిపాలన అని ప్రధాని తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT KHUSHIGUDA**

**SOP. No.15 OF 2025**

**Between:**
Smt. Amdur Neela ...**Petitioner**
AND
Sri. Amdur Venkateshwar Rao & Others. ...**Respondents**

**To,**
R 6) All Concerned.

The general public is put to notice that the Petitioner has filed the above Petition under Section 372 of Indian Succession Act, 1925 to grant succession certificate in her favour declaring her as the legal heir of Late Sri. A. Narsing Rao who expired on 07.03.2014 and to claim the amount lying in the account bearing No. 52191117413 of Late Sri. A. Narsing Rao from the respondent No.5 bank, i.e., State Bank of India, Habsiguda Branch, Medchal Malkajgiri District.

The said case is posted on 09.06.2025 for appearance. If anybody having any objections/claim they may approach the Hon'ble court either in person or through duly instructed agent/pleader on the said date at 10.30 A.M. before the Hon'ble Court, as otherwise, the Hon'ble Court will proceed with the matter in absence basing on the material available on record.

**// BY ORDER OF THE COURT //**

**MATTAPALLY SRINIVAS**
ADVOCATE
Counsel for Petitioner
H.No.2-3-930,
Road No.2,
Arunodaya Nagar Colony, Nagole,
Hyderabad-500 068
Mobile: 9848804811
Email:69matsri@gmail.com

**IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE-Cum-III ADDL. JUDICIAL MEGISTRAGE OF FIRST CLASS Medchal-Malkajgiri District At: MALKAJGIRI**
**O.S. No. 294 of 2025**

**Between:**
**RAVI SATYANARAYANA** ....**Plaintiff**
**AND**
1.THE MUNICIPAL COMMISSIONER, GHMC KAPRA
2.WHOM SO EVERY IT MAY CONCERN ........**Defendants**

The General Public may take Notice that the Plaintiff has filed above suit against Defendants before the above said Hon'ble Court for the relief to Declare Plaintiff as legal heir and successor of Late. RAVI ANNAPURNESWARI and the same matter is posted to 05-05-2025 by inviting the objections from general public before for granting the said relief. If any person or anyone has any objections may appear either in person or through Counsel on 05-05-2025 at 10:30 A.M., in the said matter before in the court of Hon'ble III Addl. Junior Civil Judge-Cum-III Addl. Judicial Magistrate of First Class, Medchal Malkajgiri Dist. At Malkajgiri , otherwise the matter will be decided accordingly.

**// By Order of the Court//**

**T. Balaram Chowdary**
**Nagaraju Devarapalli**
**P. Sunita**
Advocates
Off: H.No.1-8-27/1/4,
North Kamala Nagar,
ECIL Post, Hyderabad
Phone No. 9963761217
Email ID: dnagaraju1@gmail.com

# తగ్గుతున్న బియ్యం ధరలు

- ఆనందపడుతున్న ప్రజలు....
- సన్నబియ్యం పంపిణీ అక్రమ తరలింపునకు అడ్డుకట్ట

**కోదాడ,(నినాదం):** మార్కెట్‌లో బియ్యం ధరలు తగ్గుముఖం పట్టాయి. దీంతో ప్రజలు ఆనంద పడుతున్నారు. ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడంతో మార్కెట్లో బియ్యం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. బియ్యము అక్రమంగా తరలించడం అడ్డుకట్టఅయ్యింది.ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం ధరలు పరిశీలిస్తే బీపీటీ రకం సోనా బియ్యం రూ.5,400, ఆర్‌ఎన్ఆర్ రూ.5,400, జైశ్రీరామ్ రూ. 5,500, హెచ్ఎంటీ రైస్ రూ.5,600 ఉన్నాయి. గత నెలతో పోలిస్తే ప్రస్తుత మార్కెట్లో కొత్త బియ్యం రకాన్ని బట్టి రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నారు. ఈ నెలలో క్వింటాల్ రూ.400 నుంచి రూ. 600ల ధరలు వరకు తగ్గాయి.

**రూ.70 కిలోధర రూ.50కి పడిపోయింది**

'జనవరి నుండి మార్కెట్లో పాత బియ్యం రూ.70 వరకు ధర పలికింది. ప్రస్తుతం ఆ పాత బియ్యం ధర రూ.50కి పడిపోయింది. .సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 610 రేషన్‌దుకాణాలు, 3,05,564 రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ కార్డుల్లో సుమారు 8.79లక్షల మంది లబ్ధిదారులు ఉండగా, ప్రతి నెల సుమారు 4,750 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీచేస్తున్నారు. గతంలో ఎన్ని లేనివిధంగా రేషన్ షాప



ల వద్ద ప్రజలు గుమ్మిగుడుతున్నారు.

**బ్లాక్ మార్కెట్ తగ్గుముఖం అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట**

రేషన్ దుకాణాల ద్వారా ఇచ్చే దొడ్డు బియ్యం లబ్దిదారులు అందులో 50 శాతం మంది తీసుకొని తిరిగి అమ్ముకునేవారు. ఆ దొడ్డు బియ్యాన్ని రూ.10 నుండి రూ.12 కొనుగోలు చేయడానికి రేషన్ షాపుల ప్రతినెల ఒకటి నుండి 15వ తారీకు వరకు తీసుకుంటూ అక్రమ బియ్యం తరలింపుదారులు 10 నుంచి 20వ తారీకు వరకు వారు ప్రతి ఇంటికి తిరిగి దొడ్డు బియ్యం కొంటామని బస్తా సంచులు పట్టుకొని తిరిగేవారు దొడ్డు బియ్యం కావడం అందులో నాణ్యత లేకపోవడంతో పలువురు అమ్ముకునేవారు. ప్రస్తుతం ప్రజలు నమ్మకపోవడంతో వారు రావడం లేదు వాళ్ళ అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేసినట్టు అయ్యింది. దొడ్డు బియ్యం అక్రమ తరలించి ఎక్కువగా కోళ్ల ఫారాలకు సంబంధించిన దాణా తయారు చేసేవారు.సూర్యాపేట జిల్లా నుండి పెద్దఎత్తున ఈ అక్రమ ధాన్యం తరలిపోయేది. ప్రస్తుతం ఒక్కసారిగా ఈ అక్రమ ధాన్యం నిలిచిపోయింది. సన్నబియ్యం రావడం, ఆ బియ్యం నాణ్యతగా ఉండడం ఒక కారణం. ఇటీవల జరిగిన సీతారాముల కల్యాణానికి ఒడి బియ్యం మొత్తం సన్నబియ్యం రావడం జరిగిందని పలువురు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి ఎమ్మెల్యేల వరకు ఆ సన్నబియ్యాన్ని పేదవారి ఇంట్లో తిని వారిలో చైతన్యం నింపడానికి ప్రయత్నిస్తున్నారు. దీంతో ముఖ్యమంత్రి స్థాయి నాయకులే రేషన్ షాపులో సన్నబియ్యం తిన్నారని, అవి నాణ్యతగా ఉన్నాయని చర్చించుకుంటున్నారు. దొడ్డు బియ్యాన్ని అక్రమంగా పాలిషా చేసే రైస్ మిల్లర్లు గొంతులో వెలక్కాయ పడ్డట్లు అయ్యింది.

**లబ్ధిదారుల సంతోషం**

గతంలో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణీ చేయడంతో వాటిని తినకుండా విక్రయించి సన్నబియ్యం కొనుగోలు చేశారు. దీంతో సన్నబియ్యం ధరలు మార్కెట్లో విపరీతంగా పెరిగాయి. చౌక ధరల దుకాణాల్లో ఇచ్చే దొడ్డు బియ్యాన్ని ప్రజలు తినడం లేదని గ్రహించిన ప్రభుత్వం ఈ ఉగాది నుంచి లబ్ధిదారులందరికీ సన్నబియ్యం పంపిణీ ప్రారంభం చేసింది. ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం నాణ్యతతో ఉండడంతో మార్కెట్లో కొనుగోలు చేయకుండా లబ్ధిదారులు రేషన్ దుకాణాల వద్ద క్యూ కడుతున్నారు. దీంతో ప్రస్తుతం మార్కెట్లో సన్నబియ్యం ధరలు తగ్గుముఖం పడితే మరోవైపు ఇప్పటికే ప్రభుత్వం అందజేస్తున్న సన్న బియ్యం జిల్లాలో 80శాతం మేర పంపిణీ పూర్తయినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క సమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710, డి.నెం. 4-11430/1బి, 1వ అంతస్తు, నేషనల్ ఫంక్షన్ హాల్ దగ్గర, డివికె రోడ్, నల్గొండ-508001 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **21.04.2025న స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు 07.11.2023 ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) పద్మ సా మిల్ అండ్ టింబర్ డిపో ప్రొప్రైటర్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి తండ్రి **లక్ష్మారెడ్డి,** వయస్సు: 54 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇం.నెం. 5-55, యెన్నారం గ్రా॥, పెద్దభావిగూడెం, నల్గొండ జిల్లా, పిన్ కోడ్: 508113, సెల్ నెం. 9441362700. **2) మెట్టు శ్రీనివాస్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి,** వయస్సు: 54 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇం.నెం: 5-55, యెన్నారం గ్రామం, పెద్దభావిగూడెం, నల్గొండ జిల్లా, పిన్ కోడ్: 508113. సెల్ నెం: 9441362700. **3) మెట్టు అరుంధతి భర్త శ్రీనివాస్ రెడ్డి,** వయస్సు: 48 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం: 5-55, యెన్నారం గ్రా॥, పెద్దభావిగూడెం, నల్గొండ జిల్లా, పిన్ కోడ్: 508113, సెల్ నెం. 9705117555. **4) మర్మా నారాయణ తండ్రి శ్రీరాములు,** వయస్సు: 63 సంవత్సరాలు, వృత్తి: డాక్టర్, నివాసం: 1-48/బి, మెయిన్ రోడ్, నార్కట్‌పల్లి గ్రామం మరియు మండలం, నల్గొండ జిల్లా, పిన్‌కోడ్: 508254. సెల్ నెం: 9346936951. | రూ. 28,02,769/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల రెండు వేల ఏడు వందల అరవై తొమ్మిది మాత్రమే) |

**NLGD2TF2012310008 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి యజమాని పేరు: **మెట్టు అరుంధతి భర్త శ్రీనివాస్ రెడ్డి,** తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: **30.12.2020,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **16387/2020,** నల్గొండ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. నల్గొండ జిల్లా, నార్కట్‌పల్లి మం॥, చెరువుగట్టు గ్రా॥ వద్ద సర్వే నెం. 774లో రెసిడెన్షియల్ జోన్ లోపల 480.00 చ॥గ॥లు దానికి సమానమైన 401.34 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 82 మరియు 84 యావదాస్తి. డాక్యుమెంట్ నెం. 16387/2020. **సరిహద్దులు: ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 80, **తూర్పు:** 24 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 81 మరియు 83.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: నల్గొండ — సం/- అధీకృత అధికారి
తేది: 21.04.2025 — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# రైతులను ఇబ్బంది పెట్టడం లేదు



- మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**ఎల్కతుర్తి, ఏప్రిల్21(నినాదం న్యూస్):** రైతులు స్వచ్ఛందంగా భూమిని టిఆర్ఎస్ పార్టీకి అప్పగించారు. రైతులను ఎలాంటి ఇబ్బంది పెట్టడం లేదని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. తామేదో కాలువలు గట్లు ధ్వంసం చేస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు గారు అనడం సరికాదని అన్నారు. వరి పంటలు వేసిన సందర్భంలోనే దేవాదుల నుండి నీరు రాలేదు. ఇప్పుడు ఎక్కడి నుండి నీళ్లు వస్తున్నాయని ఆయన అన్నారు. రైతులను అడిగి, కాల్వలను నడవడం కొరకు మొరంతో పూడ్చివేసామని. మీటింగ్ కాగానే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరి చేస్తామని హామీ ఇచ్చామని తెలిపారు. పక్క నియోజకవర్గం ఎమ్మెల్యే గారిని వారి నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారు. ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తామే చూసుకుంటామని హామీ ఇచ్చారు. మీటింగ్ అయిపోయాక దగ్గర ఉండి రైతుల ఇబ్బందులను సరి చేస్తామన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, వైస్ ఎంపీపీ నగేష్, సొసైటీ వైస్ చైర్మన్ శేషగిరి, పోరెడ్డి రవీందర్ రెడ్డి, ఎల్తూరి స్వామి, గొల్లె మహేందర్, యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, గుండేటి సతీష్, తదితరులున్నారు.

Chola
Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, C54 & 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి చెన్నై-600 032, టి.ఎన్.

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన **కాలమ్-(సి)లో** వివరించిన స్థిరాస్తి (ఆస్తులు) సెక్యూర్డ్ క్రెడిటార్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** హౌసింగ్ యొక్క **అధీకృత అధికారిచే కాలమ్-(డి)లో** వివరించిన విధముగా నిర్మాణాత్మక స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద **కాలమ్-(ఎ)లో** సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/ తనఖాదారు(లు)/ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) యొక్క (మరణించినందున)/న్యాయవారసులు, న్యాయప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియనివారు),** ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైని(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనతా రకము | [E & F] రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|
| రుణ ఖాతా నెం.(లు): **HL04KHL000017982** 1) గంజి గురువయ్య, 2) గంజి రమాదేవి, 3) సురేష్ జెల్లా చిరునామా : క్ర.సం.1 & 2 కొరకు : ఇం.నెం. 3-3, బిల్లుపాడు, తల్లాడ, బిల్లుపహాడ్, తల్లాడ, తల్లాడ, ఖమ్మం, తల్లాడ-507167. **మరియు** ఇం.నం. 1-236/2, సర్వే నం. 890/ఎఎ, తల్లాడ, ఆర్& జిపి & మండల్, తల్లాడ, ఖమ్మం, తల్లాడ-507167. **చిరునామా : క్ర.సం.3 కొరకు** : ఇం.నం. 7-114, జవహార్ నగర్, సత్తుపల్లి, సత్తుపల్లే, సత్తుపల్లే, తెలంగాణ - 507153. | **20.04.2025** నాటికి రూ. **22,98,173/-** (రూపాయలు ఇరవై రెండు లక్షల తొంభై ఎనిమిది వేల ఒక వంద డెబ్బై మూడు మాత్రమే) | ఖమ్మం జిల్లా మరియు తల్లాడ మండలం, తల్లాడ గ్రామం, సర్వే నం. 890/^బి, (డాక్యుమెంట్ 890/ఎఎ ప్రకారం) పరిధిలో 242.00 చ.గ.ల విస్తీర్ణం, డి.నం. 1-236/2, గల నివాస గృహము యావత్తు. సి.ఆర్.సి.సి. విస్తీర్ణం 417.71 & టిన్‌షీట్ విస్తీర్ణం 175.96 చ.అ.ల క్రింద **సరిహద్దులు: తూర్పు:** టి. వెంకటేశ్వరావు స్థలము, **పడమర:** బొడ్డు కృష్ణ స్థలము, **ఉత్తరం:** కే రంగారావు స్థలము, **దక్షిణం:** జి.పి రోడ్డు. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ.27,67,485/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల అరవై ఏడు వేల నాలుగు వందల ఎనభై ఐదు మాత్రమే)<br>రూ.2,76,748/- (రూపాయలు రెండు లక్షల డెబ్బై ఆరు వేల ఏడు వందల నలభై ఎనిమిది మాత్రమే) | 09.05.2025న మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపులతో) |
| రుణ ఖాతా నెం.(లు): **HL05ODA000037193** 1) రాజశేఖర్ ఆలేక, 2) ఎలక ఎల్లమ్మ, ఇరువురి నివాసం ఇ.నం. 1-1-45/1/8/2, తాళ్లగడ్డ, సూర్యాపేట్, ఎస్వి కాలేజీ దగ్గర, వెనుకపైపు, సూర్యాపేట-508213. **మరియు** సర్వే నం. 781, ప్లాట్ నం. 127, దక్షిణ భాగం, బ్లాక్ నం. 1, వార్డు నం. 1, సూర్యాపేట రెవెన్యూ, సూర్యాపేట మున్సిపల్ పరిధిలో నల్గొండ జిల్లా, ఎస్వి కాలేజి వెనుకపైపు, సూర్యాపేట-508213. | **20.04.2025** నాటికి రూ. **21,21,351/-** (రూపాయలు ఇరవై ఒక్క లక్షల ఇరవై ఒక్క వేల మూడు వందల యాభై ఒక్కటి మాత్రమే) | సూర్యాపేట మండలం మరియు జిల్లా, పరిధిలో సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని సర్వే నం. 781 లోని బ్లాక్ నం. 1, ప్లాట్ నం. 127లోని 101.05 చ.గ.ల. విస్తీర్ణం లోని నివాసిత గృహము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 25' వెడల్పు రోడ్డు, **పడమర:** ఎస్వి డిగ్రీ కాలేజి, **ఉత్తరం:** ప్లాట్ నం. 127 లోని భాగము, **దక్షిణం:** ప్లాట్ నం. 128. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ.21,08,070/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల ఎనిమిది వేల డెబ్బై మాత్రమే)<br>రూ.2,10,807/- (రూపాయలు రెండు లక్షల పది వేల ఎనిమిది వందల ఏడు మాత్రమే) | 09.05.2025న మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపులతో) |

తనిఖీ తేది & సమయం : 07.05.2025న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్యన | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-
పాల్గొనుటకు బిడ్/ బయానా/ దరఖాస్తు కొరకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 08.05.2025న సా. 05.00 గం॥ల వరకు.

* చెల్లింపు తేది మరియు/లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు.
ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందేందుకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధికారులు శ్రీ షేక్ అల్తాఫ్ మొబైల్ నెం.**9966867687**, శ్రీ శ్రీనివాస్ మొబైల్ నెం.**9652322006**, ఇ-మెయిల్ ఐడి: **shaikau@chola.murugappa.com** /శ్రీ మహ్మద్ అబ్దుల్ ఖావి, మొబైల్ నెం.**7305990872** వారిని సంప్రదించవలెను. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.

తేది: 21.04.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: ఖమ్మం, సూర్యాపేట, తెలంగాణ — చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

# తెలంగాణను కేసీఆర్ దేశంలోనే నెం.1 స్థానంలో నిలిపారు

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే వేడుకల సన్నాహక సమావేశంలో భాగంగా సోమవారం 125 - గాజుల రామారం డివిజన్ యండమూరి ఎంక్లేవ్ నందు నిర్వహించిన నాయకుల, కార్యకర్తల సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అభివృద్ధికి నోచుకోకుండా అడుగడుగునా వివక్షణకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధన ద్వారానే అభివృద్ధి సాధ్యమని నమ్మి 2001 లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటుచేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెం.1 స్థాయిలో నిలిపిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ రాష్ట్రంగా మార్చిన నాయకులు అధినేత కేసీఆర్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇంతటి ఘనతను సాధించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లి మన బలాన్ని చాటాలి. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను నాయకులు కార్యకర్తలతో



సమన్వయం చేసుకుంటూ భారీ సంఖ్యలో తరలి వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, డివిజన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, యూత్ అధ్యక్షులు తెలంగాణ సాయి, నాయకులు ఇమ్రాన్ బేగ్, మూసా ఖాన్, మక్సూద్, సుంకరి చందు, చెట్ల వెంకటేష్, ఆంజనేయులు, దూలప్ప, రంజాన్, మల్లారెడ్డి నగర్ ఫేస్ -2 అధ్యక్షులు నాగభూషణం, మహిళా నాయకురాలు మామి, దుర్గా, ఊర్మిళ, సాజిదా, అనిత పాల్గొన్నారు.

Chola
Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600 032, టి.ఎన్

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డు ఆస్తుల అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా **కాలమ్-(ఎ)లోని** రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ చార్జ్ చేయబడిన **కాలమ్-(సి)లో** వివరించిన స్థిరాస్తి (ఆస్తులు)లను సెక్యూర్డ్ క్రెడిటార్ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** హౌసింగ్ యొక్క **అధీకృత అధికారిచే కాలమ్-(డి)లో** వివరించిన విధముగా నిర్మాణాత్మకముగా స్వాధీనములోకి చేసుకోబడినవి, వాటిని దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడును.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద **కాలమ్-(ఎ)లో** సూచించిన విధంగా రుణగ్రహీత/తనఖాదారులు/ సందర్భాన్ని బట్టి సంబంధిత రుణగ్రహీత/ తనఖాదారులు/ (మరణించినందున) యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియనివారు),** ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైని(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనతా రకము | [E & F] రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం(లు): **HL03HBD000000207** 1. శ్రీ/శ్రీమతి శ్రీనివాస్ రెడ్డి గుమ్మడి 2. శ్రీ/శ్రీమతి గుమ్మడి మంజుల ఇరువురి నివాసం: పి.నెం. 9 10, ఎఫ్.నెం. జి-1, ప్రశాంతి నిలయం, బుధనగర్, శారద విద్యా మందిర్ హై స్కూల్, హైదరాబాద్, తెలంగాణ-500039 మరియు పీర్జాదిగూడ, మేడిపల్లి శారద విద్యా మందిర్ హై స్కూల్, హైదరాబాద్-500039 | తేది. 11.04.2025 నాటికి రూ.20,00,889/- (రూపాయలు ఇరవై లక్షల ఎనిమిది వందల ఎనభై తొమ్మిది మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ గ్రామం & మున్సిపాలిటీ వద్ద సర్వే నెం.లు 45 నుండి 50లలో ప్లాట్ నెం. 9 తూర్పు భాగము, 10ఎ & 10బిలపై మొత్తం 712 చ.గ.ల విస్తీర్ణముకు గాను 27 చ.గ.లు లేదా 22.5 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో పాటు 975 చ.అ.ల ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియాతో కలుపుకొని) నిర్మించిన "ప్రశాంతి నిలయం"లో గ్రౌండ్ ఫ్లోర్‌లో (హెచ్2 నెం. 2-113/4/జి-1)తో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. జి-1 యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశము, **దక్షిణం:** ఖాళీ ప్రదేశము & ఫ్లాట్ నెం. జి-6, **తూర్పు:** ఖాళీ ప్రదేశము, **పడమర:** కారిడార్. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 39,00,000/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షలు మాత్రమే)<br>రూ. 3,90,000/- (రూపాయలు మూడు లక్షల తొంభై వేలు మాత్రమే) | 26.05.2025న మ. 02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపులతో) |
| 2 | రుణ ఖాతా నెం(లు): **HL04EIL000025651** శ్రీ/శ్రీమతి అమృతం నారిమల్ల శ్రీ/శ్రీమతి యాదమ్మ నారిమల్ల ఇరువురి నివాసం : ఇం.నం. 1-73, కొండభీమనపల్లి దేవరకొండ నల్గొండ, చర్చి దగ్గర, దేవరకొండ, తెలంగాణ - 508248 **మరియు** ఇం.నం. 18-424, సర్వే నం. 661 దేవరకొండ గ్రామం మరియు మండలం నల్గొండ HP పెట్రోల్ పంప్ దేవరకొండ 508248 | తేది. 11.04.2025 నాటికి రూ.21,29,429/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) | నల్గొండ జిల్లా రిజిస్ట్రార్, దేవరకొండ సబ్ రిజిస్ట్రార్ పరిధిలో దేవరకొండ మున్సిపాలిటి పరిధిలో నల్గొండ జిల్లా, దేవరకొండ మండలం, దేవరకొండ గ్రామము వద్ద గల ఆస్తి, 34 సం॥ల నాటి ఏసిసి రూఫ్ గల భవనము గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 550-00 చ.అ.లు రూఫ్ ఆర్‌సిసి మరియు గ్రౌండ్ ఫ్లోర్ 360-0 చ.అ.లు మొత్తం విస్తీర్ణం 168.66 చ.గ.లు=141.0 చ.మీ.ల కిలిగి ఉంది నివాస జోన్ లోపల ఇం.నం. (18-424) సర్వే నం. (661) భాగము, బ్లాక్ నం. (18), ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ఎస్. అమృతం కు చెందిన ఇం.నం. (18-424) భాగము, **దక్షిణం:** చింతలపల్లి విజయమ్మ భర్త మురళిదర్ రావు ఇల్లు, **తూర్పు:** (18-00) వెడల్పు గల అంతర్గత రోడ్డు, **పడమర:** (18-00) వెడల్పు గల అంతర్గత రోడ్డు. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 31,35,709/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల ముప్పై ఐదు వేల ఏడు వందల తొమ్మిది మాత్రమే)<br>రూ. 3,13,579/- (రూపాయలు మూడు లక్షల పదమూడు వేల ఐదు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) | 26.05.2025న మ. 02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపులతో) |
| 3 | రుణ ఖాతా నెం(లు): **HL22HBD000076138** శ్రీ/శ్రీమతి కస్తూరి కుమారస్వామి శ్రీ/శ్రీమతి కస్తూరి రాజయ్య శ్రీ/శ్రీమతి చామంతి కస్తూరి అందరి నివాసం: 10-10-ha0001, హనుమాన్ నగర్, హుస్నాబాద్, కరీంనగర్, తెలంగాణ-505467, గవర్నమెంట్స్ స్కూల్ దగ్గర, హుస్నాబాద్, తెలంగాణ-505467 **మరియు** ప్లాట్ నెం. 75, ఎస్.నెం. 6/ఎ/బి/డి/ఇ/జి-పార్ట్స్, శ్రీ లక్ష్మీ కాలనీ, ఫేజ్-3, దమ్మాయిగూడ మున్సిపాలిటీ, పెట్రోల్ పంప్ దగ్గర, అహ్మద్‌గూడ గ్రామం, కీసర మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ-501301. | తేది. 11.04.2025 నాటికి రూ.42,71,407/- (రూపాయలు నలభై రెండు లక్షల డెబ్బై ఒక్క వేల నాలుగు వందల ఏడు మాత్రమే) | మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ క్రింద అహ్మద్‌గూడ (బండ్లగూడ) గ్రామం వద్ద శ్రీ లక్ష్మీ కాలనీ, ఫేజ్-3 వద్ద సర్వే నెం.లు 6ఎ/బి/డి/ఇ/జి భాగములలో 133.33 చ.గ.లు లేదా 111.46 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 75లో 1150 చ.అ.ల విస్తీర్ణముతో ఆర్‌సిసి స్లాబ్ ఏరియా కలిగి గ్రౌండ్ ఫ్లోర్‌లో సగం పూర్తి అయిన నివాస గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 74, **దక్షిణం:** 25' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 67, **పడమర:** 25' వెడల్పు రోడ్డు. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 62,36,000/- (రూపాయలు అరవై రెండు లక్షల ముప్పై ఆరు వేలు మాత్రమే)<br>రూ. 6,23,600/- (రూపాయలు ఆరు లక్షల ఇరవై మూడు వేల ఆరు వందలు మాత్రమే) | 26.05.2025న మ. 02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపులతో) |
| 4 | రుణ ఖాతా నెం(లు): **LAP1MIR000051147** శ్రీ/శ్రీమతి సతీష్ రెడ్డి మేడపాటి శ్రీ/శ్రీమతి కృష్ణారెడ్డి మేడపాటి శ్రీ/శ్రీమతి మేడపాటి లక్ష్మి అందరి నివాసం : ఇం.నం. 6-111 షాబునగర్, మిర్యాలగూడ నల్గొండ, ARC ఫంక్షన్ హాల్ దగ్గర, మిర్యాల్‌గూడ, తెలంగాణ - 508207 **మరియు** 27 / ఇం.నం. 6-111 షాబునగర్, మిర్యాలగూడ, మిర్యాలగూడ, నల్గొండ, 508001 తెలంగాణ, ARC ఫంక్షన్ హాల్ దగ్గర, మిర్యాలగూడ 508207. | తేది. 11.04.2025 నాటికి రూ.22,98,611/- (రూపాయలు ఇరవై రెండు లక్షల తొంభై ఎనిమిది వేల ఆరు వందల పదకొండు మాత్రమే) | నల్గొండ జిల్లా, మిర్యాలగూడ టౌన్ షాబునగర్ లోకాలిటీ వద్ద 181.5 చ.గ.ల విస్తీర్ణం, బ్లాక్ నం. 6 ప్రకారం, సర్వే నం. 27లో నం. 6-111, (పాత నం. 6-16/28) గల నివాస గృహము. **సరిహద్దులు: ఉత్తరం:** 18' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 33' వెడల్పు రోడ్డు, **తూర్పు:** జిలానికి చెందిన నసీం యొక్క ఇల్లు. **పడమర:** షబీర్ యొక్క ఇల్లు. | నిర్మాణాత్మక స్వాధీనం | రూ. 51,83,500/- (రూపాయలు యాభై ఒక్క లక్షల ఎనభై మూడు వేల ఐదు వందలు మాత్రమే)<br>రూ. 5,18,350/- (రూపాయలు ఐదు లక్షల పద్దెనిమిది వేల మూడు వందల యాభై మాత్రమే) | 26.05.2025న మ. 02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపులతో) |

తనిఖీ తేది & సమయం : 23.05.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-
పాల్గొనుటకు బిడ్/ బయానా/ అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 24.05.2025న సా॥ 05.00 గం॥ల వరకు


* చెల్లింపు తేది మరియు/ లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు.
ఆస్తి తనిఖీకి సంబంధించి ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందుటకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు శ్రీ వడ్డే శ్రీనివాస్ రెడ్డి వారిని మొబైల్ నెం. 9502143193, ఇ-మెయిల్ ఐడి: vaddesr@chola.murugappa.com/ శ్రీ షేక్ అల్తాఫ్ వారిని మొబైల్ నెం. 9966867687, శ్రీ శ్రీనివాస్, మొబైల్ నం. 9652322006, ఇ-మెయిల్ ఐడి: shaikau@chola.murugappa.com/ శ్రీ వెంకట రమణ వారిని మొబైల్ 9701600008, ఇ-మెయిల్ ఐడి: venkataru@chola.murugappa.com/ శ్రీ మహ్మద్ అబ్దుల్ ఖవీ, మొబైల్ నం. 7305990872 వారిని సంప్రదించవలెను. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిని సంప్రదించవలెను. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణ భారములు లేవు.

తేది : 21.04.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : మేడ్చల్-మల్కాజిగిరి, నల్గొండ, తెలంగాణ — చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

# ఆత్మ కమిటీ ద్వారా రైతాంగానికి మరిన్ని సేవలందించాలి

- ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** ఆత్మ కమిటీ రైతులకు మరిన్ని సేవలందించే విధంగా చురుకైన పాత్ర పోషించాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పిలుపునిచ్చారు. మరిపెడ మండలం గిరిపురం రైతు వేదికలో మరిపెడ డివిజన్ వ్యవసాయ అధికారి విజయ్ చందర్ ఆధ్వర్యంలో ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మరియు 23 మంది డైరెక్టర్స్ చే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ నిబద్ధత నిజాయితీ క్రమశిక్షణ గల నాయకులకు మాత్రమే పదవులు వస్తాయని ఆ కోవలోనే రెండు దఫాలుగా



నాకోసం నాతోపాటు కష్టించిన సిపిఐ నాయకునికి ఈ పదవి ఇవ్వడం జరిగిందని పార్టీ నాయకత్వానికి కూడా కష్టపడ్డ వారికి తప్పనిసరిగా ఫలితం ఉంటుందని అన్నారు.ఆత్మ కమిటీ సుధాకర్ రెడ్డి నాయకత్వంలో అన్ని మండలాలలో సమావేశాలు ఏర్పాటు చేసిన రైతులకు మరిన్ని సాంకేతిక విషయాలను చేరవేయాలని ఆ కమిటీకి సార్థకత ఉంటుందని అన్నారు...ఈ కార్యక్రమంలో ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి పెల్లి రఘువీర్ రెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి ,తాజ్ పాషా ,అభినవరెడ్డి,అఫ్జల్,ఆల్వాల్ ఉపేందర్, కాలం రవీందర్ రెడ్డి, డీఏవో కార్యాలయ అధికారి మురళి, మరిపెడ మండల ఏవో బోడ వీర సింగ్,9 మండలాల వ్యవసాయ అధికారులు,ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల పనులను పూర్తిచేయాలి

- కలెక్టర్ రాహుల్‌శర్మ

**భూపాలపల్లి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** సరస్వతి పుష్కరాలు మన జిల్లాలో జరిగే అత్యంత ప్రతిష్ఠాత్మక పుష్కరాలు కావడంతో, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి షెడ్యూల్ ప్రకారం పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, దేవాదాయ శాఖ, ఆర్టీసీ వంటి వివిధ శాఖల అధికారులతో పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు ఇప్పటికే పనుల షెడ్యూల్ ఇచ్చినట్లు తెలిపారు. ఆ షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్దేశిత అన్ని పనులు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో పుష్కర ఏర్పాట్లు విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. గోదావరి నదిలో నీటి సామర్థ్యం



నిశితంగా గమనిస్తూ ఉండాలని తెలిపారు. గడిచిన 21 రోజుల నుండి నీటి సామర్థ్యాన్ని పరిశీలిస్తున్నామని, 13 సెంటి మీటర్లు నీరు తగ్గినట్లు తెలిపారు. గత మే నెలలో గోదావరి నీటి మట్టం 94 మీటర్ల 540 సెంటి మీటర్లు ఉన్నట్లు తెలిపారు. నీటి సామర్థ్యాన్ని పర్యవేక్షణ చేస్తుండాలని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు పంపాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్, డిపిఓ నారాయణరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి మహేష్, దేవస్థానం డిఈ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

- కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూ సమస్యలను పరిష్కరించడానికి అమలు చేయనున్న భూ భారతి చట్టం ద్వారా ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం మల్లంపల్లి మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని పొరపాట్లని సవరించేందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికీ అవకాశం లేదని చెప్పారు.

దీనివల్ల తహసిల్దార్ స్థాయిలో పరిష్కారమయ్యే చిన్న సమస్యలు కూడా వేల సంఖ్యలో పేరుకుపోయేవని.. చిన్న చిన్న సమస్యలు కూడా తహసిల్దార్లు, ఆర్డీవో పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

# చిన్నచూపు ఎందుకు?



వేల ఏండ్ల 'వెలి'వాడల కన్నీళ్లను తుడిచేందుకు కాంగ్రెస్ పాలకులకు ఇంకా చేతులు రావడం లేదు. నిజాయితీ, శ్రమనే నమ్ముకొని, రెక్కలనే ఆయుధంగా మలచుకొని అట్టడుగు స్థాయుల్లో బతుకీడుస్తున్న దళితులను 'చేవెళ్ల డిక్లరేషన్'పేరుతో మరోమారు దగా చేసినట్టే అనిపిస్తున్నది. ఇందిరమ్మ రాజ్యం, రాజ్యాంగ పరిరక్షణ పేర్లతో ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన 'హస్తం' పాలకులను.. ఇప్పుడు చేవెళ్ల డిక్లరేషన్ హామీల అమలు కోసం నిలదీయాల్సిన సమయం ఆసన్నమైంది. రాష్ట్ర జనాభాలో దళితులు సింహభాగంగా ఉన్నారు. 2023, ఆగస్టు 26న చేవెళ్లలో జరిగిన ప్రజాగర్జన బహిరంగ సభలో స్వయంగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షు డు మల్లికార్జున ఖర్గే 'ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్'ను అత్యంత ఆర్భాటంగా ప్రకటించారు. అనంత రం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేజిక్కించుకున్నది. ఇందులో దళితుల పాత్ర కీలకమైంది. అయితే, దళితుల సంక్షేమం అంశంలో 'ప్రజా పాలన' అంటూ చెప్పుకొంటున్న పాలకుల శైలి 'ఏరు దాటేదాకా ఓడ మల్లన్న.. ఏరు దాటినాక బోడమల్లన్న' అన్న చందంగా ఉన్నది. 'ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్' సమగ్ర అమలుపై దృష్టి కేంద్రీకరించకపోవడమే ఇందుకు ఉదాహరణ. ఎస్సీలకు ఇచ్చిన హామీల్లో 'ఎస్సీ వర్గీకరణ' అంశమే కార్యరూపం దాల్చింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం ఎస్సీ వర్గీకరణ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టి, తొలి సీఎం కేసీఆర్ స్వయంగా సంబంధిత తీర్మానం కాపీని ప్రధాని మోదీకి అందజేశారు. ఇక రాజకీయ పార్టీలన్నీ ఆదినుంచి ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ వచ్చాయి. ఒక పక్క సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మక తీర్పు. మరోపక్క తెలంగాణలో దళితుల జనాభాలో మాదిగల సంఖ్య అత్యధికంగా ఉండటంతో ఎస్సీ ఉప వర్గీకరణ అమలుకు అనివార్యత ఏర్పడింది. ఏ ప్రభుత్వం ఉన్నా, రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చేయాల్సి వచ్చేది. తాను సీఎంగా లేకుంటే వర్గీకరణ అసలు జరిగేదే కాదన్నట్టుగా ఎనుముల రేవంత్ రెడ్డి పదే పదే గొప్పలకు పోవడం హాస్యాస్పదం. వర్గీకరణ చట్టం చేయకుండానే ఇటీవల హడావుడిగా గ్రూప్-1, 2, 3తో పాటు ఇతర శాఖల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టడం వల్ల మాదిగ, ఉప కులాలకు నష్టం జరిగిన మాట వాస్తవం కాదా? దీనికి ప్రభుత్వ పెద్దలే సమాధానం చెప్పాలి. ఇక, డిక్లరేషన్‌లో పేర్కొన్న ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్ల పెంపు, ఇంటి స్థలంతో పాటు భవన నిర్మాణానికి రూ.6 లక్షల సహకారం అందిస్తామన్న హామీ కాగితాలకే పరిమిత మైంది. మాదిగ, మాల, ఉప కులాలకు వేర్వేరుగా మూడు కార్పొరేషన్లను ఏర్పాటుచేస్తామన్న వాగ్దానాన్ని కూడా విస్మరించారు. కేవలం ఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటుచేసి 'మమ' అనిపించారు. అయితే, గత జూలై 8న ప్రభుత్వం మొత్తం 34 మందితో కూడిన కార్పొరేషన్ చైర్మన్ల తొలి జాబితాను విడుదల చేసింది. అందులో కేవలం దళిత సామాజిక వర్గానికి ఒక్క పదవిని (సంప్రదాయబద్ధంగా వస్తున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి) కేటాయించడం గమనార్హం. ఈ పదవుల కేటాయింపుల్లోనూ జనాభాలో అతి స్వల్పంగా ఉన్న తన సొంత సామాజికవర్గానికి రేవంత్ అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారనే విమర్శ ఉన్నది. ఇక విద్యాజ్యోతులు పథకం ద్వారా 10వ తరగతి పాసైతే రూ.10 వేలు, ఇంటర్ పాసైతే రూ.15 వేలు, డిగ్రీ పూర్తిచేస్తే రూ.25 వేలు, పీహెచ్‌డీ పూర్తిచేసిన యువతకు రూ.5 లక్షల సాయం అందిస్తామన్న హామీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. కనీసం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో పేద విద్యార్థులు అవస్థలు పడుతూ చదువుకు దూరమయ్యే దుస్థితి ఏర్పడింది. ఇదిలా ఉంటే విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించే అవకాశం పొందిన దళిత యువతకు ప్రభుత్వం 'అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్' ద్వారా అందించే సహకారంలో కూడా తీవ్ర జాప్యం నెలకొన్నది. అమెరికాలో విద్యనభ్యసిస్తున్న ఓ విద్యార్థి ఇటీవల తనకు స్కాలర్‌షిప్‌ను మంజూరు చేయించాలని 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌కు తన గోడును విన్నవించుకున్నాడు. ప్రతి మండలంలో ఎస్సీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు, డిగ్రీ, పీజీ చదివే ఎస్సీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తామన్న హామీని ప్రభుత్వం నెరవేర్చకపోగా, దశాబ్దం పాటు ఆదర్శంగా నిలిచిన ఎస్సీ గురుకుల విద్యాలయాల్లో ప్రత్యేక పట్టింపు లేకపోవడంతో ఇప్పుడు విద్యార్థుల ఆర్తనాదాలు వినిపిస్తున్నాయి. సీడీఎస్ (సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్) భవనం ప్రారంభానికి ప్రభుత్వం ఎందుకు అనాసక్తి చూపుతున్నది? దళితుల అభ్యున్నతికి మెరుగైన పరిశోధనలు, ప్రణాళికలు జరగొద్దా ? గత ప్రభుత్వం ఎలాంటి షరతులు, బ్యాంకు లింకేజీ లేకుండా నిరుపేద దళిత కుటుంబాలకు ఏకమొత్తంగా రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించింది. ఫలితంగా 44 వేల మందికి ఆర్థిక లబ్ధి జరిగింది. అంతేకాదు, మూడెకరాల భూ పంపిణీ వల్ల కూడా కొంతమేర మేలు జరిగింది. ఇక, అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 'అంబేద్కర్ అభయ హస్తం' పథకం ద్వారా దళిత కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం అందిస్తాం, ఇందుకోసం ప్రతి బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయిస్తామన్న హామీని తుంగలో తొక్కారు. 2024-25, 2025-26 బడ్జెట్ కేటాయింపుల్లో అసలు 'అంబేద్కర్ అభయహస్తం' ఊసే లేదు. పైగా దళితబంధు నిధుల్లో కొరత విధించారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులపై నిజాలు దాస్తూ వస్తున్నారు. బహుశా, దళితులు కుట్రలు పసిగట్టలేరనే ప్రగాఢ విశ్వాసం ఆధిపత్య పాలకుల్లో ఇంకా సజీవంగానే ఉందనిపిస్తున్నది. అగ్రనేత లు రాహుల్‌గాంధీ, ప్రియాం కా గాంధీ ప్రకటించిన డిక్లరేషన్లపై ఆసక్తి చూపుతూ, మల్లికార్జున ఖర్గే ప్రకటించిన డిక్లరేషన్‌పై నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంలో రేవంత్‌రెడ్డి ఆంతర్యం ఏమిటో? గాంధీలంటే అభిమానమా? ఖర్గే అంటే లెక్కలేనితనమా? అనే సందేహం కలుగుతున్నది. 'జై భీమ్' అంటూ నిత్యం నినదిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ 'చేవెళ్ల డిక్లరేషన్' సమ గ్ర అమలు కోసం రేవంత్‌ను ఆదేశించాలి. కాం గ్రెస్ పాలకుల ఆలోచనల్లో ఇకనైనా 'మార్పు' రావాలి. లేదంటే, ప్రజలే ప్రభుత్వాలను మార్చుకుంటారు.

## క్షీర సాగర మథనంలో
# ఏర్పడ్డ 3 పవిత్ర నగరాలు



హిందూ పురాణాలలో క్షీర సాగర మథనం ఒక అద్భుతమైన మరియు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన సంఘటన. దేవతలు మరియు రాక్షసులు కలిసి పాల సముద్రాన్ని మథించి అమృతం, అనగా అమరత్వ ఔషధం, పొందేందుకు ఈ కార్యాన్ని చేపట్టారు. ఈ మథన ప్రక్రియలో అమృత కలశం నుండి కొన్ని చుక్కలు భారతదేశంలోని మూడు పవిత్ర స్థలాలలో పడినట్లు చెప్పబడుతుంది. ఈ స్థలాలు కుంభమేళా వంటి మహోత్సవాలకు ప్రసిద్ధి చెందాయి. ఆ మూడు నగరాలు ఏవో, అవి ఎక్కడ ఉన్నాయో ఈ వ్యాసంలో తెలుసుకుందాం.

కుంభమేళా నగరం..

మొదటి నగరం ప్రయాగ్‌రాజ్, ఇది ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఉంది. ఈ నగరం త్రివేణీ సంగమానికి ప్రసిద్ధి, ఇక్కడ గంగా, యమునా, మరియు పౌరాణిక సరస్వతీ నదులు కలుస్తాయి. సముద్ర మథనం సమయంలో అమృతం చుక్క ఇక్కడ పడినట్లు నమ్ముతారు. కుంభమేళా సమయంలో లక్షలాది యాత్రికులు ఈ సంగమంలో స్నానం చేసి ఆధ్యాత్మిక శుద్ధిని పొందుతారు. ఈ స్థలం హిందూ భక్తులకు అత్యంత పవిత్రమైన క్షేత్రంగా గౌరవించబడుతుంది.

హరిద్వార్..

రెండవ నగరం హరిద్వార్, ఇది ఉత్తరాఖండ్‌లో గంగా నది తీరంలో ఉంది. హరిద్వార్‌లోని హర్ కీ పౌరీ ఘాట్ గంగా ఆరతికి ప్రసిద్ధి. సముద్ర మథనం సమయంలో ఇక్కడ కూడా అమృతం చుక్క పడినట్లు చెప్పబడుతుంది. ప్రతి 12 సంవత్సరాలకు జరిగే కుంభమేళాలో భక్తులు గంగా నదిలో స్నానం చేస్తారు, ఇది పాప విమోచనం మరియు మోక్ష ప్రాప్తికి మార్గమని నమ్ముతారు. హరిద్వార్ ఆధ్యాత్మిక కేంద్రంగా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది.

నాసిక్..

మూడవ నగరం నాసిక్, ఇది మహారాష్ట్రలో గోదావరి నది ఒడ్డున ఉంది. నాసిక్‌లోని రామకుండ్ ప్రధాన యాత్రా కేంద్రం, ఇక్కడ అమృతం చుక్క పడినట్లు పురాణాలు చెబుతున్నాయి. కుంభమేళా సమయంలో ఈ ప్రదేశం భక్తులతో కిటకిటలాడుతుంది. గోదావరి నదిలో స్నానం చేయడం ద్వారా యాత్రికులు తమ ఆధ్యాత్మిక జీవనంలో పవిత్రతను సాధిస్తారని విశ్వసిస్తారు. నాసిక్ హిందూ సంప్రదాయంలో ఒక ప్రముఖ తీర్థస్థలంగా గుర్తింపు పొందింది. ఈ మూడు నగరాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాక, భారతీయ సంస్కృతి పురాణాల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. క్షీర సాగర మథనం కథ ద్వారా ఈ స్థలాలు పవిత్రతను పొందాయి. కుంభమేళా వంటి ఉత్సవాలు ఈ నగరాల ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్నాయి. ఈ పవిత్ర క్షేత్రాలను సందర్శించడం ద్వారా యాత్రికులు శాంతి, శుద్ధి, దైవిక ఆనందాన్ని అనుభవిస్తారు.

# నవ మనుగడకు సవాలుగా మారిన కాలుష్యం

సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. పంచభూతాలలో ఒకటిగా, భారతీయ సంస్కృతిలో భూమి భూదేవతగా భావించబడి, పూజింపబడడం కనిపిస్తుంది. భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా, కనీసం హాని కలిగించకుండా ఉంటే చాలు. ఇందుకోసం అవగాహన అవసరం. అటు పర్యావరణం, వాతావరణంతో పాటు ఇటు జీవన శైలిలోనూ మార్పులతో భూ పరిరక్షణపై అవగాహన కోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు అవసరమవుతున్నాయి. ఈ క్రమంలోంచి వచ్చిందే 'ప్రపంచ ధరిత్రి దినోత్సవం'. ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 22న 'ధరిత్రి దినోత్సవం' జరుపుకుంటున్నారు. ... 1962లో అమెరికన్ సెనెటర్ నెల్సన్‌కి వచ్చి న ఆలోచనకు ప్రతిరూపమే ఈ ధరిత్రీ దినోత్సవం. 1969లో నెల్సన్ మన వాతావరణంలో జరిగే మార్పులనూ వివరిస్తూ మనం ఎంత జాగ్రత్తగా ఉండాలో మన వంతు ఏమి చెయ్యాలో అందరికీ తెలియ చెప్పడానికి ఒక రోజంటూ ఉంటే బాగుంటుందని అనుకున్నారు. వెంటనే తన ఆలోచనకు రూపకల్పన చేస్తూ తన మిత్రులకు మరియు ఒక వార్తాపత్రిక ద్వారా ప్రజలకూ ఈ ధరిత్రీ దినోత్సవం గూర్చి వివరించారు. 1970 ఏప్రిల్ 22న మొదటి ధరిత్రీ దినోత్స వం జరిగింది. ఆరోజు ఆ దేశంలోని ప్రజలంతా ధరిత్రిని రక్షించు కునేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేసారు. ఇలా తొలుత అమెరికాలో ప్రారంభమైన ఈ ఉత్సవం ఆ తర్వాత ప్రపంచ వ్యాపితమైంది. వ్యవసాయం కోసం విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలు భూమిని నిస్సారంగా, నిర్జీవంగా మార్చేస్తున్నాయి. జీవం కోల్పోయిన నేలలో దిగుబడులూ నాసిగానే ఉంటాయి. దీర్ఘకాలంలో దిగుబడులు మరీ తగ్గిపోయి ఆహార సంక్షోభాలకు దారితీసే ముప్పు పొంచి ఉందని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి ఆలివర్ డి షుట్టర్ గుర్తించారు. పర్యావరణ అనుకూల వ్యవసాయ విధానాల వైపు మళ్లడం తప్ప మరో మార్గం లేదని నివేదించారు. వ్యవసాయంలో రసాయనాలు వాడే విధానాలను ప్రపంచవ్యాప్తం చేయడంలో కీలకపాత్ర వహించింది అమెరికా. ధరిత్రి దినోత్సవం పేరిట పర్యావరణ పరిరక్షణ ఉద్యమం కూడా అమెరికాలోనే ప్రారంభం కావడం విశేషం. 50 ఏళ్ల క్రితం ఏప్రిల్ 22న గేలార్డ్ నెల్సన్ నేతృత్వంలో కాలుష్యకారక విధానాలకు నిరసనగా జనం ఉవ్వెత్తున ఉద్యమించారు. అప్పటి నుంచీ సుస్థిర అభివృద్ధి కోసం





ధరిత్రి దినోత్సవం జరుపుకుం టున్నాం.ప్రపంచ వ్యాప్తంగా 175 కంటే ఎక్కువ దేశాల్లో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అనాలోచిత మానవ చర్యల వల్ల కలుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నిలువరించాలన్న బృహత్తర లక్ష్యంతో ధరిత్రి దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా మనిషి చేస్తున్న పనుల వల్ల భూగోళం అ మితంగా వేడెక్కిపోతోంది. శిలాజ ఇంధనాలను విచ్చలవిడిగా వాడడం వల్ల వాయుకాలుష్యం పెచ్చు మీరుతోంది. పట్టణాలు, నగరాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోంది. వ్యవసాయంలో రసాయనాలు విచ్చలవిడిగా వాడుతూ పదికాలాల పాటు పది లంగా చూసుకోవాల్సిన భూమిని నిస్సారంగా మార్చుతున్నాం. తరిగిపోయే వనరులకు బదులు, తరగని, పునర్వినియో గించుకోగల వనరుల ఆధారంగా జరిగే అభివృద్ధే సుస్థిరా భివృద్ధి. ఇదే ధరిత్రికి సుస్థిర భవిష్యత్తును చేకూరుస్తుంది. భూమి, నీరు వంటి మౌలిక వనరులను గరిష్ట సామర్థ్యంతో వినియోగించాలి. వినియోగ అనుకూల సామర్థ్యాన్ని పెంచాలి. దూరదృష్టితో తరగని, పునర్వినియోగించు కోగల వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా సౌరశక్తి వినియోగం అధికంగా జరగాలి. గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలను కనీస స్థాయికి తగ్గించ గలగాలి. అడువుల సంరక్షణ, పెంపకం, సుస్థిర యాజమాన్య పద్ధతులు, జీవవైవిధ్య సంరక్షణ జరగాలి.. పర్యావరణాన్ని రక్షించటానికి ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించటానికి, అదే విధంగా కాలుష్య దుష్ప్రభావాలను తగ్గించటానికి వివిధ చట్టాలను అమలు చేస్తున్నాయి. అదే విధంగా మన దేశంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలుష్య నివారణ చర్యలకై పలు చట్టాలను రూపొందించి అమలు జరుపుతున్నది. భారత ప్రభుత్వం 1981వ సంవత్సరంలో "వాయుకాలుష్య చట్టాన్ని ప్రవేశపెట్టింది. 1986వ సంవత్సరంలో "పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చింది. పరిశ్రమల నుంచి వెలువడే పొగ, బూడిద, విషవాయువులు వంటి వాటిని ఫిల్టర్లతో వడపోసి మాత్రమే వాతావరణంలోకి వదలాలి. ఇటువంటి పరిశ్రమలను, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, అణురియాక్టర్ల వంటి వాటిని జనుల నివాసాలకు దూరంగా కట్టాలి. రైళ్ళు, వాహనాలు వంటి వాటికి ఉపయోగించే పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలు కాకుండా జీవ ఇంధనాలు వాడేలా చూడాలి. దీనివలన ఎంతో వాయు కాలుష్యం తగ్గుతుంది. మొత్తం పరిశ్రమలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నాలుగు తరగతులుగా విభజించింది. ఆయా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాలను అనుసరించి అత్యధిక కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఎరుపు వర్గంగాను, మధ్యస్తంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నారింజ వర్గంగాను, తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఆకుపచ్చ వర్గంగా, కాలుష్యానికి ఆస్కారమివ్వని వాటిని తెలుపువర్గంగా వర్గీకరించింది. తెలంగాణలోని పరిశ్రమలన్నింటినీ కాలుష్య నియంత్రణ మండలి క్రమబద్ధంగా పర్యవేక్షిస్తోంది. ఈ పరిశ్రమలు ఎటువంటి కాలుష్యాన్ని విడుదల చేయకుండా చూస్తూ, ఒక వేళ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలకు ఉపక్రమిస్తున్నది. అలాగే అడవులను, పర్యావరణాన్ని రక్షించేందుకు ఇతర చర్యలతో పాటు, అతి ముఖ్యమైన తెలంగాణకు హరితహారం అనే బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించి గత కొన్ని సంవత్సరాలుగా యుద్ధ ప్రాతిపదికపై కోట్లాది మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు కృషి చేస్తున్నది. ప్రభుత్వాలు ఏదో చేయాలని మిన్నకుండి పోకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# ఆకాశవాణి తొలి స్వరకర్త బాలాంత్రపు రజనీ కాంతరావు

బాలాంత్రపు రజనీ కాంతరావు సుప్రసిద్ధ వాగ్గేయకారునిగా, స్వరకర్తగా, గీత రచయితగా, విజయవాడలోని ఆకాశవాణి సంచాలకులుగా రేడియో శ్రోతలకు చిరపరిచితులు. అయన తొలితరం సంగీత దర్శకుల్లో ఒకరు. ఆయన రచించిన వాగ్గేయకార చరిత్ర 20వ శతాబ్దంలో తెలుగులో వచ్చిన గొప్ప పుస్తకాల్లో ఒకటి. 1947 లో దేశం స్వాతంత్ర్యం పొందిన అర్ధరాత్రి భారత ప్రధాని సుప్రసిద్ధ ప్రసంగం పూర్తవగానే రజనీ రచించి, స్వరపరచిన 'మాదీ స్వతంత్ర దేశం, మాదీ స్వతంత్ర జాతి' టంగుటూరి సూర్యకుమారి గానం ఆసేతుహిమాచలం ప్రతిధ్వనించింది. తొలి స్వాంత్ర్య దినోత్సవం రోజున స్వయంగా రచించి స్వరపర్చిన "జయభేరి, వాయించు నగారా గీతం" మద్రాసు ఆకాశవాణి కేంద్రం నుంచి ప్రసారమయ్యాయి. ఆ తర్వాత అర్ధశతాబ్దం పైగా ఆయన తెలుగునాట లలిత సంగీతమనే ఒక నూతన గాన సంప్రదాయాన్ని సృష్టించి, పెంపొందించి, తానొక వాగ్గేయ కారుడిగా అవతరించడమే కాక, మరెందరో వాగ్గేయకారులకు మార్గదర్శకులుగా ఉన్నారు. 1920 జనవరి 29న పశ్చిమ గోదావరి జిల్లా నిడదోలులో రజనీకాంత రావు జన్మించారు. ఆయన తండ్రి బాలాంత్రపు వేంకటరావు ప్రసిద్ది చెందిన వేంకట పార్వతీశ కవుల్లో ఒకరు కావడం విశేషం. 1940-41 ప్రాంతంలో ఇరవయ్యేళ్ల నాడు ఆల్ ఇండియా రేడియో సంస్థలో ఉద్యోగంలో చేరగా, నాటి నుండి రిటైరయ్యే వరకూ దేశంలోని వివిధ ప్రాంతాల్లోని కేంద్రాల్లో పనిచేసి 1978లో రేడియో స్టేషన్ డైరెక్టరుగా రిటైరయ్యారు. ఆకాశవాణిలో తొలి స్వరకర్తగా శ్రోతలను అలరించారు. విజయవాడ ఆకాశవాణి కేంద్రానికి జాతీయస్థాయి గుర్తింపు తెచ్చిన వారిలో రజనీకాంతరావు కీలకమైన వారు. అలాగే తొలితరం సంగీత దర్శకుల్లోనూ బాలాంత్రపు కూడా ఒకరు. రజనీ" అని పిలుచుకునే బాలాంత్రపు రజనీ కాంతరావు ఒక వ్యక్తి కాదు, ఆయన ఏదో ఒక కళకే పరిమితం కాదు. ఆయన ఒక రచయిత, వాగ్గేయ కారుడు, రేడియో కళాకారుడు, సినీ పాటల - మాటల రచయిత, సంగీత దర్శకుడు. సంగీతంలో , సాహిత్యంలో, ముఖ్యంగా కవిత్వంలో రజనీది ఒక ప్రత్యేక శైలి. సాధారణత్వం - సంక్లిష్టత, ప్రాచీనత - ఆధునికత, అచ్చ తెలుగు మాటలు - సంస్కృత భూయిష్ట సమాసాలు, అనేక పరస్పర విరుద్ధ విషయాలు అయన కవిత్వంలో పదబంధాల్లో చోటు చేసుకున్నాయి. ప్రయోగాలు - సంగీత రూపకాలు, యక్షగానాలు, నాటికలు, సంగీత శిక్షణ, ఉషశ్రీ గారి ధర్మ సందేహాలు, ఈ మాసపు పాట, బావగారి కబుర్లు, ఇంకా ఎన్నో కార్యక్రమాల రూపకర్త ఆయన. వీటికి సంబంధించిన రచనలు చేయడం, బాణీలు సమకూర్చడం ఒక ఎత్తు, వాటిని గాయనీ గాయకులతో, వాద్య బృందంతో నిర్వహించడం మరొక ఎత్తు, రేడియో కోసం రచయిత గుడిపాటి వెంకటాచలంను అయన చేసిన ఇంటర్వ్యూ ఈ నాటికి కూడా అపురూపమైనదిగా పరిగణిస్తారు. ఆలిండియా రేడియో లలిత సంగీత విభాగాన్ని తన ప్రతిభతో సుసంపన్నం చేశారు. రజనీ రచించి, స్వరపరిచిన అనేక కృతులు తెలుగు వారి సాంస్కృతిక, సంగీత రంగాల్లో నిలిచి పోయాయి. ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీ కృష్ణ తన సంగీతంలో లిరిసిజం రజనీ ప్రభావమేనన్నారు. లలిత సంగీతానికి, తెలుగు సాహిత్యానికి మధ్య సంబంధాన్ని నెలకొల్పి, దానికి రూపకల్పన చేసిన గొప్ప సంగీత కారులుగా ఘంటసాల వెంకటేశ్వరరావు, సాలూరి రాజేశ్వరరావులతో పాటు రజనీకాంత రావు తెలుగు సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు. ఠాగూర్ అకాడమీ రత్న - రవీంద్రనాథ్ ఠాగూర్ 150 జయంతి సందర్భంగా సంగీత నాటక అకాడమీ ప్రదానం, కళాప్రపూర్ణ - ఆంధ్ర విశ్వ విద్యాలయం 1981 లో బహుకరించిన గౌరవ డాక్టరేట్, కళారత్న అవార్డు - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007 లో ఇచ్చిన పురస్కారం, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం - 1961. ఆంధ్ర వాగ్గేయకారుల చరిత్ర ఉత్తమ పరిశోధనా గ్రంథానికి ,ప్రతిభా మూర్తి జీవితకాల సాఫల్య బహుమతి - అమెరికాలోని అప్పజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి పురస్కారం, నాథ సుధార్ణవ - మదరాసు మురళీరవళి ఆర్ట్ అకాడమీ, పుంభావ సరస్వతి, నవీన వాగ్గేయకార, 2008లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారాలు ఆయనకు లభించాయి. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, రజనీకాంతరావు 2018, ఏప్రిల్ 22 ఆదివారం రోజున మరణించాడు



## యంగ్ ఇండియా బ్రాండ్ అంబాసియడర్
# దిశగా తెలంగాణ అడుగులు

మన బలాలను తెలుసుకొని ముందడు వేయడం, బలహీనతలకు చికిత్సలు ఆలోచించడం విజ్ఞులు చేసే పని. నేటి భారతావని అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ సరైన సమాధానాలు వెతకడంతో పాటు మన బలాలను గుర్తించి సుస్థిరాభివృద్ధి దిశగా మలుచుకోవడం వివేకుల ఆలోచనలు అవుతాయి. 144 కోట్ల భారత "అధిక జనాభా మనకు వరమా, శాపమా !" అని చర్చించుకుంటున్న వేళ మన జనాభా సగటు వయస్సు 28.8 సంవత్సరాలు నమోదు కావడం శుభ పరిణామంగా తీసుకోవాలి. అపార మానవ వనరుల సగటు వయస్సు 28.8 ఏండ్లు అయినపుడు, భారతావని నిండా యువశక్తి ప్రవాహం కొనసాగుతున్నది, "యువ భారత్" అంటూ సగర్వంగా పిలువబడుతున్నది. దేశ జనాభాలో 15 - 29 ఏండ్ల వయస్సు ఉన్న యువత 42 కోట్లు ఉండడంతో పాటు 35 ఏండ్ల లోపు వయస్సు ఉన్న జనాభా 65 శాతం ఉండడం మన దేశ అమూల్య వనరులుగా భావించాలి. దేశ జనాభా సగటు వయస్సులో జపాన్ 50 ఏండ్లు, అమెరికా 38.7 ఏండ్లు ఉండడం ఆయా దేశాల అధిక వయోవృద్ధుల జనాభాను కూచిస్తున్నది, "వృద్ధ జపాన్" లాంటి పదాలను ఉపయోగించాల్సిన స్థితి వస్తున్నది.

**యంగ్ ఇండియా బ్రాండ్ అంబాసిడర్‌గా తెలంగాణ :**

28వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ 11వ అతి పెద్ద, 12వ అతి పెద్ద జనాభా, జిడిపీలో 8వ ర్యాంకు కలిగిన రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నది. తెలంగాణ జనాభా దాదాపు 3.5 కోట్లు ఉండడం, ఇందులో దాదాపు 2.4 కోట్ల జనాభా యువత 15 - 40 ఏండ్లు ఉండడం, ఉన్నత విద్యలో నమోదు నిష్పత్తి (జిఈఆర్) 28.4 శాతం ఉండడం, యువ జనాభా అధికంగా ఉన్న తెలంగాణలో ఉన్నత విద్యా సంస్థలు ఎక్కువగా ఉండడంతో మన యువత విద్యతో పాటు నైపుణ్యాలను ఒడిసి పట్టుకొని గౌరవప్రద ఉద్యోగ ఉపాధులను పొందితే నేటి తెలంగాణ రేపటి భారతానికి "యంగ్ ఇండియా అంబాసిడర్"గా మారబోతుందనడంలో అతిశయోక్తి లేదు.ప్రస్తుతం తెలంగాణలో 1,446 కళాశాల్లో 4.58 లక్షల యువత ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. 388 ఇంజనీరింగ్ కళాశాలలు, 62 ప్రభుత్వ/ప్రైవేట్ మెడికల్ కళాశాలలు తెలంగాణ యువతకు విద్య, నైపుణ్యాలను బోధించే ప్రయత్నాలు చేస్తున్నాయి.

**యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ స్థాపన :**

ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కారు "యంగ్ ఇండియా" నినాదం తీసుకొని యువతకు విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించే దిశగా పలు వాంఛనీయ చర్యలను తీసుకోవడం సముచితంగా ఉన్నది. ఇదే క్రమంలో ఇటీవల దేశంలోనే ప్రతిష్టాత్మక "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ"ని 15 బహుళజాతి కంపెనీల భాగస్వామ్యంతో "ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి)" ప్రాతిపదికన ఏర్పాటు చేయడం ఆహ్వానించదని పరిణామం. తొలి బ్యాచ్‌గా 09 కోర్సులను ప్రారంభించి 212 మంది విద్యార్థినీవిద్యార్థులను ఎంపిక చేసి నైపుణ్య వికాస శిక్షణను ఇవ్వడం కొనసాగుతున్నది. నేడు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ఫార్మసీ, ఈ-కామర్స్ & లాజిస్టిక్స్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్సియల్ సర్వీసెస్, కన్‌స్ట్రక్షన్, రిటేల్ ఆపరేషన్స్ అండ్ మేనేజ్‌మెంట్, ఆనిమేషన్, విజ్యువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ అండ్ కామిక్స్, వేర్‌హౌజ్ ఎగ్జిక్యూటివ్స్, కీ కన్‌సైనర్ ఎగ్జిక్యూటివ్ కోర్సులను అందిస్తున్నది. రానున్న రోజుల్లో నర్సింగ్ ఎగ్జిక్యూటివ్, ఫార్మా అసోసియేట్ కోర్సులను కూడా ప్రారంభించనున్నది. ఈ కోర్సులు పూర్తి చేసిన యువతకు ఆయా భాగస్వామ్య కంపెనీలు ఉద్యోగ నియామకాలను చెపట్టనున్నది. నేటి తెలంగాణ యువతకు ఇదొక అపూర్వ ఉద్యోగాలు అందించే అక్షయ పాత్రగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ మారుతున్నదని నమ్మాలి.

యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్
**అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపన:**

ఫిజికల్ ఎడ్యుకేషన్ నినాదం "హెల్దీ మైండ్ ఇన్ హెల్దీ బాడీ (ఆరోగ్యకర దేహంలో ఆరోగ్యకర మెదడు)" నేటి యువతకు శారీరక ప్రాధాన్యాన్ని స్పష్టం చేస్తున్నది. 5.18 కోట్ల జనాభా కలిగిన దక్షిణ కొరియాకు 2024 ఓలంపిక్స్‌లో 32 పతకాలు గెలవడం, 12.37 కోట్ల జనాభా కలిగిన జపాన్ 45 పతకాలు చెజిక్కించుకోగా, 140 కోట్లకు పైగా జనాభా కలిగిన భారత్‌కు 06 పతకాలు మాత్రమే రావడం విచారకరం. యువ భారత దృష్టిని క్రీడల వైపు మరల్చుతూ రానున్న ఓలంపిక్స్‌లో భారత జట్టు తరపున అధిక మొత్తంలో పతకాలు సాధించుటలో తెలంగాణ యువత ముందు నిలవడానికి సహకరించే "యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ" స్థాపించడం హర్షదాయకం. క్రీడల్లో ఆసక్తి కలిగిన తెలంగాణ యువత ఈ యూనివర్సిటీ ద్వారా తమ క్రీడా నైపుణ్యాలను పెంచుకొని ఓలంపిక్ పతకాలు సాధించే స్థాయికి చేరుకోవాలనే సదాశయంతో క్రీడా విశ్వవిద్యాలయానికి హకీంపేట సమీపాన ఫ్యూచర్ సిటీ పేరుతో 200 ఎకరాల ప్రాంగణాన్ని తీసుకురావడం హర్షదాయకం. యువతలో క్రీడా నైపుణ్యాలను పెంచడం, క్రీడా పరిశోధనలకు తలుపులు తెరవడం, క్రీడల ద్వారా ఆర్థికాభివృద్ధిని సుసాధ్యం చేయడం జరుగుతుందని ఆశిస్తున్నారు. సాలీనా 365 సీట్లతో వివిధ క్రీడల్లో శిక్షణలు ఇవ్వడానికి పథక రచన జరుగుతున్నది. ఈ యూనివర్సిటీ పూర్తి స్థాయిలో పని చేసినపుడు భారత క్రీడా రంగానికే తెలంగాణ బ్రాండ్ అంబాసియర్ కానున్నదని విశ్వసించడంలో సందేహం లేదు.

సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ,
**యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ స్థాపన:**

వీటికి తోడుగా ములుగులో సమ్మక్కా-సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ద్వారా తెలంగాణ యువతకు ఉన్నత విద్యలో, ముఖ్యంగా గిరిజన యువతకు పెద్ద పీట వేయడం జరుగుతుంది. అదే విధంగా ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన హైదరాబాద్ కోటి వుమెన్స్ కళాశాలను "చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీగా మార్చడం కూడా మహిళా విద్యకు పెద్ద ఎత్తున ప్రాధాన్యం ఇవ్వడం సంతోషదాయకం. ఇటీవల "యంగ్ ఇండియా పోలీస్ స్కూల్" కూడా ఏర్పాటు చేసి పోలీస్ సిబ్బంది పిల్లలకు 50 శాతం, ఇతర విద్యార్థినీవిద్యార్థులకు 50 శాతం సీట్లు కేటాయించి నాణ్యమైన విద్యను అందించే కృషి చేయడం జరుగుతుంది. ఈ విధంగా తెలంగాణ ప్రభుత్వం యువ శక్తిని దేశాభివృద్ధికి వినియోగించుకోవడానికి పూనుకోవడం సముచితంగా ఉన్నది. యువశక్తి శాపంగా కాకుండా వరంగా మారడానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు రానున్న రోజుల్లో మన రాష్ట్రాన్ని భారతంలోనే ప్రత్యేక స్థానంలో నిలుపుటకు ఉపయోగపడతాయని నమ్ముదాం, యువ తెలంగాణను "నైపుణ్య విద్యా కేంద్రం"గా మార్చుదాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**

## మెగా డీఎస్సీలో ఉచితంగా దరఖాస్తు చేసుకునే ఛాన్స్




**అమరావతి, ఏప్రిల్ 21:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్‌ను ఆదివారం (ఏప్రిల్ 20) విడుదల చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర, జోనల్, జిల్లాల వారీగా పోస్టులు, సబ్జెక్టుల పోస్టులు, రిజర్వేషన్లతో పూర్తిస్థాయిలో ఖాళీల వివరాలను పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. ఆన్‌లైన్ దరఖాస్తులు కూడా ఆదివారం ఉదయం 10 గంటల నుంచే ప్రారంభమైనాయి. అయితే దరఖాస్తులో అధికారులు కొన్ని మార్పులు తీసుకొచ్చారు. దరఖాస్తు ఏ, బీ విభాగాలుగా విభజించి.. యాజమాన్యాల వారీగా ఆయా పోస్టులకు ఐచ్ఛికాల నమోదు చేయాలని పేర్కొంది. దరఖాస్తు గడువు ముగిసేలోపు అర్హత ధ్రువపత్రాలను తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అంటే దరఖాస్తు సమయంలోనే అభ్యర్థులు ప్రభుత్వ, పురపాలక, పంచాయతీ రాజ్, ఆదర్శ పాఠశాలలు, ఏపీఆర్‌జేసీ, సంక్షేమ శాఖల యాజమాన్యాల ఎంపికకు ఐచ్ఛికాలు ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే దరఖాస్తులు సమర్పించిన తర్వాత పార్ట్ బీలో సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. దీనికి దరఖాస్తు గడువు ముగిసే వరకు అవకాశం ఉంటుంది. పదో తరగతి నుంచి బీఈడీ వరకు ఉన్న అన్ని సర్టిఫికెట్లను ఇందులో అప్‌లోడ్ చేయాల్సి వస్తుంది. న్యాయ వివాదాలు తగ్గించి వేగంగా నియామకాలు చేపట్టాలని ఈ విధానం తీసుకొచ్చారు. గతంలో ఈ విధానం మెరిట్ జాబితా విడుదలైన తర్వాత చేపట్టేవారు. కానీ ఈసారి ముందుగానే వీటిని తీసుకుంటున్నారు. ఒక అభ్యర్థి మూడు రకాల పోస్టులకు దరఖాస్తు చేస్తే పోస్టుల వారీగా ప్రాధాన్యాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ అభ్యర్థి మెరిట్ జాబితాలో ఉంటే ఈ ఐచ్ఛికాల ప్రకారమే పోస్టింగ్‌లు ఇస్తారు. సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయకుంటే హాల్‌టికెట్లు జారీ చేయరు. అలాగే దరఖాస్తులో ఏమైనా తప్పులు ఉంటే సమర్పించిన తర్వాత ఎలాంటి సవరణలకూ అవకాశం ఉండదు. అభ్యర్థులు ముందుగానే అన్నీ సరిచూసుకుని, దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు, దరఖాస్తుల స్వీకరణ ఏప్రిల్ 20 నుంచి మే 15వరకు కొనసాగుతుంది. మే 20 నుంచి నమూనా పరీక్షలు ఉంటాయి. మే 30 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల ముందు విడుదల చేసిన డీఎస్సీ-2024కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకుండా ఈసారి దరఖాస్తు సమర్పించొచ్చు. అప్పట్లో దరఖాస్తు చేసిన పోస్టుకు కాకుండా ఇతర పోస్టులకు దరఖాస్తు చేస్తే మాత్రం ఆ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అభ్యర్థులు ఒక్కో దరఖాస్తుకు రూ.750 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇలా ప్రతి పోస్టుకు ప్రత్యేకంగా దరఖాస్తు ఫీజు చెల్లించాలి. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు జులై 1, 2025వ తేదీ నాటికి 44 ఏళ్లకు మించరాదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 49 ఏళ్లు, దివ్యాంగ అభ్యర్థులకు 54 ఏళ్ల వరకు సడలింపు ఉంటుంది.

# శ్రీవారి భక్తులకు బిగ్ రిలీఫ్



**తిరుపతి, ఏప్రిల్ 21:** ఆపద మొక్కుల వాడి దర్శనం కోసం వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోంది. గత కొంత కాలంలో తిరుమలలో రద్దీ ఎక్కువైంది. వెంకన్న దర్శనం కోసం వచ్చే భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లు, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని భావిస్తున్న టీటీడీ భక్తుల రద్దీ నియంత్రించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం కొత్త ప్రయత్నం చేస్తోంది. కొండకు వస్తున్న భక్తులతో పెరిగిన వాహనాల సంఖ్య తిరుమల ఘాట్ రోడ్‌లో ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతోంది. బయోస్పియర్ రిజర్వ్ ఫారెస్ట్ గా ఉన్న ఎస్‌వి నేషనల్ ఫారెస్ట్‌లో పర్యావరణ సమస్యకు కూడా కారణం అవుతోంది. తిరుమలలో గోవింద నామస్మరణ కంటే వాహనాల శబ్దాలు, హారన్ సౌండ్‌లతో సౌండ్ పొల్యూషన్ కూడా సమస్యగా మారింది. ఇలా పర్యావరణానికి విఘాతం కలిగించే సమస్యలను అధిగమించేం దుకు టీటీడీ ప్రయత్నిస్తోంది. విజన్ 2047 అమలులో భాగంగా టీటీడీ అలిపిరి వద్ద బేస్ క్యాంప్ నిర్మాణం చేపట్టాలని భావిస్తోంది. అలిపిరిలోని సప్తగిరి తనిఖీ కేంద్రం నుంచి రోజూ 10 వేల దాకా వాహనాలు తిరుమల కొండకు వెళుతున్నట్లు టీటీడీ లెక్కలు చెబుతుం డటంతో తిరుమలలో ట్రాఫిక్ సమస్య ప్రధాన సమస్యగా మారిపోతోంది. పర్యావరణానికి ఇబ్బందులు తలెత్తుతున్న పరిస్థితి నెలకొంది. శబ్ద కాలుష్యం మితిమీరి పోతోంది. దీంతో శేషాచలం అటవీ ప్రాంతంలో ఎకో సిస్టమ్‌కు ముప్పు పొంచి ఉంది. ఇది గమనించిన టీటీడీ అలిపిరి వద్ద బేస్ క్యాంపు ఏర్పాటు అంశాన్ని సీరియస్‌గా పరిశీలిస్తోంది. భక్తుల్ని నియం త్రించి కొండపైకి అనుమతించే అంశంపై అధ్యయనం చేస్తోంది. అలిపిరి వద్ద 15 హెక్టా ర్ల విస్తీర్ణంలో బేస్ క్యాంప్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది.


**ముంతాజ్ హోటల్స్‌కు కేటాయించిన వివాదాస్పద స్థలంలో బేస్ క్యాంప్**

ఇక ఇప్పటికే వివాదాస్పదంగా మారిన ముం తాజ్ హోటల్ కు కేటాయించిన భూములను ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోవడంతో అది బేస్ క్యాంప్ నిర్మాణానికి అనువైన ప్రాంత మైంది. తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య తగ్గట్టుగా తిరుమలలో వసతి సౌకర్యం కల్పించడం టీటీడీకి పెద్ద సమస్యగా మారిన నేపథ్యంలో టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. 5 దశాబ్దాల క్రితం ఏడాదిలో శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య దాదాపు 35 లక్షలలోపు ఉండగా రోజుకు 10 వేల మంది దాకా భక్తులు తిరుమలకు వచ్చారన్నది టీటీడీ లెక్క. 1980 తరువాత ఆ సంఖ్య రెట్టింపు కాగా అప్పటినుంచి అంతకంతకు పెరుగుతున్న భక్తుల సంఖ్య ఇప్పుడు ఏకంగా రోజుకు సుమారు 70 నుంచి 80 వేలకు చేరింది. ఇక సెలవులు, పర్వదినాలలో తిరుమల వెంకన్న దర్శనం చేసుకునే భక్తుల సంఖ్య 90దాకా ఉంటోంది. 2024 ఏడాదిలో స్వామి దర్శనం కోసం తిరుమలకు వచ్చిన భక్తులు అక్షరాల 2 కోట్ల 55 లక్షల మంది. అంటే ప్రతిరోజు సగటున 70 వేల మంది భక్తులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఇక ఇంతమంది భక్తులకు తిరుమలలో వసతి ఒక పెద్ద సమస్య అవుతోంది. తిరుమలలో అందుబాటులో ఉన్న కాటేజీలు, పిలిగ్రిమ్ ఏమినిటీస్ సెంటర్లు, మఠాలు కలిపి 40 వేల మంది భక్తులకు మించి వసతి పొందేందుకు ఛాన్స్ లేదు. దాదాపు 7800 వరకు గదులు, 4 పీఏసీల్లో దాదాపు 7 వేల లాకర్లు, మరో వెయ్యి దాకా ఉన్న మఠాల్లోని గదులు ఇలా భక్తులందరికీ గదులు దొరకడం గగనం అవుతోంది. భవిష్యత్తులో భక్తులకు వసతి సౌకర్యం మరింత కష్టంగా మారుతుందని టీటీడీ అంచనా వేస్తోంది. 2047 నాటికి తిరుమల కొచ్చే భక్తుల సంఖ్య అంచనా వేస్తున్న టీటీడీ అలాంటి పరిస్థితి వస్తే తిరుమలలో కొత్తగా వసతి సముదాయాలు నిర్మించడం అసాధ్యమని భావిస్తోంది. తిరుమలను కాంక్రీట్ జంగిల్ గా మార్చాల్సి వస్తుందని భావిస్తున్న టీటీడీ చెట్లను నరికి వసతి గదులు నిర్మించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది ఏమాత్రం సాధ్యమయ్యే పని కాదు కాబట్టే టీటీడీ ప్రత్యామ్నాయ ఆలోచనలో భాగమే అలిపిరి బేస్ క్యాంప్ అయ్యింది. దాదాపు 25 వేల మంచి భక్తులకు సరిపడా సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచనతోనే కొండకు చేరే భక్తులను అలిపిరి నుంచే నియంత్రించాలని ప్లాన్ చేసింది. రద్దీని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగానే ఏర్పాట్లు చేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL CHIEF JUDGE CITY CIVIL COURT
AT: HYDERABAD
MVOP NO.1343 OF 2024
Between:
MekalaThirupathammaand others
... Petitioners
AND
ParasaSatyamurthyand others
...Respondents
To,
Balarama Reddy, S/o Chinna Rama Reddy, Age: Major, Occ.: Driver of the crime Vehicle, R/o 16-5-252/B, L.B. Nagar, Old Guntur, Andhra Pradesh -522001.
Respondent No.3
Please take notice that the petitioners have filed the above case claiming compensation against you and others. The said case is posted to 05.06.2025, for your appearance either in person or through an advocate. If you failed to appear before the Hon'ble court on the said date at 10:30 am, the matter will be heard and decide exparte.
(BY ORDERS OF THE COURT)
M. LINGAM NARAYANA
ADVOCATE
Counsel for Petitioners
H.No.: 2-1-139/1,
Road No. 5,
Nagole, Hyderabad-68.
Cell: 9246346772

IN THE COURT OF THE HON'BLE II ADDL CHIEF JUDGE CITY CIVIL COURT
AT: HYDERABAD
MVOP NO.1342 OF 2024
Between:
Poreddy Chennalakshamma
...Petitioner
AND
Parasa Satyamurthy and others
...Respondents
To,
Balarama Reddy, S/o Chinna Rama Reddy, Age: Major, Occ.: Driver of the crime Vehicle, R/o 16-5-252/B, L.B. Nagar, Old Guntur, Andhra Pradesh -522001.
Respondent No. 3
Please take notice that the petitioners have filed the above case claiming compensation against you and others. The said case is posted to 12.06.2025, for your appearance either in person or through an advocate. If you failed to appear before the Hon'ble court on the said date at 10:30 am, the matter will be heard and decide exparte.
(BY ORDERS OF THE COURT)
M. LINGAM NARAYANA
ADVOCATE
Counsel for Petitioners
H.No.: 2-1-139/1,
Road No. 5,
Nagole, Hyderabad-68.
Cell: 9246346772

# మెగా డీఎస్సీ రాత పరీక్షలో నార్మలైజేషన్ అమలు




**అమరావతి, ఏప్రిల్ 21:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్ ఆదివారం ఉదయం 10 గంటలకు విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన పూర్తి వివరాలు విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువచ్చింది. సిలబస్‌తోపాటు అర్హతలు, జిల్లాల వారీగా ఖాళీల వివరాలు, రాత పరీక్షల షెడ్యూల్, పరీక్ష ఫీజు వంటి ఇతర పూర్తి వివరాలు అందుబాటులోకి తీసుకువచ్చింది. అయితే మెగా డీఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో కంప్యూటర్ ఆధారితంగా జూన్ 6 నుంచి జులై 6వ తేదీ వరకు రోజుకు రెండు షిప్టుల చొప్పున దాదాపు నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలు, పురపాలికలు, రెవెన్యూ డివిజన్, మండల కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలు ఉంటాయి. డీఎస్సీకి వచ్చే దరఖాస్తుల ఆధారంగా వీటిని పొడిగించడం, తగ్గించడంపై నిర్ణయం తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఒకవేళ అభ్యర్థుల సంఖ్య పెరిగి, పరీక్ష కేంద్రాల సమస్య ఏర్పడితే ఆయా జిల్లాలకు సమీపంలోని పక్క రాష్ట్రాల్లోనూ కేంద్రాలను కేటాయిస్తారు. ప్రతి పరీక్షా కేంద్రం ఒక విడతకు 300 నుంచి 500మంది పరీక్ష రాసే సామర్థ్యంతో ఉంటాయి. డీఎస్సీ నియామక పరీక్ష ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్న నేపథ్యంలో సెషన్లను కలిపి ఈఏపీసెట్, జేఈఈల్లో అమలుచేస్తున్నట్లు నార్మలైజేషన్ విధానాన్ని పాటించనున్నట్లు అధికారులు తెలిపారు. పీజీటీ, టీజీటీలకు ఇంగ్లిష్ మాధ్యమంతోపాటు పదోతరగతిలో మొదటి భాష, ఇంటర్మీడియట్‌లో రెండోభాష, డిగ్రీలో చదువుకున్న భాషకు అనుగుణంగా ఇంగ్లిష్‌తోపాటు మరో భాషలో ప్రశ్నపత్రం ఇస్తారు. ఇతర పోస్టులకు ఇంగ్లిష్‌తో పాటు అభ్యర్థులు ఎంపిక చేసుకున్న భాషలో పరీక్ష రాయవల్సి ఉంటుంది. పీడీ, పీఈటీలకు ఆంగ్లంతోపాటు తెలుగులోనూ ప్రశ్నపత్రం ఇస్తారు.

**నార్మలైజేషన్ అంటే..?**

కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో ఒకే సబ్జెక్టుకు రెండు, మూడు సెషన్లల్లో ఒక్కోసారి 5 సెషన్లలోనూ పరీక్షలు నిర్వహించే అవకాశముంది. ఒక పేపర్ ఈజీగా లేదా మధ్యస్తంగా.. మరో పేపర్ కఠినంగా వస్తే ఆయా సెషన్‌లో పరీక్షకు హాజరైన వారికి ఇబ్బందులు తలెత్తే అవకాశముంది. దీంతో సులభంగా ప్రశ్నలొచ్చిన వారికి లాభం జరగగా, కఠినంగా వచ్చినవారికి నష్టం కలిగే అవకాశం ఉంది. గతంలో ఆఫ్‌లైన్‌లో ఈ పరీక్ష నిర్వహించడం వల్ల అభ్యర్థులందరికీ ఒకే ప్రశ్నపత్రాన్నిచ్చేవారు. పేపర్ల మూల్యాకంనంలో ఇబ్బందులొచ్చేవి కాదు. కానీప్పుడు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తుండటంతో అభ్యర్థులకు నార్మలైజేషన్ బెదురు పట్టుకుంది. నిజానికి ఆన్‌లైన్‌లో నిర్వహించే పరీక్షలన్నింటిలోనూ నార్మలైజేషన్ విధానం అమవుతుంది. నార్మలైజేషన్‌లో భాగంగా సులభంగా వచ్చిన పేపర్లను, కఠినంగా వచ్చిన పేపర్లను అంచనావేసి సరాసరి మార్కులేస్తారు. ఈ విధానంలో సులభంగా వచ్చిన వారికి కొన్ని మార్కులు కోత విధించి, కఠినంగా వచ్చిన వారికి కొన్ని మార్కులు కలుపుతారు. ఇది ప్రశ్నల తీరును బట్టి.. సబ్జెక్టు నిపుణుల విచక్షణ మేరకే జరుగుతుంది. ఫలితంగా ఎవరికి ఎన్ని మార్కులు వస్తాయో ఖచ్చితంగా అంచనా వేసే అవకాశం ఉండదు. దీంతో అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జేఈఈ మెయిన్‌లో 2,50,236 మంది ఉత్తీర్ణత




జేఈఈ మెయిన్ 2025 తుది ర్యాంకులు శుక్రవారం అర్ధరాత్రి (ఏప్రిల్ 19) విడుదలైన సంగతి తెలిసిందే. తాజా ఫలితాల్లో దేశవ్యాప్తంగా 2,50,236 మంది కనీస కటాఫ్ పర్సంటైల్ స్కోర్ సాధించి జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత సాధించారు. ఆ మేరకు జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) కటాఫ్‌తోపాటు అర్హుల జాబితాను విడుదల చేసింది. మెయిన్‌కు రెండు విడతల్లో కలిపి దేశ వ్యాప్తంగా దాదాపు 15.39 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 14.75 లక్షల మందే పరీక్షలు రాశారు. అయితే చివరకు 2.50 లక్షల మంది మాత్రమే కనీస మార్కులు సాధించారు. వీరంతా దేశంలోని ఎన్‌ఐటీలు, ట్రిపుల్‌ఐటీలు సీట్లు పొందేందుకు అర్హత సాధించారు. ఇక ఐఐటీల్లో ప్రవేశం పొందాలంటే అడ్వాన్స్‌డ్ పరీక్షలో ర్యాంకు సాధించవల్సి ఉంటుంది. ఇప్పటికే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష 2025కు సంబంధించిన నోటిఫికేషన్ కూడా విడుదలైంది. ఏప్రిల్ 23వ తేదీ నుంచి అడ్వాన్స్‌డ్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. మే 2వ తేదీ వరకు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు. ఇక పరీక్ష కూడా ఇదే నెలలో ప్రారంభం కానుంది. జేఈఈ మెయిన్ రెండు సెషన్లలో కనీస స్కోర్ సాధించిన 2.50 లక్షల మంది మాత్రమే ఈ పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. దరఖాస్తు ఫీజు కింద ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, అమ్మాయిలు రూ.1600, ఇతరులు రూ.3,200 చొప్పున ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన అడ్మిట్ కార్డులు మే 11వ తేదీన విడుదల అవుతాయి. ఇక మే 18వ తేదీన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష దేశ వ్యాప్తంగా ఆన్‌లైన్ విధానంలో జరగనుంది. మే 18న రెండు సెషన్లలో రెండు పేపర్లకు పరీక్షను నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు నిర్వహిస్తారు. అభ్యర్థులు రెండు సెషన్లకు హాజరుకావాల్సి ఉంటుంది. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలే జూన్ 2వ తేదీన వెల్లడిస్తారు. ఆ తర్వాత కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల చేసి సీట్లను భర్తీ చేస్తారు. కాగా దేశవ్యాప్తంగా ఉన్న 23 ఐఐటీల్లో 17,695 బీటెక్, బ్యాచిలర్ ఆఫ్ సైన్స్(బీఎస్) సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది మరికొన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్లు సమాచారం. బీఆర్క్ కోర్సుల్లో చేరాలనుకునే వారు ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్టు (ఏఏటీ) రాయాల్సి ఉంటుంది. ఈ పరీక్ష జూన్ 5న ఉంటుంది.

# ఇంటర్ ఫెయిల్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



**అమరావతి, ఏప్రిల్ 21:** రాష్ట్రంలో ఇటీవల ఇంటర్ వార్షిక పరీక్షల ఫలితాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు మే 12 నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించబోతున్నట్లు ఏపీ ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలో ఆదర్శ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థులు, తక్కువ మార్కులు వచ్చిన వారికి ప్రత్యేక వేసవి కోచింగ్ తరగతులు నిర్వహించాలని పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయరామరాజు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారాలతో సహా అన్ని రోజుల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఈ తరగతులు నిర్వహించాలని సూచించారు. ఆదర్శ పాఠశాలలకు అనుసంధానమైన కేజీబీవీ టైప్ 4 వసతిగృహాలను కొనసాగించాలని తెలిపారు. ఆదర్శ పాఠశాల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 66 శాతం, ద్వితీయ సంవత్సరంలో 82 శాతం ఈ ఏడాది ఉత్తీర్ణత నమోదైంది. కాగా ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మే 12 నుంచి మే 20 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. వీరికి ప్రాక్టికల్ పరీక్షలు మే 28 నుంచి జూన్ 1 వరకు జరగనున్నాయి. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష జూన్ 4న, పర్యావరణ విద్య జూన్ 6న నిర్వహించనున్నారు.

**ఏపీ ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు 2025 టైం టేబుల్ ఇదే..**

ఎంట్రెన్స్ లేకుండానే తెలంగాణ ఎస్సీ గురుకులాల్లో అడ్మిషన్లు.. టెన్త్ మెరిట్ ఆధారంగా సీట్లు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ గురుకుల జూనియర్ కాలేజీల్లో ప్రవేశ పరీక్ష, ఎలాంటి ఫీజు లేకుండానే అడ్మిషన్లు కల్పించాలని నిర్ణయించారు. పదో తరగతిలో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగానే సీట్లు కేటాయించనున్నారు. దీంతో అన్ని గురుకుల కాలేజీల్లో ప్రవేశానికి ఏప్రిల్ 22 నుంచి మే 15 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 268 ఎస్సీ గురుకుల జూనియర్ కాలేజీలుండగా.. వీటిల్లో 20వేల వరకు సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 50 శాతం ఎస్సీ గురుకులాల్లో టెన్త్ పూర్తిచేసిన విద్యార్థులకు కేటాయిస్తారు. మిగిలిన 50 శాతం సీట్లను ప్రభుత్వ పాఠశాలలు, ఇతర స్కూళ్లలో చదువుకున్న విద్యార్థులకు కేటాయిస్తారు.

# నేడు తెలుగు రాష్ట్రాలకు వానలే వానలు



తెలుగు రాష్ట్రాల్లో చిత్రవిచిత్ర వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఓ వైపు చిరుజల్లులు కురుస్తుంటే.. మరోవైపు మాడు పగిలే ఎండలు దారెత్తిస్తున్నాయి. ఈ శాన్య మధ్యప్రదేశ్ నుండి విదర్భ, తెలంగాణ, అంతర్గత కర్ణాటక, తమిళనాడు మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నారు వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుంది. దీని ప్రభావంతో ఈరోజు తెలంగాణలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో సోమవారం (ఏప్రిల్ 21) తెలంగాణలోని నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్ల వాన కురిసే అవకాశం ఉంది. ఈ రోజు గరిష్టంగా ఆదిలాబాద్‌లో 43.5, కనిష్టంగా హైదరాబాద్‌లో 38.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఇక ఆదివారం ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, రామగుండం, ఖమ్మం, మహబూబ్ నగర్, హనుమకొండ, భద్రాచలంలలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి..ఆదిలాబాద్.. 43.8 డిగ్రీలు, నిజామాబాద్.. 42.3 డిగ్రీలు, మెదక్.. 40.6 డిగ్రీలు, రామగుండం.. 40.2 డిగ్రీలు,ఖమ్మం.. 39.8 డిగ్రీలు, మహబూబ్ నగర్.. 39 డిగ్రీలు,హనుమకొండ.. 39 డిగ్రీలు,భద్రాచలం.. 38.8 డిగ్రీలు,నల్లగొండ.. 38.5 డిగ్రీలు,హైదరాబాద్.. 36.9 డిగ్రీలు,సోమవారం ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కొమరం భీమ్, జగిత్యాల, కామారెడ్డి, మెదక్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జిల్లాలకు వాతావరణ శాఖ ఆరంజ్ అలెర్ట్ జారీ చేసింది. పై 9 జిల్లాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్య అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. రాగల మూడు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమేపీ రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరిక..

నేడు 51 మండలాల్లో వడగాల్పులు

రాష్ట్రంలోని శ్రీకాకుళం %-% 4, విజయనగరం-16, పార్వతీపురం మన్యం-11 మండలాల్లో తీవ్ర వడగాలులు, శ్రీకాకుళం-1. విజయనగరం-8, మన్యం-4, అల్లూరి-1, విశాఖ-1, అనకాపల్లి-5 మండలాల్లో సోమవారం (ఏప్రిల్ 21) వడగాలులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. రేపు 10 మండలాల్లో తీవ్ర,15 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉంది. నిన్న ఆదివారం నంద్యాల జిల్లా అవుకులో 42.6 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదు కాగా.. తిరుపతి జిల్లా వెంకటగిరి, చిత్తూరు జిల్లా నగరి, ప్రకాశం జిల్లా పునుగోడు 42.5, నెల్లూరు జిల్లా మనుబోలులో 42.4, పల్నాడు జిల్లా వినుకొండ, వైఎస్సార్ జిల్లా ఉప్పలూరు 42.2 డిగ్రీల చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనాయి. కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో రాగల ఐదు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవనున్నాయి. క్రమంగా 2 నుంచి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ పెరిగి ఆ తరువాత స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉత్తర-దక్షిణల ఉపరితల ద్రోణి ఈశాన్య విదర్భ నుంచి మన్నార్ గల్ఫ్ వరకు తెలంగాణ, అంతర్గత కర్ణాటక, తమిళనాడు మీదుగా సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో విస్తరించి కొనసాగుతోంది. రాష్ట్రంలో దక్షిణ, నైరుతి దిశగా గాలులు.. వీటి ఫలితంగా రానున్న రెండు రోజులు ఉత్తర, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురవనున్నాయి. లేదంటే ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

# ఆ ఏరియాల్లోని రోడ్లపై బర్త్‌డే వేడుకలు చేస్తున్నారా?

### అయితే ఈ వార్నింగ్ మీకే?

ప్రస్తుత రోజుల్లో యువత ఎలా ఉన్నారో తెలుసు కాదా.. ఎవరిదైనా బర్త్‌డే వచ్చిందటే చాలు దాన్ని పండగలా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఫ్రెండ్స్‌తో కలిసి రోడ్లపైకి వచ్చి కేక్ కటింగ్‌లు, బాణసంచా పేల్చడాలు..ఇలా నానా హంగామా చేస్తుంటారు. రోడ్లపై ఫోటోలు దిగుతూ బైక్‌లతో స్టంట్లు చేస్తూ నానా రచ్చ చేస్తారు. అయితే ఇదే విషయంపై తిరుపతి యువతకు పోలీసులు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఇకపై నగరంలో సాయంత్రం 6 గంటల నుంచి తెల్లవారుజామున మూడు గంటల వరకు ఎలాంటి బర్త్‌డే పార్టీలు, బాణసంచా కాల్చడాలు పెట్టుకోవద్దని తెలిపారు. అలా కాదని ఎవరైనా ప్రజలకు, భక్తులకు ఇబ్బంది కలిగేలా బాణసంచా కాల్చినా.. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించేలా రోడ్లపై కేక్‌లు కట్ చేసినా కేసులు నమోదు చేస్తామన్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా బైరాగిపట్టెడ, ఎస్టీవీనగర్, శివజ్యోతినగర్, సత్యనారాయణపురం, రైల్వే కాలనీ, ఉపాధ్యాయనగర్ వంటి ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలు ఎక్కువగా ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిఘా పెట్టారు. ఒకటి రెండు సార్లు చెప్పిన తర్వాత కూడా వినకుండా అలానే ప్రవర్తిస్తే.. పోలీసులు కేసు నమోదు చేయనున్నట్టు తెలుస్తోంది.

# భూభారతి చట్టం రైతులకు చుట్టం

### భూమి హక్కులు భద్రం

### భూ సమస్యలు సత్వర పరిష్కారం: కలెక్టర్

**మణుగూరు ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రత్యేక భూ సమస్యలు పరిష్కారానికి నాంది బలికిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్ పేర్కొన్నారు. సోమవారం మణుగూరు కిన్నెర కళ్యాణ మండపం లో రైతులతో జరిగిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూభారతి హక్కుల రికార్డులలో తప్పులను సవరించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వీటి ద్వారా భూములు సర్వే పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులు రైతులకు సత్వర పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ధరణి చట్టంలో నిలిచిపోయిన భూ సమస్యలను భూభారతి చట్టంలో చాలా సులువుగా పరిష్కరించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే భూభారతి చట్టంలో వారసత్వంగా వచ్చిన భూములకు న్యూట్రిషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతనే పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. భూభారతి చట్టంలో మెడిటేషన్ తర్వాత భూ సమస్యల పరిష్కారానికి రెండంచుల అప్పులు వ్యవస్థను పొందుపరచడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే భూ సమస్యల పరిష్కారానికి ఇంటి స్థలాలు వ్యవసాయతర భూములకు హక్కుల రికార్డులు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. సకాలంలో రైతులకు ఉచిత న్యాయ సలహా అందిస్తామని, అలాగే గ్రామ రెవెన్యూ రికార్డులు నిర్వహణ లోపాలు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వ భూదాన్ అసైన్డ్ ఎండోమెంట్ వర్ఫ్ భూములకు పట్టాలు పొందుతే రద్దు చేసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే హక్కుల రికార్డులో




రెవెన్యూ రికార్డులో తప్పుల సవరణకు భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు రికార్డులో నమోదు చేసుకోవడానికి కొత్త చట్టం భూభారతి ద్వారా అమల్లోకి తేవడం జరిగిందని ఆయన అన్నారు. తాసిల్దారు ద్వారా పరిష్కారం కానీ పెండింగ్ సమస్యలను ఆర్డిఓ జిల్లా కలెక్టర్ ద్వారా పరిష్కరించే అవకాశం భూభారతి చట్టంలో కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ కొనుగోలుదారు దానం తనక బదిలీ భాగాలు పంపిణీ ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తాసిల్దార్ ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ చేసి హక్కు రికార్డులో మార్పులు చేస్తారని పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తారని ఆయన పేర్కొన్నారు. భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ న్యూస్టేషన్ ప్రక్రియ చాలా సులువుగా చేసుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. స్లాబ్ బుకింగ్ స్టాంపు డ్యూటీ రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ ఫీజు చెల్లింపు నిర్దేశించిన తేదీ నాడు భూభారతి చట్టంలో ఉన్న నమూనాలో రిజిస్ట్రేషన్ చేసి స్థిరాస్తి బదులాయింపు చట్టపకారం సొంతదస్తావేజులు రాసుకుని సమర్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ భూములకు పి ఓ టి ఎల్ టి ఆర్ అమల్లో ఉన్న ఇతర చట్టాలను ముల్లంగించకుండా ఉన్నట్లయితే తాసిల్దారి రిజిస్ట్రేషన్ చేస్తారని అని పేర్కొన్నారు. న్యూట్రిషన్ పై అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ డివిజనల్ అధికారికి ఆపై జిల్లా కలెక్టర్కు అప్పిలు




చేసుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. ధరణి చట్టంలో సొంత డాక్యుమెంటు రాసుకోవడం అవకాశం లేదని సర్వే మ్యాప్ న్యూట్రిషన్ పై అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు వెళ్లడం తప్ప అప్పులకు అవకాశం లేదని ఆయన అన్నారు. అలాగే వారసత్వంగా లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తాసిల్దార్ విచారణ చేసి హక్కుల రికార్డులు మువిటేషన్ చేస్తారు అని ఆయన అన్నారు. న్యూ టేషన్ లో భూ బదలాయింపు చేసే ప్రతి రైతు భూభారతి నిర్దేశించిన నమూనాలో దరఖాస్తు ద్వారా ఎకరానికి 2500 మీటర్స్ చెల్లించాలని దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రము లేదా వీలునామా కాపీ ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుండి 30 రోజులు గడువులో ప్రక్రియను పూరి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే సాదా బైనామాలు క్రమబద్ధీకరణ 2014 జూన్ 2 నుండి ముందుగా గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి, 12 ఏళ్లుగా అనుభవంలో ఉండి 12 10 2020 నుండి 10 11 2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీవోలు విచారణ చేసి అర్హత ఉన్న వారికి రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే భూభారతి హక్కుల రికార్డులు నమోదయి ఉన్న అందరికీ తనంత తానుగా కానీ భూ యజమాని దరఖాస్తు చేస్తే కానీ రికార్డులు పరిశీలించి 300 రూపాయలు ఫీజు వసూలు చేసి పాస్ పుస్తకం జారీ చేస్తారని ఆయన పేర్కొన్నారు. భూభారతి చట్టంలో అప్పిలు వ్యవస్థకు అవకాశం కల్పించడం జరిగిందని అది రెండంచుల అప్పులు వ్యవస్థగా పొందుపరచడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే గత ప్రభుత్వంలో అమలు చేసిన దరిని వ్యవస్థలో చట్టం కింద అప్పిలు వ్యవస్థ లేదని కోర్టును ఆశ్రయించి రైతులు ఎంతో నష్టపోవడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములుగానే మోసపూరితంగా అక్కులు మార్చి ఎవరైనా అసైన్డ్ భూములు ఎండోమెంట్ వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే వాటిని రద్దు చేసే అధికారం కూడా భూభారతి చట్టంలో అమలుపరచడం జరిగిందని ఆయన అన్నారు. భూభారతి చట్టంలో రికార్డులు నకలు పొందే విధానాన్ని పొందుపరచడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే ధరణి చట్టంలో ఎవరైనా తమ రికార్డులను కనిపించకుండా చేసుకునే అవకాశం ఉండేదని అవకాశాన్ని తొలగించి భూభారతలో హక్కులు పూర్తి రికార్డు పారదర్శకంగా అందరికీ అందుబాటులో తేవడం జరిగిందని ఆయన అన్నారు. ఎవరికైనా రైతులకైనా భూ హక్కు రికార్డులు సాటివేట్ ఆఫీస్ కావాలి అంటే భూభారతిలో ఉన్న ఫారంలో పది రూపాయలు ఫీజ్ చెల్లించి దరఖాస్తు చేయాలి తాసిల్దారు సర్టిఫికెట్ ఆఫీసు జారీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. భూభారతి చట్టం ద్వారా గత 80 ఏళ్లలో రైతులకు జరగని న్యాయం భూభారతి చట్టం ద్వారా జరగటం చాలా అర్శించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భద్రాచలం ఆర్డీవో రెవిన్యూ అధికారులు రైతులు పలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రసంగిస్తున్న స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భరతి చట్టాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని ప్రశాంత జీవనం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

## కార్గో సేవలు పునః ప్రారంభం




**వైరా ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** వైరా బస్టాండులో కార్గో సేవలు పునః ప్రారంభం అయినాయని ప్రజలు కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని మధిర డిపో మేనేజర్ డి శంకర్ రావు కోరారు. సోమవారం వైరాలో కార్గో సేవలను పునః ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వైరా బస్టాండ్ పరిధిలోని ప్రజలందరూ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అతి తక్కువ ధరతో వేగంగా భద్రంగా మీకు అతి చేరువగా సరుకు రవాణా చేయబడును అని ఆయన అన్నారు. ప్రజలందరూ ఆర్టీసీ కార్గో సేవలను ఉపయోగించుకుంటూ సత్వర వస్తు రవాణా సౌకర్యానికి సహకరించాలని ఆయన కోరారు. వైరాలో కార్గో సేవలు సిహెచ్ నాగేశ్వరరావు ఏజెంట్ ద్వారా అందుతాయని ప్రతి ఒక్కరూ 8106501302 నెంబర్ సంప్రదిస్తూ కార్గో సేవల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్గో ఆపరేషన్ టీం లీడర్ ఎస్కే మునీర్ పాషా, మధిర డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఉపేందర్, వైరా స్టేషన్ మేనేజర్, కంట్రోలర్ ఏజెంట్ సిహెచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే పార్టీ

### నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) :** బీజేపీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే పార్టీ అని హిందువులను వంచించే పార్టీ కాంగ్రెస్ అని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆరోపించారు. సోమవారం బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ అరవింద్ మాట్లాడుతూ సామాన్య ముస్లిం ల కోసమే వక్ఫ్ చట్టం, ఇది ఓవైసీ కోసం కాదని అన్నారు. మహమ్మద్ ఘోరీ సమయంలోనే ఈ ప్రక్రియ మొదలయ్యిందని తెలిపారు. వక్ఫ్ ఆస్తులు పేదలకు విద్యా వైద్యం కోసం వెచ్చించాలని చట్టం చెబుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో వక్ఫ్ బోర్డుకు ఓట్ల కోసం న్యాయపరమైన హక్కులు ఇచ్చారు అని ఆరోపించారు. దీంతో అనేక అక్రమాలు జరిగాయనీ వక్ఫ్ చట్టం ఏ రకంగా అన్యాయమో ముస్లిం లీడర్లు చెప్పాలి అని ఎంపీ కోరారు. వక్ఫ్ చట్టాన్ని 1995లో పివి నర్సింహ రావు, సోనియా గాంధీ లు భయంకరంగా మార్చారు అన్నారు. రైతులు సాగు భూములను వక్ఫ్ కిందకు మార్చారు దానివలన రైతుల ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. ముస్లింలలోని అన్ని వర్గాల ప్రయోజనాల కోసమే చట్ట సవరణ జరిగిందని దానిని ముస్లింలు కూడా హర్షిస్తున్నారన్నారు. వక్ఫ్ వ్యతిరేక ర్యాలీ లకు అనుమతులు ఎలా ఇస్తారు అని జిల్లా అధికార యంత్రం గాని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, మహిళా మోర్చా నాయకురాలు స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి



**జిన్నారం పటాన్ చెరు ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేసి రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పటాన్ చెరు నియోజకవర్గం, అమీన్ పూర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కాటా సునీత రాజేష్ గౌడ్ పిలుపునిచ్చారు. గు మ్మ డిదల మండలంలోని ముఖ్య కార్య కర్తల సమావేశంలో ఆమె మా ట్లాడారు. తొలి సీఎం కేసీఆరే తెలం గాణకు రక్ష అని అన్నారు.ఆయన కొట్లాడి సాధించిన రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని తెలిపారు. కేసీఆర్ ఉన్నంత వరకు వారి ఆటలు సాగవనిన్నారు.

## నారాయణ పాఠశాలలో మాతృదినోత్సవ వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) :** నగరంలోని సుభాష్ నగర్లో గల నారాయణ పాఠశాలలో అంతర్జాతీయ మాతృదినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం శివాజి పాటిల్, జడ్ సీవో అజీమ, వీపీ అక్షిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లుల పట్ల వారి ప్రేమను వ్యక్తం చేస్తూ ఉపన్యాసాలు ఇచ్చి నృత్యప్రదర్శనలు చేశారు. అనంతరం ఏజీఎం శివాజిపాటిల్ మాట్లాడుతూ తమ మాతృమూర్తి త్యాగాలు, గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాటా శ్రీనివాస్ గౌడ్



**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గానికి చెందిన 9 మంది లబ్దిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.4,16,500 విలువైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ స్వయంగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు ప్రభుత్వం అందించే సహాయం వారికి చేరేలా చేయడం ప్రజా ప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో మరిన్ని అర్హులైన దరఖాస్తుదారులకు సీఎంఆర్ఎఫ్ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. లబ్దిదారులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

## ఉప్పల్‌లో కొనసాగుతున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

### జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా నినాదాలు




**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్21,(నినాదం న్యూస్):** కాంగ్రెస్ అధిష్టానం పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం ఉప్పల్ నియోజక వర్గంలో కొనసాగుతున్నది. హబ్సిగూడ డివిజన్ సాయి రామ్ స్కూల్, నవ్రంగూడ, శ్రీనివాసపురం కాలనీ లలో సోమవారం రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ జరిగింది.

ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చేశారు. దీనిపై దేశ వ్యాపిత నిరసనలు తెలువుతూ రాజీనామాకై డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలుతో డివిజన్ కోఆర్డినేటర్ పసునూరి ప్రకాశ్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల కాంటెస్టెడ్ కార్పొరేటర్ సుధాకర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, మురళీ కృష్ణ ముదిరాజ్,శ్రీనివాస్ చారీ, భాను,మల్లు నాయక్, రాజు నాయక్,రాజు అన, వాసు నాయక్, సంపత్,సురేష్, రఘు,సీదులు, జంగీర్ ,శ్రీధర్, మట్ట అంజయ్య, సోమయ్య,రవి కుమార్, సబ్బీర్, ముస్తఫా, చింతల లక్ష్మినారా యణ, లక్ష్మి, అనిత,శివకాంత్,శిరీష, భాస్కర్, రాజేష్, చోట, నర్సింగ్ రావు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు అతలాకుతలం

- హలో గుమ్మడిదల్ చలో వరంగల్...!
- పచ్చటి పల్లెలను మున్సిపాలిటీలుగా మార్చి రైతులకు దెబ్బ
- కాంగ్రెస్ పై బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం
- 27 వరంగల్ రజోత్సవ సభ విజయవంతం చేయాలని పిలుపు



**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరమంతా పూర్తయిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ నాయకులు తీవ్రంగా విమర్శించారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గుమ్మడిదల మండలం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కోలన్ బాల్ రెడ్డి, జిన్నారం వెంకటేశం గౌడ్, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు సంక్షేమ పాలనను అందించామని అన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో ప్రజలు అస్థిరతకు గురవుతున్నారు. ఒక వైపు హామీలను నెరవేర్చకపోవడం, మరొక వైపు ప్రజలను మోసం చేయడం రాష్ట్రానికి చేటు చేసింది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాక, పచ్చటి పల్లెలతో కూడిన జిన్నారం, గుమ్మడిదల మండలాల గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చడం దారుణమైన నిర్ణయం. ఈ గ్రామాల రైతులకు ఇది నష్టం అని అన్నారు. ఈ గ్రామాల ప్రజల తరఫున తాము ఉద్యమానికి సిద్ధమని హెచ్చరించారు. అనంతరం, ఈనెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ 25వ రజోత్సవ సభ గోడపత్రికను ఆవిష్కరించి, సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ చేతుల మీదుగా మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహావిష్కరణ

### డిసిసి ఉపాధ్యక్షులు కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య



**కోదాడ,ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** సమాజంలో అంటరానితనం కుల వివక్షకు వ్యతిరేకంగా మహిళా విద్య కై పోరాడిన మహాత్మ జ్యోతి బాపూలే విగ్రహావిష్కరణకు అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని డిసిసి ఉపాధ్యక్షులు కోదాడ మాజీ సర్పంచ్ పార సీతయ్య తెలిపారు. సోమవారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో విగ్రహావిష్కరణ ఏర్పాట్లను విగ్రహ నిర్వహణ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఇంకా అనేక మంది ముఖ్య అతిథుల చేతుల మీదుగా విగ్రహావిష్కరణ జరుగుతుందని అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. పాలూరి సత్యనారాయణ, బాల్ రెడ్డి, సైదా నాయక్, గార్లపాటి వీరారెడ్డి, పంది తిరపయ్య, దండా వీరభద్రం, చలిగంటి లక్ష్మణ్, గంధం యాదగిరి, యాకూబ్, మురళి, వెంకటేష్ శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల చిన్నారులకు అన్నదాన కార్యక్రమం



**వరంగల్ ఏప్రిల్ 21 ( నినాదం న్యూస్ ) :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణంనకు చెందిన ఎస్.కె సర్దార్ – తాహెర దంపతుల కుమారుడు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు " ఎస్.కె ముస్తఫా పుట్టిన రోజు " సందర్భంగా ఎస్.కె ముస్తఫా సహకారంతో వరంగల్ ఆటో నగర్ నందు గల లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల చిన్నారులకు 396వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె రేష్మ – ముబీన్, అఫ్ఫ, ఆఫీయ, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాలీ డ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్ఐ హెచ్చరిక

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు




**కోదాడ,ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని ట్రాలీ డ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరికలు జారీ చేశారు.ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ ట్రాలీ ను నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో ట్రాలీ డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రాఫిక్ ఎస్సై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. ట్రాలీలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారంఅందించాలన్నారు..ప్రజలకు ఇబ్బంది కలిగించే అకతాయిలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రైవర్లంతా డ్రైవింగ్ లైసెన్స్–ఆర్సీ ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ ఖయ్యూం సిబ్బంది ఉన్నారు.

## విద్యుత్ వైర్లు తెగి విద్యుత్ సరఫరాకు అంతరాయం



**నేరేడుచర్ల ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు నర్సయ్యగూడెం వద్ద ఆదివారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో భారీ ఈదురు గాలులు, ఉరుములతో వచ్చిన వర్షానికి దిర్శించర్ల నుండి నేరేడుచర్లకు వెళ్లే 11 కె. వి టౌన్–2 ఫీడర్ విద్యుత్తు వైర్లపై చెట్లు విరిగి పడటంతో రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపోగా,రెండు విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని నేరేడుచర్ల విద్యుత్ ఏఈ పందిరి శ్రీనివాస్ తెలిపారు.దీంతో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగడంతో వెంటనే మరమ్మత్తు చేసి విద్యుత్ సరఫరా చేసినట్లు ఆయన చెప్పారు.

## రూ. లక్ష లంచం తీసుకుంటూ పోలీస్ స్టేషన్ లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ సిఐ మీడియా రిపోర్టర్

**మణుగూరు ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్ స్టేషన్లో భూ వివాదం కేసులో లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా, స్థానిక సీఐ సామ సతీష్ కుమార్, మీడియా రిపోర్టర్ గోపి అనే ఇద్దరు వ్యక్తుల్ని అత్యంత చాకచక్యంగా ఎసిబి డిఎస్పి వై రమేష్ సోమవారం అరెస్టు చేసి అదుపులో తీసుకోవడం జరిగింది. అనంతరం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీబీ డీఎస్పీ రమేష్ మాట్లాడుతూ మణుగూరు మండలం గుట్ట మల్లారం ప్రాంతంలో ప్రభుత్వ భూమిని నలుగురు వ్యక్తులు స్వాధీనం చేసుకొని అదే భూమిని అమ్మకానికి చూపినట్లు అని పేర్కొన్నారు. ఆ భూమిని కొనుగోలు చేసిన నలుగురు వ్యక్తులు, ప్లాట్లుగా తయారుచేసి ఈ భూమి అమ్ముచుండగా భూమికి సంబంధించిన బాధితులు స్థానిక తాసిల్దార్ కి ఫిర్యాదు చేశారు. విషయంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అక్కడ పరిష్కారం కాకపోవడంతో ,బాధితులు



స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఆ భూమిని స్వాధీనం చేసుకున్న నలుగురు వ్యక్తులపై మణుగూరు సిఐ సతీష్ కుమార్ కేసు నమోదు చేసి వారిని రిమాండ్ కు తరలించినట్టు ఆయన పేర్కొన్నారు. ఆ భూమిని కొనుగోలు చేసిన బేతంచెర్ల వెంకటేశ్వర్లు ఆయన అల్లుడు శ్రీనివాసరావును సిఐ బెదిరించి నాలుగు లక్షల రూపాయలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు డిఎస్పి పేర్కొన్నారు. లేదంటే మీపై కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తానని బెదిరించినట్లు డిఎస్పి పేర్కొన్నారు. బేతంచెర్ల వెంకటేశ్వర్లు వాళ్ళ అల్లుడు శ్రీనివాసరావు సిఐ కి నాలుగు లక్షల రూపాయలు ఇవ్వడానికి మధ్యవర్తి గోపి ద్వారా ఒప్పందం కుదిరినట్టు ఆయన పేర్కొన్నారు.

## ఏసీబీ వలలో అవినీతి చేపలు

ఇప్పటికే గోపి ద్వారా సిఐకు మూడు లక్షల రూపాయలు మధ్య వర్తి గోపికి అప్ప చెప్పినట్లు డిఎస్పి తెలిపారు. మిగిలి ఉన్న లక్ష రూపాయలను ఈరోజు సోమవారం ఉదయం బేతంచెర్ల వెంకటేశ్వర్లు అలియాస్ గిన్నెలు కొట్టు వెంకటేశ్వర్లు షాపులో మధ్యవర్తి గోపికి లక్ష రూపాయలు లంచంగా ఇస్తుండగా ఖమ్మం ఏసీబీ ఆధ్వర్యంలో మా టీం రెడ్ హ్యాండెడ్ గా గోపి దగ్గర నుంచి డబ్బులు గోపిని స్వాధీనం చేసుకొని ఆ తర్వాత సీఐని అదుపులో తీసుకున్నట్లు డిఎస్పి వై రమేష్ పేర్కొన్నారు. ఏసీబీ ద్వారా ఇచ్చిన నోట్ల కట్టలకు వేలి ముద్రలతో సహా అన్ని ఆధారాలతో సిఐని మీడియా రిపోర్టర్ గోపిని అరెస్టు చేయడం జరిగిందని డిఎస్పీ పేర్కొన్నారు. అరెస్టు చేసిన నిందితులపై సెక్షన్ 318 (4) సెక్షన్ 329 (3) బి.ఎన్.ఎస్ తెలంగాణ స్టేట్ గేమింగ్ సవరణ చట్టం సెక్షన్ (5) క్రింద కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నిందితులపై మా ఏసీబీ అధికారులు మా టీం సభ్యులు రసాయనిక పరీక్షలు చేసి అన్ని అభియోగాలు మోపి బలమైన ఆధారాలతో కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు డిఎస్పి వై రమేష్ పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి ఏ రూపంలో ఉన్నఏ అధికారైన ఏసీబీ అధికారులను బాధితులు ఆశ్రయించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. బాధితులకు ఏసీబీ ఎప్పుడు అండగా ఉంటుందని ఎవరైనా భయపడాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. అవినీతికి పాల్పడే వ్యక్తుల వివరాలు వెల్లడించిన వాళ్ళ పేర్లను చాలా అత్యంత గోప్యంగా ఉంచుతామని అని తెలిపారు. ఏసీబీకి ఫిర్యాదు చేస్తే పోలీసులు ఏమైనా కేసులు నమోదు చేస్తారని భయపడాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. అటువంటి పోలీస్ అధికారులపై ఏసీబీ కేసులు నమోదు చేసి అరెస్టు కూడా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. దీనిలో భాగంగానే ఏసీబీకి ఫిర్యాదు చేసిన వ్యక్తులపై కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసిన అధికారులపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఏసీబీ ని ఆశ్రయించడం వల్ల పనులు ఆగిపోతాయని భయపడాల్సిన అవసరం లేదని బాధితులకు అండగా ఏసీబీ ఎప్పుడు తోడుగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## రజతోత్సవ సభ విజయవంతం కోసం సన్నాహక సమావేశం



**నర్సంపేట, ఏప్రిల్ 21(నినాదం):** ఎల్కతుర్తిలో ఈ నెల 27 న జరిగే బీఆర్ఎస్సభ విజయవంతం కోసం నర్సంపేట మున్సిపాలిటీ 15, 3 వ వార్డు ల సన్నాహక సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినసమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్,జిల్లా నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, ప్రముఖ వైద్యులు లెక్కల విద్యాసాగర్ రెడ్డి లు పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి నేటి వరకు కుడా ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు.ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. అన్ని వర్గాల ప్రజలను రైతులను, మహిళలను, యువకులను, ఉద్యోగస్తులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికల్లో భవిష్యత్ లేకుండా చేయాలన్నారు.ఈ నెల 27 న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు 15, 3 వార్డులలో నుండి అధిక సంఖ్యలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక తరలి వచ్చి సభను విజయ వంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్టీయు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజు, పట్టణ నాయకులు బండి రమేష్,మాజీ కౌన్సిలర్లు బండి ప్రవీణ్,మండల శ్రీనివాస్, పెండెం వెంకటేశ్వర్లు, వాసం సాంబయ్య, వార్డు ల అధ్యక్షులు 15 వార్డు శివరాత్రి స్వామి,3 వార్డు బీరం నాగిరెడ్డి, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సెల్ అధ్యక్షుడు పుల్లూరి స్వామి గౌడ్, రుద్రారపు పైడయ్య యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాయిని వేణు, నాయకులు సువర్ణపాక జగ్గారావు ఐలయ్య బైరి రంగయ్య హరిదాస్యం వాసు, చందర్ కరుణాకర్, బిక్షపతి, దూదిమెట్ల నాగరాజు, బీరం అనంతరెడ్డి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు దాహార్తి తీర్చిన చలివేంద్రం





**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** గంగమ్మతల్లిని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ దర్శించుకున్నారు..కోరిన భక్తులకు కోరికలు తీర్చే మహిమగల తల్లి గంగా భవాని అని ఆలయ ధర్మకర్త రామసహాయం సత్య నారాయణ రెడ్డి అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే గంగాభవాని ఆలయాన్ని దర్శించుకోవడానికి తండోప తండాలుగా,మూడు జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని గంగ భవానిని దర్శించుకున్నారన్నారు..భక్తులు తమ మొక్కులను గంగాభవాని తల్లికి చెల్లించుకున్నారాని,భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ధర్మకర్తలు ప్రతిక్షణం దగ్గరుండి పర్యవేక్షించమన్నారు..భక్తులు కూడా డోలు చప్పులతో ఎంతో భక్తిశ్రద్దల నడుమ గంగా భవాని తల్లిని కొలుచుకున్నారు..తానంచర్ల శివారు పాలేరునది ఒడ్డుపై స్వయంభుగా వెలిసిన గంగమ్మ తల్లి ఆశీస్సుల కోసం భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది..ఎటు చూసిన జనాలతో చుట్టుపక్కల ఉన్న పొలాలలో చెట్ల నడుమ సేద తీరారు...గంగ భవాని జాతరలో ఆలయ స్థలదాతలు రామసహాయం రంగారెడ్డి జ్ఞాపకార్థం వేగాస్ ఇన్ఫ్రా వారు ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆలయ ధర్మకర్తలు రామసహాయం సత్యనారాయణరెడ్డి,తేరా ప్రభాకర్ రెడ్డి కలిసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు స్థానిక ఎమ్మెల్యే,మండల అధికారుల,గ్రామా పెద్దల సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపినారు.వారి వెంట రామసహాయం ఆనందరెడ్డి,బొల్లేపల్లి వెంకన్న,పాశం నరేష్ రెడ్డి,ఎంపీఓ సోమ్లా నాయక్,కార్యదర్శి మౌనిక, సీత వెంకన్న,గణేష్,భగవంతచారి,వొడపల్లి రామన్న,తేజావత్ సోమన్న, తేజావత్ రవి,మాజీ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు నాయక్,మాజీ జడ్పీటీసీ తేజవత్ శారదా రవీందర్,మాజీ ఎంపీపీ వేంకన్నా,మాజీ సర్పంచ్ శ్వేత ముకేశ్,పద్మశాలి శ్రీను ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి భారీ విరాళం



**చింతపల్లి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** మాడుగుల మండలంలోని సద్దపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం మండలంలోని వింజమూరు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ హరి హర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ కావేటి శ్రీనివాస్ సుధ దంపతులు ఒక లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు విరాళం అందించిన కావేటి శ్రీనివాస్ సుధా దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెరటిపల్లి గురునాథం, విద్యావతి దంపతులు, కొప్పుల శివ గౌడ్, ఆంజనేయులు, నర్సింహ,దేవరకొండ బిక్షపతి, దేవరకొండ రగవులు. గ్యార. వెంకటయ్య (చంటి బాబు) గార్లు పాల్గిన్నారు.

## ఆదర్శ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**చింతపల్లి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన ఉజ్జిని హనీష్ రావు జన్మదిన వేడుకల సందర్భంగా స్నేహితుడు ప్రముఖ వ్యాపార వేత్త వరికుప్పల వెంకట్రాములు తన సొంత ఖర్చు తో మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలోని వృద్దులకు సోమవారం పండ్లు, పంపిణి చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా వెంకట్రాములుమాట్లాడుతూ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా వృద్ధులకు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమం లో పాపయ్య, రాజ శేఖర్, శివ, రమేష్, మున్నా, శివ, రాహుల్,జానీ,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లుకు కదులుదాం

• బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఈ నెల 27న వరంగల్ జిల్లాలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ఉద్యమ స్ఫూర్తితో దండులా కదలివెళ్లాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ములుగు మండలం ఖాసీందేవ్ పేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షుడు భూక్య అమర్ సింగ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభకు బారీగా తరలిరావాలని, ఈ సభకు మాజీ సీఎం, పార్టీ అధినేత కేసీఆర్ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఊరూ వాడ కదిలి రావాలని ఆయన ఈసందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం కార్యకర్తలతో కలిసి రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు, ఈ కార్యక్రమంలో ఖాసీందేవ్ పేట, రామయ్యపల్లి, రాంనగర్ తండా గ్రామాల బీఆర్ఎస పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'భూభారతి'తో భూ సమస్యలకు పరిష్కారం

• సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్





**కోదాడ, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** ధరణిలో పరిష్కారం లేని భూ సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం దొరుకుతుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్...అన్నారు.కోదాడ పట్టణంలోని ఆర్ ఎస్ వి పంక్షన్ హాల్, అనంతగిరి మండలం శాంతినగర్ ఎస్ డబ్ల్యు సి గోదాం నందు భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంను జిల్లా కలెక్టర్ ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు తెలంగాణ దీసే భూ భారతి (భూమి హక్కుల చట్టం -2025) పై అవగాహన కల్పించారు. ధరణిలో ఎలాంటి సవరణలు చేసేందుకు అవకాశం ఉండేది కాదని, భూ భారతిలో రికార్డులను అప్ డేట్ చేసే అవకాశం ఉందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన మీదటే భూములు రిజిస్ట్రేషన్ చేసే అవకాశం భూ భారతిలో ఉందని తెలిపారు. ధరణిలో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో అనుభవదారుకు ప్రాధాన్యత ఉంటుందని, మొఖా మీద ఉంటే పట్టా అమలవుతుందని, భూ భారతిలో భూములకు సంబంధించిన వివరాలన్ని ఆన్లైన్లో నమోదు చేయబడతాయని, ఈ వివరాలన్ని అన్ని శాఖలకు పంపించడం జరుగుతుందని, ఎవరైనా ఈ వివరాలను చూసుకోవచ్చని, వీటిని సవరించే అధికారం ఆన్లైన్లో ఉండదని, కేవలం సంబంధిత అధికారులకు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఆధార్ లాగే భూములకు భూదార్కార్డు ఇవ్వడం జరుగుతుందని, రుణాలు కావాలంటే రైతు ఎలాంటి కాగితాలు సమర్పించాల్సిన అవసరం లేదని, ఆన్లైన్లో ఉన్న భూముల వివరాలు ఆధారంగా రైతుకు రుణం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో లేని అప్పీల్ అవకాశం భూ భారతిలో ఉందని ఆమె వెల్లడించారు. మ్యుటేషన్లు ఆటోమేటిక్‌గా జరుగుతాయని, మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో చేయడం జరుగుతుందని, ఒకవేళ 30 రోజుల్లో కాకపోతే, 31 వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. మ్యుటేషన్, రిజిస్ట్రేషన్లు తప్పుగా చేసినట్లయితే సంబంధిత అధికారిపై చర్య తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ధరణి ఉన్న సమయంలో రిజిస్ట్రేషన్లు సవరణలు చేసే అధికారం లేదని ఇప్పుడు జిల్లా స్థాయిలోనే సవరణలు చేసే అధికారం ఉందని ఆమె తెలిపారు. ధరణి సమయంలో భూముల సమస్యలు పరిష్కారం కాక మహిళ రైతులు, రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం భూ భారతి ద్వారా కార్యాలయాల చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ చట్టం పై రైతులందరూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఆర్ఓఆర్ అప్డేషన్ చేసే అవకాశం లేదని, భూ భారతిలో అప్డేట్ చేసే అవకాశం ఉందని, మొఖా మీద ఉన్న రైతు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే సవరణ చేసేఅవకాశం ఉందన్నారు. అలాగే సక్సెసన్ విషయంలో సైతం ధరణిలో అప్పీలేషన్ కు అవకాశం లేదని, భూభారతిలో చేసుకోవచ్చని చెప్పారు. సక్సేషన్, మ్యుటేషన్ కోసం దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో తహసీల్దారు విచారణ చేసి మ్యుటేషన్ చేయాలని, లేకపోతే 31వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు.జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ రైతు సంకెళ్లు విడిపించేలా భూ భారతి చట్టం ను తెలంగాణ ప్రభుత్వం రూపొందించిందని ఇక నుండి భూ సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరించుటం జరుగుతుందని తెలిపారు.ఆర్ డి ఓ సూర్యనారాయణ సెక్షన్ ల వారీగా భూ భారతి చట్టం పై పిపిటి ద్వారా ప్రజలకి వివరించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్లు వాజీద్ అలీ,హిమబిందు ఎంపిడిఓ రామచంద్రరావు,అనంతగిరి స్పెషల్ అధికారి శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ రమాదేవి,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో భూముల హక్కులు భద్రం





• భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

**భూపాలపల్లి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** నూతన భూ భారతి చట్టంతో భూముల హక్కులు భద్రంతో పాటు భూ సమస్యలు సత్వర పరిష్కారం జరుగుతాయని, రైతుల మేలుకోసం ప్రజాపాలనలో చారిత్రక మార్పు అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏ.ఎస్.ఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టం అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత భూమి ప్రజలకు మరొక తల్లి తండ్రి అని భూమికి అన్ని హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, రెవెన్యూ అధికారులు పనిచేయడం లేదని అసత్య ప్రచారం చేసి ప్రజల్లో అధికారులను చులకన చేసారని తెలిపారు. ధరణి వల్ల పట్టాలు కాక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో పటిష్టమైన ఉన్నపుడు పట్వారి వ్యవస్థ ఉండేదని రకం రశీదును ఆధారంగా తీసుకొని అమ్ముకున్న, కొనుగోలు చేసిన ఇద్దరు వ్యక్తుల వివరాలు పహణి లో పక్కాగా నమోదు చేసేవారని అన్నారు. ప్రతి సంవత్సరం జమాబంది చేసి పట్టాకాలంలో కొనుగోలు దారు పేర్లు ఎక్కించడం వల్ల భూమి హక్కులు కల్పించారని తెలిపారు. గత ప్రభుత్వాహయంలో ధరణి పేరుతో ప్రజల భూములను దగా, దోపిడీ చేశారని, అనేక అక్రమాలు చేసి, వాళ్ళ కడుపులు నింపుకున్నారు తప్ప పేదలకు న్యాయం చేయలేదని విమర్శించారు. అనంతరం ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల భూములకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు తెలిపారు. గతంలో అసైన్ మెంట్ కమిటీ ఉండేదని దరణి వచ్చిన తరువాత గత ప్రభుత్వం అట్టి కమిటీని రద్దు చేసి, ఇష్టానుసారంగా నమోదులు చేశారని అన్నారు. నిపుణులతో కమిటీ వేసి ఎవరికి అన్యాయం జరగకుండా నిష్పక్షపాతంగా భూమి హక్కులు కల్పనకు దేశంలోనే ఆదర్శంగా ఉండే చట్టాన్ని తెచ్చినట్లు పేర్కొన్నారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూమికి భూధార్ కార్డు జారీ చేయనున్నట్లు తెలిపారు. దీని వల్ల అన్ని రికార్డులు పకడ్బందీగా నమోదు చేయబడతాయని తెలిపారు. 12 నుండి సాగులో ఉంటే విచారణ నిర్వహించి పట్టా ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు ఒకటి ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేదలు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇచ్చే విధంగా భూ భారతిలో వెసులుబాటు కల్పించడం జరిగిందని తెలిపారు. భూ భారతి చట్టం రైతులు సద్వినియోగం చేసుకొని అన్ని రకాల హక్కులు పొందాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, తహసిల్దార్ శ్రీనివాసులు, సింగిల్ విండో చైర్మన్ మేకల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి..**

**- కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యలను నేరుగా ప్రభుత్వ అధికారులకు తెలియజేసి, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు రూపొందించిన ప్రజాసంబంధ కార్యక్రమమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని స్వయంగా దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 52 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వాటిని సంబంధిత శాఖలకు ఎండార్స్ చేసి, త్వరితగతిన పరిష్కారం చేయడం అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారు లు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

• జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** ప్రజల పిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, సామాన్యులు నిర్భయంగా పోలీస్‌స్టేషన్లకు వచ్చి ఫిర్యాదులు అందజేయాలనీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్‌లో కార్యక్రమంలో భాగంగా ఎస్పీ 18 మంది బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. పిర్యాదిదారుల సమస్యలను వేగవంతగా పరిష్కరించాలని సంబధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భూపాలపల్లి జిల్లా పోలీసుల కృషి బాగుందని కొనియాడారు. సమస్యలు పరిష్కారం కానీ బాధితులు ప్రతి సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించే ప్రజా దివాస్ కార్యక్రమంలో ఫిర్యాదు నిర్భయంగా చేయవచ్చని చెప్పారు. బాధితుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే సహించబోనని హెచ్చరించారు.

## ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం



• వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

• కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నెని కుసుమా వెంకటరత్నం బాబు

**కోదాడ,ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం సోమవారం కోదాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పట్టణ మాజీ సర్పంచ్ ఎర్నెని కుసుమ వెంకటరత్నం బాబు నివాసంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే స్వామివారికి అభిషేకాలు జరిపి తీరొక్క పూలతో విశేష అలంకరణ, సహస్రనామాలు, అర్చనలు, కైంకర్యాలు, చక్ర స్నానం, గోపూజ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు వేద పండితులు పెద్దింటి అరుణ్ కుమార్ ఆచార్యులు శిష్య బృందం చే పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తుల మధ్య కనుల పండువగ నిర్వహించారు. భక్తులు స్వామివారి కల్యాణాన్ని, శ్రీ లక్ష్మీ నరసింహ సహిత సుదర్శన హోమాన్ని కనులారా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎర్నెని వెంకటరత్నం బాబు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్నెని కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## హొటల్స్‌లో సివిల్ సప్లై అధికారుల తనిఖీలు



**ములుగు ప్రతినిధి, (నినాదం):** పస్రా, గోవిందరావుపేట్ మండలాల్లోని వివిధ హొటల్లు, గ్యాస్ రిఫిల్లింగ్ చేసే షాపులు, చికెన్ సెంటర్స్, టీ స్టాల్స్, కిరాణా షాపుల్లో సివిల్ సప్లై అధికారులు తనిఖీలు నిర్వహించారు. సివిల్ సప్లై జిల్లా అధికారి పైసల్ హుస్సేన్, డిప్యూటీ తహసిల్దార్ సంయుక్తంగా తనిఖీ చేసి 48 డొమెస్టిక్ సిలిండర్‌లను స్వాధీనం చేసుకున్నారు. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్‌లను వ్యాపారులకు వినియోగించడంపై సదరు షాప్ యజమానులపై కేసు నమోదు చేశారు. డొమెస్టిక్ సిలిండర్ వాడుతున్న హొటల్, చికెన్ సెంటర్ యజమానులు కమర్షియల్ సిలిండర్ మాత్రమే వాడాలని, డొమెస్టిక్ సిలిండర్ వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

• 60 వేల నగదు అందించిన చిన్ననాటి మిత్రులు



**కోదాడ /అనంతగిరి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** మిత్రుడి కుటుంబం ఆపదలో ఉందని తెలిసి , చిన్ననాటి మిత్రులు అందరూ కలిసి ఆర్థిక సహాయం అందించారు.. కష్టాల్లో ఉన్నప్పుడు ఒకరికి ఒకరు తోడుగా నిలవాలని మంచి సందేశాన్ని ఇచ్చారు. అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామానికి చెందిన గరిడేపల్లి వీరబాబు ఇటీవల మృతి చెందాడు. మిత్రుడు మృతి చెందడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని,పదో తరగతి 2000-2001సం,చెందిన బాల్యమిత్రులంతా కలిసి మృతుని కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.60వేలును సేకరించారు. ఆనగదును సోమవారం స్నేహితుని భార్యకు. బాల్య మిత్రుల బృందం సభ్యులు తరపున మిత్రులు గరిడేపల్లి సైదులు, సురోజు బ్రహ్మాచారి లు అందజేశారు.మిత్రులు చేసిన ఆర్థిక సహాయాన్ని గ్రామస్తులు పలువురు అభినందించారు.

## రజతోత్సవ సభకు భారీగా ఏర్పాట్లు

• మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, ఏప్రిల్ 21(నినాదం):** ఎల్కతుర్తి వద్ద జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు నర్సంపేట నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ శ్రేణులు,ప్రజలు, ముఖ్యంగా రైతులు , యువకులు పెద్ద ఎత్తున తరలించడానికి అన్ని గ్రామాల్లో మండలాల్లో పట్టణంలోని అన్ని వార్డులలో కూడా సన్నాక సమావేశాలు పూర్తి దశకు వచ్చాయని,గ గ్రామలలో ఉత్సాహంగా నాయకత్వం కదులుతుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. నర్సంపేట పట్టణంలో సోమవారం సభ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ రజతోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేశామని, నర్సంపేట నియోజకవర్గం నుండి రజతోత్సవ సభకు వెళ్లడానికి ఆర్టీసీ బస్సులు, డీసీఎం, ద్విచక్ర వాహనాలు, ప్రైవేటు వాహనాలతో ఈనెల 27న జరిగే రజతోత్సవ సభకు సుమారుగా 26 వేలకు పైగా నియోజకవర్గ ప్రజలను తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి,ఒడిసిఎంఎస్ మాజీ చైర్మన్ గోగులోత్ రామస్వామి నాయక్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్,పట్టణ ప్రధాన కార్యదర్శి వెనుముద్దల శ్రీధర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి బాలు, మాజీ కౌన్సిలర్లు నాగిశెట్టి ప్రసాద్, దేవోజు సదానందం, మండల శ్రీనివాస్,బండి ప్రవీణ్, శివరాత్రి స్వామి, పట్టణ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాయిని వేణుచంద్,ఉపాధ్యక్షులు పైసా ప్రవీణ్ కుమార్. పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్,బీరం అనంతరెడ్డి,నల్ల రవీందర్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

• అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 39 దరఖాస్తులు రాగా అందులో అత్యధికంగా రెవిన్యూ భూమి సమస్యలపై 16, ఉపాధి కల్పన కోసం 4, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోరుతూ 3, ఇతర శాఖల కార్యాలయాలకు సంబంధించినవి 16 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పసికందు మృతిపై విచారణ జరిపించాలి

• ఎన్‌హెచ్‌ఆర్సీ పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు ప్రభుత్వ ఆస్పత్రిలో పసికందు మృతిపై విచారణ జరిపించి బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన ములుగు ప్రభుత్వ సివిల్ ఆస్పత్రి నిర్వహణపై ఇప్పటికే అనేక విమర్శలు ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. పసికందు మృతిపై తక్షణమే విచారణ చేసి వైద్య సేవలో నిర్లక్ష్యం, జాప్యం వహించిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, బాధిత కుటుంబానికి తక్షణమే ఆర్థిక సాయం అందించాలని ఆమె కోరారు. ప్రధానంగా జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉండే జిల్లా కలెక్టర్ నెలకు ఒకటి రెండు సార్లు ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రోగులకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్కే ఉమర్, మండల సంయుక్త కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ కమ్యూనిటీహాల్‌ను.. డంపింగ్ యార్డ్‌గా మార్చారు

• కంటోన్మెంట్ పరిధిలో కమ్యూనిటీ హాల్స్ కొరత



మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్21 (నినాదం న్యూస్): కంటోన్మెంట్ ప్రాంతంలో పెరుగుతున్న జనాభాకు సరిపడా కమ్యూనిటి హాల్స్ లేక పేదలు తమ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని, మరిన్ని కమ్యూనిటి సెంటర్ల నిర్మాణం అవసరం అని 7వ వార్డు కాంగ్రెస్ నేత మురళి ముదిరాజ్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ను తుకారాం గేట్ లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ముఖ్యంగా గతంలో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న గాంధీ కమ్యూనిటి హాల్ ను ప్రస్తుతం డంపింగ్ యార్డ్ గా మార్చడంతో పేదలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. అలాగే లాల్ బజార్ తిరుమలగిరి లో మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్స్ అవసరం ఉందని, జిఎల్ ఆర్ సర్వే నెంబర్ 277 లో 2000 గజాల ఖాళీ స్థలం దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉందని అక్కడ మల్టి పర్పస్ కమ్యూనిటి సెంటర్ ఏర్పాటు చేసే ప్రతిపాదనను ఆలోచించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. దీనిపై సానకూలంగా స్పదించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# మేడ్చల్ కలెక్టరేట్‌కు 106 ఫిర్యాదులు

• సత్వర పరిష్కారానికి వివిధ శాఖలకు అదనపు కలెక్టర్ ఆదేశాలు



మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్21,(నినాదం న్యూస్): జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (106) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా పాలిక్లినిక్

• సీజ్‌చేసిన జిల్లా వైద్యాధికారులు



మేడ్చల్ మల్లాజిగిరి, ఏప్రిల్ 21(నినాదం న్యూస్): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సి ఉమా గౌరీ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ అక్ట్ (సీఈఏ) ప్రకారం ఉన్న నిబంధనలు సెక్షన్ల ప్రకారం, అవసరమైన రిజిస్ట్రేషన్ లేనందున ఇతర ప్రక్రియలను పాటించకపోవడం వలన, మల్లాపూర్ ప్రాంతంలో ఉన్న లక్ష్మీ వెంకటేశ్వర పోలీ క్లినిక్‌ను తనిఖీ చేసి నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని సీజ్ చేశారు.

# హనుమాన్ టెంపుల్ దగ్గర చర్చి వద్దు

• కాలనీవాసుల నిరసన



అల్వాల్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్): అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోనిగ్రీన్ ఫీల్డ్స్ కాలనీ అంబేద్కర్ నగర్ ఆనుకొని ఉన్న హనుమాన్ టెంపుల్ సమీపంలో చర్చి కడుతున్న సందర్భంగా హిందూ బంధువులు అందరూ నిరసన కార్యక్రమం కార్యక్రమం చేపట్టారు.. పనులు ఆపేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ సేవా సమితి సభ్యులు చిత్రాల సంతోష్ సాగర్, శ్రీధర్ రెడ్డి, నందకుమార్ శేఖర్ ప్రసాద్ మహేష్ ప్రశాంతి సోను సత్తి గణేష్ పద్మ అంజమ్మ ప్రకాష్ రాకేష్ కాళిదాస్ దేవేందర్ రెడ్డి కిట్టు నాగరాజ్ మాధవ్ సందీప్ లో పాల్గొన్నారు.

# స్మశానవాటిక పనులను పరిశీలించిన పున్నారెడ్డి



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ గాజులరామారం డివిజన్ భవానీ నగర్, అంబేద్కర్ నగర్లో ఉన్న స్మశాన వాటికలో జరుగుతున్న పనులను చుట్టుపక్కల కాలనీల అసోసియేషన్ల అధ్యక్షులు, కమిటీ సభ్యులతో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి పరిశీలించారు. అక్కడి పరిస్థితులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులను వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అవసరమైన చర్యలు తీసుకొని, ప్రజలకు లభించే సౌకర్యాలను మెరుగు పరిచేందుకు కృషి చేస్తామని పున్నారెడ్డి తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, పూర్తైన తరువాత స్మశాన వాటిక శుద్ధిగా, సమగ్రంగా ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# ఉచిత వైద్య శిబిరం



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్): జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్, లలిత హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరమును ఏర్పాటు చేశారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరమును పోలీస్ స్టేషన్ సిఐ నరసింహులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరంలో ఏర్పాట్లను సొంటిరెడ్డి పున్నారెడ్డి స్వయంగా పరిశీలించారు. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ను పోలీస్‌స్టేషన్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులందరూ వివిధ రకాల పరీక్షలను చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రషీద్, మహేష్ గౌడ్ , మరలింగా, పవన్, వెంకట సాయి , రోహిత్ సాయి, స్వరూప్ ,మనోజ్ ,భాస్కర్, వంశీ, శ్రీకాంత్ ,తేజ పాల్గొన్నారు.

# భూ సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం

• కలెక్టర్ నారాయణరెడ్డి



రంగారెడ్డి ఏప్రిల్ 21 (నినాదం) : భూ సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం దొరుకుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి (భూమి హక్కుల చట్టం -2025 ) పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి సమయంలో భూముల సమస్యలు పరిష్కారం జరగక రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ కొత్త చట్టం భూ భారతి ద్వారా కార్యాలయాల చుట్టూ రైతులు తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ చట్టంపై రైతులందరూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఆర్ఓఆర్ అప్డేషన్ చేసే అవకాశం లేదని, భూ భారతిలో అప్డేట్ చేసే అవకాశం ఉందని, మొఖా మీద ఉన్న రైతు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే సవరణ చేసే అవకాశం ఉందన్నారు. అదే విధంగా సక్సెసన్ విషయంలో సైతం ధరణిలో ఆప్డేషన్ కు అవకాశం లేదని, భూభారతిలో చేసుకోవచ్చని చెప్పారు. సక్సేషన్, మ్యుటేషన్ కోసం దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో తహసిల్దారు విచారణ చేసి మ్యుటేషన్ చేయాలని, లేకపోతే 31వ రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వే విషయంలో గతంలో అసైన్మెంట్ భూములు వివాదాలు ఉంటే వాటికి ధరణిలో పరిష్కారం లేదని, భూ భారతిలో టైటిల్ ఫ్లో చార్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, దాని ద్వారా మళ్ళీ సవరణ చేసి అసలు హక్కుదారులకు పట్టా ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. భూ భారతి చట్టం ద్వారా 90 శాతం రైతుల భూ సమస్యలను పరిష్కారం ఇక్కడే జరుగుతుందని, కేవలం 10 శాతం మాత్రం ఆర్డీఓ స్థాయిలో, కలెక్టర్ స్థాయిలో ఉంటాయని చెప్పారు. మొఖా మీద ఉన్న వారి పేర్లను ఖాతాలో ఎక్కించడం జరుగుతుందని, అన్ సైన్డ్ ఖాతాలు ఉంటే గతంలో ఉన్న పట్టా పాస్ బుక్ ఆధారంగా చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన చట్టానికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి రైతులకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, మహేశ్వరం తహశీల్దార్ సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చేష్టలుడిగిన టౌన్‌ప్లానింగ్

• నామమాత్రంగా న్యాక్ ఇంజనీర్లు
• కమిషన్ల కక్కుర్తి - అక్రమార్కుల వికృతి




కూకట్‌పల్లి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) : పట్టణాల విస్తరణలో పట్టణ ప్రణాళిక (టౌన్ ప్లానింగ్) విభాగానిదే ప్రధాన పాత్ర. అంతటి ప్రాధాన్యత కలిగిన టౌన్ ప్లానింగ్ నేడు చేష్టలు అడిగింది. కమీషన్ల కక్కుర్తితో అక్రమార్కుల వద్ద సాగిల పడింది. ఈ విభాగానికి సహాయ కారులుగా నియమింపబడ్డ న్యాకు ఇంజనీర్లు ఇందులో భాగమయ్యారు. నామమాత్రంగా మిగిలిపోయారు. వెరసి అక్రమార్కుల పంట పండుతుంది. మూడు పువ్వులు, ఆరుకాయలుగా విలసిల్లుతుంది. ప్రభుత్వ ఆదాయానికి మాత్రం తీరని గండి పడుతుంది. అయినా జిహెచ్ఎంసి అధికార, పాలన యంత్రాంగాల్లో మాత్రం కింది నుండి పై వరకు ఎలాంటి చలనం లేదు. అక్రమ నిర్మాణాల నిర్మూలనలో అడుగు ఎందుకు ముందుకు పడడం లేదనేది నేటికీ సమాధానం దొరకని ప్రశ్నగానే మిగులుతుంది. కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. నిర్మాణదారులతో పాటు అధికారులు కూడా నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారు. వీరికి తోడుగా ఈ మధ్యకాలంలో రాజకీయ నాయకుల జోక్యం అధికమైంది. కూకట్ పల్లి తూర్పు కామాన్ కు ఎదురుగా ఓ భారీ భవనం అక్రమంగా నిర్మితమవుతుంది. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ తో తో పాటు ఆరు అంతస్తులు కడుతుంటే దాని నిలిపివేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నది మాత్రం శూన్యం. వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ లో మూడు ప్లాట్లు కలిపి ఒకే భవనం నిర్మాణానికి గ్రౌండ్ ప్లస్ మూడు అంతస్తులకు అనుమతులు తీసుకున్నారు. కానీ 5 అంతస్తులు నిర్మించారు. ఈ రెండు కూడా ప్రధాన రోడ్డులకు పక్కనే ఉంటాయి. అందరికీ తెలుసు. చర్యలు మాత్రం ఉండవు. ఆంతర్యం ఏమిటో అంతుచిక్కడం లేదు. అధికారులు కమీషన్లకు కక్కుర్తి పడటం వల్లే అక్రమార్కుల అరాచకం కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను నివారించడం వాటిపై చర్యలు తీసుకునే విషయంలో టౌన్ ప్లానింగ్ కు సహాయకారిగా ఉంటూ పనిచేయడం కోసం ఔట్ సోర్సింగ్ పద్ధతిలో న్యాక్ ఇంజనీర్లను నియమించారు. ప్రభుత్వ అధికారులకే పట్టింపు లేనప్పుడు ఔట్ సోర్సింగ్ వాళ్ళం తమకేమీ అవసరం అనుకున్నారేమో. వారు కూడా టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి కమిషన్లకు అలవాటు పడ్డట్టుంది. అందుకే అడ్డూ, అదుపు లేకుండా ఈ వ్యవహారం సాగుతుంది. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు వీటిపై కఠిన చర్యలు తీసుకుని, అక్రమ నిర్మాణాలను నివారించాలని, ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పేద ప్రజలకు అండ సీఎంఆర్ఎఫ్

• లబ్ధిదారునికి ఎల్ఓసీ అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ కు చెందిన తాటి శ్రీనివాస్ తండ్రి తాటి బాలనర్సయ్య అనారోగ్య పరిస్థితులతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారికి మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 2.50 లక్షల విలువచేసే ఎల్ ఓ సి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రవేట్ ఆసుపత్రిలకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం అందుతుంది అన్నారు. సీఎం సహాయానిధి పేద ప్రజలకు కొండంత అండగా మారిందాన్నారు. నియోజకవర్గ ప్రజలు సిఎంఆర్ఎఫ్, ఎల్ వో సి లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు లేక ఇబ్బంది పడుతున్న పశు సంచార వైద్య సిబ్బంది



జవహర్‌నగర్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో పశు సంచార వైద్య సేవలు అందిస్తున్న 1962 సిబ్బంది కి గత మూడు నెలలుగా జీతాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా పశు సంచార వైద్య వాహన సిబ్బంది తమ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వారు ఈ మేరకు తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1962 ఉద్యోగులు జీతాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వకున్నా మూగ జీవాలకు తాము వైద్య సేవలు అందిస్తున్నామని మేడ్చల్ జిల్లా 1962 సిబ్బంది తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1962 పశు సంచార వైద్య సేవల సిబ్బందికి వేతనాలు విడుదల చేసి మా కుటుంబాలను మమ్ములను ఆదుకోవాలని, మా బ్రతుకులు అగమ్య గోచరంగా తయారయ్యాయని వెంటనే మా జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

# అనుమతి లేని క్రషర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

• చర్యలు తీసుకోవాలంటూ మాదారం ప్రజల డిమాండ్



జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్): జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధి మాదారం గ్రామ పరిధి లోని సర్వే నం 210 లో అక్రమంగా మైనింగ్ శాఖ అనుమతులు లేకుండా ఏ ఏ ఏ పేరా ఏర్పాటు అవుతున్న క్రషర్ వల్లా మాదారం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ ఆరోపిస్తూ మాదారం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున సంగారెడ్డికి తరలి వెళ్లి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ.... అనుమతులు లేకుండా దర్జాగా ఏర్పాటు చేస్తున్న ఏ ఏ ఏ క్రషర్ ఏర్పాటులో భాగంగా వారు భారీ పేలుళ్లకు పాల్పడడం వల్లా స్థానిక చెరువులోకి పేలుడు వ్యర్థాలు కలవడం వల్లా చెరువులోని నీరు విషతుల్యంగా మారి పశువులు తాగడానికి నీరు కరువైందని వారు ఆరోపించారు. అంతేకాకుండా మాదారం గ్రామనికి చెందిన మత్స్యకారులు తమ జీవనోపాధి కోల్పోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. అక్రమంగా ఏర్పాటు అవుతున్న ఏ ఏ ఏ క్రషర్ పక్కనుండి ఇతర గ్రామానికి వెళ్లే రహదారిలో ఈ పేలుళ్ల వల్లా వచ్చి పోయే వారు ప్రమాదాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని వారు ఆరోపించారు. అంతేకాకుండా ఈ క్రషర్ కు సమీపంలో గల పాఠశాలలో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వారు ఆరోపించారు. ఈ క్రషర్ వెంటనే నిలిపివేయాలంటూ గ్రామ ప్రజలు ఏ ఏ ఏ క్రషర్ యాజమాన్యాన్ని కోరినా వారు పెడచెవిన పెట్టి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు. మాదారం గ్రామ పరిధిలో అక్రమంగా ఏర్పాటు అవుతున్న ఏ ఏ ఏ క్రషర్ యాజమాన్యంపై చర్యలు తీసుకుని ఆ క్రషర్ ఏర్పాటును వెంటనే నిలిపేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారి, రెవెన్యూ డివిజినల్ అధికారి, జిన్నారం కాలుష్య నియంత్రణ అధికారలకు ఈ సందర్భంగా వారు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీతారాం సింగ్, సీతారాం యాదవ్, రాజేందర్ సింగ్, కుమార్, లింగం, రామకృష్ణ, నర్సింగ్ రావు, కిషోర్ సింగ్, దుర్గా సింగ్, బజరంగ్ సింగ్, ఎల్లయ్య, దేవేందర్, గణేష్, నవీన్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉద్యమ నాయకులు, జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన "ఛలో వరంగల్" బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల గోడ పత్రికను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అడుగడుగునా వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధనతో బంగారు మయంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ కు, బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. అత్యంత ఘనంగా ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే ఈ రజతోత్సవ వేడుకలకు జీడిమెట్ల డివిజన్ నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లేలా అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, అనిల్, పులి మహేష్, నిజాంపేట్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు, మాజీ డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు మురళీ యాదవ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవంలో పాల్గొన్న ఈటెల రాజేందర్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్లో వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ వేడుకలలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్చార్జి డాక్టర్స్ మల్లారెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి తులతో కలిసి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గిరి వర్ధన్ రెడ్డి, కార్పొరేటర్ రాఘవేంద్రరావు, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి, గర్గ శేఖర్, డాక్టర్ రాజు, సత్య, ఉమామహేశ్వర్, నాగేందర్, బిక్షపతి, నరేందర్, సుమన్, మురళీకృష్ణ, జగదీష్, మహేందర్ రెడ్డి తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేస్తాం

• జెఎంసి కమిషనర్ ఎన్. వసంత




జవహర్‌నగర్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్): కార్పొరేషన్ పరిధిలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత అన్నారు . సోమవారం జవహర్ నగర్ కార్పొరేషన్ లోని తాసిల్దార్ మీటింగ్ హాల్లో కమిషనర్ వసంత ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ సొంతింటి కల సహకారం కావాలని ప్రతి ఒక్కరికి ఉంటుందని ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తూ ఆదుకుంటుందని అన్నారు. జవహర్ నగర్ లోని 28 డివిజన్లోని ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వస్తాయని మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని అధికారులు వచ్చి సర్వే చేసి అర్హులని గుర్తిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నగేష్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు శ్రీకాంత్ యాదవ్, రాజు యాదవ్, వినయ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ప్లీనరీ సభకు తరలిన ఉద్యమకారులు



అల్వాల్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) తెలంగాణ ఉద్యమ కారుల ప్లీనరీ సభకు బయల్దేరిన అల్వాల్ ప్రాంత ఉద్యమకారులు అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సంఘీభావం తెలిపి జయశంకర్ సార్ కు పూ ల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ ఉద్యమకారులకు ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలను సత్వరమే పరిష్కరించి మాటను నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి కోరారు. కార్యక్రమంలో శోభన్ బాబు, డోలి సుధీర్ ,చారి, తదితరులు పాల్గొన్నారు

# బస్తీ దావఖానను ఆకస్మికంగా తనిఖీ చేసిన కార్పొరేటర్



నాచారం ఏప్రిల్ 21( నినాదం న్యూస్): నాచారం ఎర్రగుంట సిడిఎస్ భవనంలోని బస్తీ దవఖానాను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆకస్మిక తనిఖీ చేయడమైనది. ఈ సందర్భంగా కార్పొరేటర్ అక్కడే ఉన్న పేషంట్లతో మాట్లాడి బస్తీ దవఖాన సేవల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. గత కొద్ది రోజులుగా డాక్టర్లు రావడంలేదని కేవలం స్టాఫ్ నర్స్ మాత్రమే ఉంటుంది అని తెలియడంతో ఇదే విషయమై ఉప్పల్ హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ బోగా తో మాట్లాడడం జరిగింది. తొందరలోనే డాక్టర్ ను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, నాయకులు మేకల ముత్యంరెడ్డి, టేకులపల్లి రామచందర్, మంగోల్ శివకుమార్, యాదగిరి, మల్లికార్జున గౌడ్, యూసుఫ్, ఈశ్వర్, శ్రీనివాస్, నరసింహ, భాను, బాలరాజు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు భూభారతితో మోక్షం

- కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ
- 30 రోజుల్లో మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం




**కరీంనగర్, ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** ధరణి కారణంగా ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం గంగాధర మండల కేంద్రంలోని స్థానిక ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పు చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. రైతుల పాలిట శాపంగా మారిన ధరణిని తొలగిస్తామని ఎన్నికలకు ముందు తమ పార్టీ మాట ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఎంతోమంది మేధావులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికారులతో చర్చించి మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. వారి సూచనలు, సలహాలు మేరకు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ధరణిలోని పొరపాట్లను సవరించేందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికీ అవకాశం లేదని చెప్పారు. దీనివల్ల తాసిల్దార్ స్థాయిలో పరిష్కారమయ్యే చిన్న సమస్యలు కూడా వేల సంఖ్యలో పేరుకుపోయాయని అన్నారు. తాను విధుల్లో చేరేటప్పుడు 11 వేల భూ సమస్యల దరఖాస్తులు పెండింగ్ లో ఉండేవని అన్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా తహసిల్దారు, ఆర్డీవోలు పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. ఆరు నెలల క్రితం ప్రభుత్వం అధికారాలను వికేంద్రీకరించడం వల్ల ప్రస్తుతం 2300 దరఖాస్తులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని, వీటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ మహేశ్వర్, తహసిల్దార్ అనుపమ, ఎంపీడీవో రాము పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**కరీంనగర్, ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కార్మిక సంక్షేమమును పూర్తిగా విస్మరించిందని భారతీయ మజ్దూర్ సంఘ్ (తెలంగాణ కన్స్ట్రక్షన్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.మోహన్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ లో జరిగిన బి ఎం ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కార్మిక శాఖకు మంత్రి లేడని ఎద్దేవా చేశారు.కార్మిక శాఖ అధికారులు ఇష్టారాజ్యమైందని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులకు చెందవలసిన నిధులను పక్కదారి పట్టించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్మికులకు కొత్త రూల్స్ పెట్టి లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ విషయంలో కార్మిక శాఖ అధికారులు తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. సంవత్సరం కాలంగా బోర్డు నుండి అందాల్సిన పథకాల రూపాయలు అందట్లేదని వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. 15 సంవత్సరాల నుండి కార్మికులకు కనీస వేతనం పెంపుకు నోచుకోవట్లేదని, ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ కార్మికుల కడుపు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రఅధ్యక్షులు సత్యనారాయణ, బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, ప్రదీప్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కరీంనగర్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు పసుల శ్రావణ్,తోర్తి శ్రీనివాస్,మోగిలిపాలెం తిరుపతి,సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మైనారిటీ చైర్మన్, కార్యవర్గాన్ని నియమించాలి

### మైనారిటీ చైర్మన్ మహమ్మద్ తాజొద్దీన్



**కరీంనగర్, ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** గాంధీ భవన్ హైదరాబాద్ లో తెలంగాణ కొత్త మైనారిటీ ఇంచార్జ్ కర్ణాటక రాష్ట్రానికి చెందిన షకీల్ నవాజ్ ని శాలువాతో సన్మానం చేయడం జరిగింది అనంతరం 33 జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్, స్టేట్ బాడీ కమిటీ సభ్యులతో మీటింగ్ నిర్వహించడం జరిగింది మీటింగ్లో కరీంనగర్ జిల్లా మైనారిటీ చైర్మన్ మహమ్మద్ తాజొద్దీన్ మాట్లాడుతూ,రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ గత 17 నెలల నుండి ఖాళీగా ఉన్నది భర్తీ చేయాలని మున్సిపల్ మైనారిటీలకు త్వరగా నామినేటెడ్ పోస్టులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా చైర్మన్ ఎస్ కె అక్బర్ అలీ జగిత్యాల చైర్మన్ మస్సూర్ సిరిసిల్ల చైర్మన్ సాహెబ్, 33 జిల్లా ల చైర్మన్లు, స్టేట్ బాడీ మెంబర్స్ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయండి

### కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, ఏప్రిల్21(నినాదం న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంతో కలిసి పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న అవ్వదుర్తి కళ్యాణి, అవదుర్తి కళ, కనుకుంట్ల మహితతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని అన్నారు. 100 శాతం ఇండ్లు స్లాబ్ లెవెల్ కి చేరేలా లబ్ధిదారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. రెండవ దఫా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలెక్టర్ను కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనుపమ, ఎంపిడిఓ రాము, ఇతర అధికారులు ఉన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన,గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. తేమ యంత్రం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం నిర్దిష్ట తేమ శాతానికి చేరుకోగానే కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు పూర్తయిన రైతులకు చెల్లింపులు జరిగేలా ఆన్లైన్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.గంగాధర మండలం గర్షకుర్తిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తపోటు, షుగర్ వ్యాధి ఉన్న వారికి ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. వారికి అవసరమైన మందులు ప్రతినెలా అందజేయాలని తెలిపారు. అతి తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి పోషకాహార పునరావాస కేంద్రానికి పంపించాలని ఆదేశించారు. గర్షకుర్తి గ్రామంలోని మహిళలందరికీ ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద ఉచిత ఆరోగ్య పరీక్షలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, డిపిఓ స్వామి పిహెచ్సి వైద్యులు రాణి, స్వాతి పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ కమిటీ ఎన్నిక వాయిదా



**జమ్మికుంట, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** జమ్మికుంట అయ్యప్ప ఆలయ కార్యదర్శి జయేందర్ తనకు తానే అధ్యక్షుడిగా ప్రకటించుకోవడం తో పాటు భక్తులను గురు స్వాములను ఒక కమ్యూనిటి కి చెందిన వారిని అసభ్య పదజాలంతో దూషించినట్లు ఆరోపణలు రావడంతో సోమవారం ఆలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జమ్మికుంట పట్టణంలోని పలువురు వ్యాపారస్తులు, అయ్యప్ప భక్తులు,గురుస్వాములు పెద్ద సంఖ్యలో హాజరై అందరూ తనకు తాను అధ్యక్షునిగా ప్రకటించుకున్న కార్యదర్శి జయేందర్ వైఖరిని నిలదీశారు. అయ్యప్ప ఆలయానికి లక్షల రూపాయలు విరాళం ఇచ్చిన స్థలదాతలకు తెలియకుండా నీకు నీవు ఎలా అధ్యక్షుడిగా ప్రకటించుకుంటావని ప్రశ్నించారు.గత 30 సంవత్సరాల క్రితం జమ్మికుంట పట్టణంలోని వ్యాపారుల ప్రజల అయ్యప్ప భక్తుల అందరి సహకారంతో నిర్మించిన గుడికి ఎలా నియంతగా వ్యవహరిస్తావని నిలదీశారు.తిరిగి నూతనంగా కమిటీని ఎన్నుకోవాలని డిమాండ్ చేశారు.సమావేశంలో జయంధర్ వర్గం ఒకవేపు స్థల దాతలు,భక్తులు గురుస్వాములు మరోవైపు మాటల యుద్ధం కొనసాగించారు. ఒక కమ్యూనిటిని తాను ఉద్దేశపూర్వకంగా దూషించలేదని జయేంధర్ తెలిపారు.దీంతో అయ్యప్ప ఆలయ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని సమావేశంలో పాల్గొన్న వారు డిమాండ్ చేశారు. దీంతో గందరగోళం మధ్య సమావేశాన్ని మధ్యవర్తులు వచ్చేనెల పదకొండవ తేదికి వాయిదా వేసారు

## రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



**జమ్మికుంట, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) :** వీణవంక మండలం చల్లూరు ఐలాబాద్ గ్రామాల మధ్య సోమవారం ఉదయం 6:30 గంటల ప్రాంతంలో కరీంనగర్ వైపు వెళ్తున్న ఆటో ఎపి 15 టీ సి 5802 గల ఆటోను కరీంనగర్ నుండి వీణవంక వైపు వస్తున్న ఫ్యాషన్ ప్రో బండి అజాగ్రత్తగా నడిపి అతివేగంగా ఆటోను ఢీకొట్టగా ఆటో నడుపుతున్న డ్రైవర్ కర్నాల నాగరాజు ప్రమాద స్థలంలోనే మృతి చెందినట్లు వీణవంక ఎస్సై తోట తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ నుండి వీణవంక వైపు వస్తున్న మర్రి రమేష్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ఆటో ఢీ కొట్టడంతో ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. మృతుడి భార్య దేవలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.

## స్కూల్ ట్వినింగ్ ప్రోగ్రాం ఒక వినూత్న కార్యక్రమం

### మండల విద్యాధికారి మంతెన హేమలత




**జమ్మికుంట, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** అన్ని పాఠశాలలు ఒకచోట చేరి వారి పాఠశాలలో చేపడుతున్న వినూత్న కార్యక్రమాల గురించి పరస్పరం పంచుకోవడం ద్వారా అన్ని పాఠశాలలో మంచి విద్యా బోధన జరుగుతుందని మండల విద్యాధికారి మంతెన హేమలత అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల ఆవరణంలో స్కూల్ మండలంలోని ఐదు ప్రాథమికోన్నత పాఠశాలల స్కూల్ ట్వినింగ్ ప్రోగ్రాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో జమ్మికుంట మండలంలోని యుపిఎస్ మాచనపల్లి, ధర్మారం, శాయంపేట, సైదాబాద్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.పాఠశాలల మధ్య ఇలాంటి స్కూల్ ట్విన్నింగ్ ప్రోగ్రాం ఒక చక్కటి వినూత్న కార్యక్రమం అని అన్నారు .విద్యార్థులు అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు ,ఉపన్యాసాలు, ఏకపాత్రాభినయాలు, పాటల పోటీలు , ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్, లింగయ్య ,సుచరిత తిరుపతి సిఆర్పిలు సురేష్, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పోప్ మృతి క్రైస్తవ్యానికి తీరనిలోటు



**ఆళ్లపల్లి ఏప్రిల్ 21 నినాదం న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సమాజానికి రోమన్ కతోలిక కమిషన్ వాటికన్ సిటీ పోప్ పరిశుద్ధ ఫ్రాన్సిస్ ఆధ్యాత్మిక దైవ గురువు మరణం యావత్ ప్రపంచ క్రైస్తవ భక్తులకు తీరనిలోటని ఆళ్లపల్లి మండల ఆర్సిఎం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు, డిఎస్ఎస్ సిస్టర్స్ మేరి శాంతాల్, దామరిస్, మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్సిఎం మేత్రాణులు మోస్ట్ రెవరెండ్, బిషప్ తండ్రి సగిలి ప్రకాష్ ఆదేశాల మేరకు వారు మాట్లాడుతూ, ప్రేమ, కరుణ, జాలి, సహనం, ఓర్పు, దయగుణం, సేవా తత్వంతో మంచి మార్గాలను బోధిస్తూ, పేదల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, శాంతి స్థాపన, అంతర్ధార్మిక సామరస్యం కోసం జగద్గు రువులు పరిశుద్ధ పోప్ ఫ్రాన్సిస్ చేసిన కృషి అసాధారణమని, ఆయన బోధనలు స్ఫూర్తిదా యకమన్నారు. ప్రపంచంలోనే అతి సామాన్య కుటుంబంలో జన్మించి, జగద్గురువు పోప్ స్థాయికి ఎదిగిన పరిశుద్ధ ఫ్రాన్సిస్ తన నిరాడంబర విధానంతో, ప్రజలకు చేరువై, వాటికన్ సిటీని, పోప్ స్థానాన్ని సామాన్యులకు మరింత సన్నిహితం చేసిన మహోన్నత శక్తిగా వ్యక్తిగా గురువర్యులుగా ప్రపంచ పరిశుద్ధ పోప్ ఫ్రాన్సిస్ ఆధ్యాత్మిక గురువుగా దేశ చరిత్రలో నిలిచిపోయారన్నారని కొనియాడారు. దేశంలో అణగారిన వర్గాలకు గొంతుకగా నిలిచిన పోప్ పరిశుద్ధ ఫ్రాన్సిస్ బోధనలు, సామాజిక సేవలు రాబోయే ముందు తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలోని క్రైస్తవ సమాజానికి మనోధైర్యాన్ని కలిగించాలని ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి మండలాల క్రైస్తవ భక్తులు లార్డ్ జీసస్ భగవంతునికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నామన్నారు. పరిశుద్ధ పోప్ ఫ్రాన్సిస్ ఆధ్యాత్మిక తండ్రి ఆత్మకు శాంతి, చేకూరాలని, నిరాడంబర జీవితాన్ని ప్రజలు ఆదర్శంగా తీసుకొని, పోప్ పరిశుద్ధ ఫ్రాన్సిస్ చూపించిన సేవ మార్గాన్ని క్రైస్తవ సమాజం అనుసరించాలని ఈ సందర్భంగా కోరారు.

## కుషాయిగూడ జిమ్‌లను పోలీస్ ఆకస్మిక తనిఖీ



**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్21,(నినాదం న్యూస్):** కుషాయిగూడ స్టేషన్ పరిధిలో ఉన్న జిమ్‌ల పై స్టెరాయిడ్స్, డ్రగ్స్ గురించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అదనపు డిప్యూటీ కమిషనర్ డి వెంకటరమణ, ఏసీపీ ఎం మహేష్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి కుషాయిగూడ ఆధ్వర్యంలో ఎస్సైలు సిబ్బంది లు కలసి వివిధ బృందాలుగా విడిపోయి ఒకేసారిగా జిమ్ ల పైన థనికి చేశారు. ఈ సందర్భంగా యువతకు మాదకద్రవ్యాల వినియోగం వాటి దుష్ప్ర ప్రభావల గురించి అధికారులు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎటువంటి స్టెరాయిడ్స్ డ్రగ్స్ తీసుకోవద్దు అని మాదకద్రవ్యాల వినియోగం పట్ల యువత సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## అక్రమ ఇసుక రవాణా పై రెవెన్యూ శాఖ ఉక్కుపాదం

- అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు
- తహసిల్దార్ రమేష్ బాబు
- మానేరులో ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**జమ్మికుంట, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) :** మండలంలోని మానేరు పరివాహక ప్రాంతం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై జమ్మికుంట తహసిల్దార్ ఉక్కు పాదం మోపారు. సోమవారం జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామ సమీపంలో గల మానేరులో అక్రమంగా ఇసుక తరలించడానికి సిద్ధంగా ఉన్న నాలుగు ట్రాక్టర్లను తహసిల్దార్ రమేష్ బాబు తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ, మానేరు పరివాహక ప్రాంతం నుండి అనుమతులు లేకుండా కొంతమంది ఇష్టారాజ్యంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని తమకు ఫిర్యాదు చేయడంతో సోమవారం ఆకస్మిక తనిఖీలు చేయగా నాలుగు టాక్టర్లు పట్టుబడ్డాయని ఆయన పేర్కొన్నారు. ఇకపై ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తామని అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హిందువుల ఎలాంటి పైరవీలకు తావు లేదని ఎమ్మార్వో హెచ్చరించారు. మానేరు బ్రిడ్జి వద్ద అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్లు ఇసుకను తోడేస్తున్నారని కార్యాలయానికి ఫిర్యాదులు వచ్చాయని అక్రమ ఇసుక రవాణా వల్ల రైల్వే బ్రిడ్జికి ప్రమాదం పొంచి ఉంటుందని అనుమతులు లేకుండా ఇసుక తరలించడం నేరమని ఆయన తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే తమకు సమాచారం అందించాలని సమాచారంఅందించిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని ఎమ్మార్వో తెలిపారు.

## మంత్రి పొన్నం పెళ్ళిరోజు వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నేతలు



**కరీంనగర్, ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 25వ పెళ్లి రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండి రాజకీయ జీవితం ప్రారంభించిన పొన్నం ప్రభాకర్ నేడు రాష్ట్ర మంత్రిగా ఎదగడం వెనుక వారి సతీమణి శ్రీమతి మంజుల ప్రోత్సాహం ఎంతో ఉందని, మూడు ముళ్ళ బంధంతో ఒక్కటై ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ఎంతో అన్యోన్యంగా జీవిస్తున్న వారిరువురు దంపతులు కలకాలం ఆరోగ్యంగా కుటుంబ సమేతంగా ఆనందంగా ఉండాలని ఆదర్శదంపతులుగా అభినందనలు అందుకోవాలని వారికి ఆ దేవుడు అష్ట ఐశ్వర్యాలు అందజేయాలని కోరుకుంటున్నట్లు తెలిపినారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పురం రాజేశం, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, నాయకులు లింగంపల్లి బాబు, నూనె గోపాల్ రెడ్డి, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, దొంతి గోపి, వీర దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.


## 4 కోట్ల 58 లక్షల రూపాయలతో నూతన రహదారులు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు జంక్షన్, వెలిమల నుండి వెలిమల తాండ, పాటి గ్రామ పరిధిలో 4 కోట్ల 58 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మున్సిపల్ పాలకవర్గం ప్రతిపాదించిన పనులకు సైతం ఆర్థిక శాఖ ద్వారా అనుమతులు మంజూరు చేయించి త్వరగా పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. హెచ్ఎండిఏ పరిధిలోని చెరువులను సైతం ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి పనులను పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోమిరెడ్డి, మాజీ సర్పంచులు లక్ష్మణ్, స్వామి గౌడ్, రాములు యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, హెచ్ఎండిఏ డిఈ రామకృష్ణ, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, సుచరిత కొమరయ్య, శ్రీశైలం, చిట్టి ఉమేష్, బాబ్జి, శ్రీకాంత్, నర్సింలు, నాగరాజు, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, దేవేందర్ యాదవ్, వెంకటరామిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జంగా రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ




**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్21,(నినాదం న్యూస్):** రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు సిబ్బంది పని తీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు సోమవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలిం చడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పని తీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉం డాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసు కున్నారు. మహిళాభద్రతకుఅధికప్రాధాన్యంఇవ్వాలని సూచించారు.

## సొంత ఊరుపై ప్రేమతో ఎన్నారై దాతృత్వం



**కోదాడ /అనంతగిరి ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** అమెరికాలో ఉంటూ గొప్ప వ్యాపారాలు చేస్తున్నా ఆ వ్యక్తికి సొంతూరిపై ప్రేమ ఏమాత్రం తగ్గలేదు. సొంతూరుకు ఏదైనా చేయాలన్న తపన అతన్ని గొప్ప కార్యానికి పురికొల్పింది. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన బెల్లంకొండ రవి అమెరికాలో బిజినెస్ చేస్తున్నారు. కొన్నేండ్లుగా అక్కడే స్థిరనివాసం ఏర్పర్చుకున్న ఆయన, సొంతూరికి ఏదైనా చేయాలని తలంచి వెయ్యి ఏండ్లకు పైగా చరిత్ర కలిగిన పురాతన స్వయంభు హనుమంతుని ఆలయ నిర్మా ణానికి ముందుకు వచ్చాడు. సోమవారం ఆలయ నిర్మాణ పనులకుభూమిపూజ ప్రారంభించారు.

ఎన్నారై బెల్లంకొండ రవి ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాల నిర్వహించి ఎంతోమంది పేద కుటుంబాలకు అండగా నిలబడుతున్నారని అనేక దేవాలయ నిర్మాణాలకు విగ్రహ ప్రతిష్టలకు లక్ష రూపాయలు అందిస్తున్నందుకు గ్రామస్తులు కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి గ్రామ అభివృద్ధితో పాటు పేద వర్గాలకు సహాయ సహకారాలు అందించాలని సందర్భంగా గ్రామస్తుల కాంక్షించారు.

## నాగారం మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

### లంచం తీసుకుంటూ పట్టుబడ్డ డిఈ రఘు




**కీసర ప్రతినిధి, ఏప్రిల్ 21, (నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగా రం మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు జరిగాయి.

దీని లో భాగంగా లంచం తీసు కుంటూ నాగారం మున్సి పల్ డిఈ రఘు, వర్క్ ఇన్స్పెక్టర్లు రాకేష్, సురేష్ పట్టుబడ్డారు.

## చుండ్రు తగ్గాలన్నా..
# జుట్టు పెరగాలన్నా..
### టమాటాలను ఇలా వాడితే మ్యాజిక్ చూస్తారు..!





టమాటా రసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. జుట్టు పెరుగుదలకు అత్యవసరమైన ప్రోటీన్ కొలాజెన్ ను అందిస్తుంది. టమాటాలో లైకోపీన్ ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని అడ్డుకుంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తుంది. అలాగే టమాటాలో విటమిన్ ఏ అధికంగా ఉంటుంది. ఇది సెబమ్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది ఆరోగ్యకరంగా జుట్టు పెరిగేలా చేస్తుంది. అలాగే టమాటా లో ఉండే బయోటిన్, జింక్ వంటివి జుట్టు బలాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి జుట్టు పలుచబడకుండా తిరిగి పెరిగేలా చేస్తాయి. టమాటాల్లో సహజమైన ఆమ్లాలు ఉంటాయి. ఇవి మాడు పీహెచ్ బ్యాలెన్స్ నిర్వహించడానికి ఉపయోగపడతాయి.

చుండ్రును తగ్గించి జుట్టు తిరిగి పెరగడా నికి మేలు చేస్తాయి టమాటా ఉపయోగిం చడం వల్ల... ఇందులో విటమిన్ సి హెయిర్ ఫొలికల్స్ బలంగా మారుస్తాయి. అంతేకాదు టమాటాలు యాంటీ ఆక్సి డెంట్లు ఉంటాయి. ఫ్రీర్యాడికల్ డ్యామేజ్ కాకుండా కాపాడుతాయి. టమాటా పీహెచ్ స్థాయిలను అదుపులో ఉంచు తాయి. ఆక్సిడేటివ్స్ ట్రెస్ నుంచి కాపా డుతుంది. చుండ్రును తక్షణమే తగ్గిం చేస్తుంది. టమాటాను కలబందతో కూడా కలిపి జుట్టు అంతటికీ అప్లై చేయొచ్చు.

ఇలా చేయడం వల్ల చుండ్రు తగ్గిపోతుం ది. ఇందుకోసం రెండు స్పూన్ల టమాటా రసాన్ని తీసుకోండి. దీనిలో ఒక టేబుల్ స్పూన్ అలోవెరా జెల్ కలపండి. ఇది పేస్ట్ లాగా అవుతుంది. ఈ మెత్తని పేస్ట్‌ను జుట్టుకు బాగా పట్టించాలి.. 45 నిమిషాల పాటు అలా వదిలేయండి. ఆ తర్వాత తలస్నానం చేసి శుభ్రం చేసుకోండి. కలబంద నెత్తి మీద ఉన్న చర్మాన్ని శుభ్రం చేసి ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది. జుట్టు తిరిగి పెరగడాన్ని ప్రోత్సహిస్తుంది. టమాటా ఆలివ్ ఆయిల్ తో కూడా మాస్క్ వేసుకోవచ్చు. ఇందుకోసం టమాటాలను

చిన్న ముక్కలుగా కోసి మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. వాటిని ఒక క్లాత్ లో వేసి పిండితే రసం బయటికి వస్తుంది. ఈ రసాన్ని ఒక చిన్న గిన్నెలోకి తీసుకోవాలి. మీరు కావాలంటే ఈ రసాన్ని నేరుగా మీ జుట్టుకు పట్టించుకోవచ్చు. వేళ్ళతో వృత్తాకారంలో స్మూత్‌గా మసాజ్ చేసుకోవాలి. అరగంట పాటు అలా వదిలేసి గోరు వెచ్చని నీటితో... తేలికపాటి షాంపుతో జుట్టు వాష్ చేసుకోవాలి. వారానికి రెండుసార్లు ఇలా చేస్తే మార్పును మీరే గమనిస్తారు.

## చల్లచల్లగా.. పోషకాలు ఫుల్లుగా
# వేసవి స్పెషల్ తాటిముంజలు

**వేసవి భగభగమండే ఎండతోపాటు అనేక ప్రత్యేక రుచులను మోసుకొస్తుంది. ఇందులో ప్రధానంగా మామిడి పండ్లు, తాటి ముంజలు మొదటి వరుసలో ఉంటాయి. కేవలం వేసవిలో లభించే ఈ తాటి ముంజలను చిన్నవారినుంచి పెద్దవారి వరకు ఇష్టంగా తింటారు.**

**- జమ్మికుంట, (నినాదం న్యూస్)**



వేసవికాలం మొదలు కాగానే మండలంలోని తనుగుల గ్రామానికి గౌడ కుటుంబం జమ్మికుంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద తాటి ముంజలను విక్రయిస్తారు. మండలంలోని నగరం, నాగారం, వావిలాల, తనుగుల, నాగం పేట, బిజిగిరి షరీఫ్, కోరపల్లి, వెంకటేశ్వర పల్లి, విలాసాగర్, శాయంపేట, ధర్మారం, మడిపల్లి, మాచనపల్లి, జగ్గయ్యపల్లి, పెద్దంపల్లి, విలాసాగర్ ఆబాది



తింటారు. కానీ ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలుంటాయి. కాబట్టి తాటి ముంజల్నీ పొట్టు తీయకుండా తింటేనే మంచిది. వీటిలో మొత్తంలో క్యాలరీలు, ఎక్కువ మొత్తంలో శరీరానికి



కావాల్సిన శక్తి ఉంటాయి. కాబట్టి వేసవిలో చలువ కోసం తాటి ముంజల్ని తినడం చాలా అవసరం. ఎండాకాలంలో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటేందుకు నీటి శాతం అధికంగా ఉన్న ముంజలు తింటే ఆరోగ్యాన్ని కాపాడుకో వచ్చు. వేసవిలో శరీరానికి కావాల్సిన మినరల్స్, చక్కెరలను ఇవి సమతుల్యం చేస్తాయి.

గర్భధారణ సమయంలో కొంతమందికి ఏది తిన్నా జీర్ణం కాకపోవడం లాంటి సమస్య ఎదురవుతుంది. అలాంటి వారు

ముంజల్ని తినాలి. ఫలితంగా జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. అంతేకాకుండా. ఈ సమ యంలో ఎదురయ్యే మలబద్ధకం, ఎసిడిటీ లాంటి ఆరోగ్య సమస్యల్ని సైతం దూరం చేస్తాయి. తాటి ముంజల్లో శరీరానికి కావాల్సిన ఎ, బి, సి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం.. వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటిలో అధిక మొత్తంలో నీరు ఉండటం వల్ల శరీర బరువును తగ్గించడంలో ఇవి ఎంతగానో తోడ్పడతాయి.

జమ్మికుంట, కేశవపురం మొదలగు గ్రామాల్లో తాటి చెట్లు ఎక్కువగా ఉన్నాయి. సుమారు 1200 మంది గౌడకార్మికులు మండలంలో ప్రతిరోజు ఈ తాటి చెట్లను ఎక్కి కల్లు గీసి తమ జీవనోపాధి పొందుతుం టారు. వేసవికాలం ప్రారంభం లోనే తాటి ముంజలు అమ్ముతుంటారు.

**ఉపయోగాలెన్నో....**

తాటి ముంజల్ని ఆంగ్లంలో పాల్ మై రా ఫామ్, ఐస్ ఆపిల్ అంటారు. శరీరానికి కలిగించే చలువ వల్ల దీన్ని 'ఐస్ యాపిల్' అని కూడా పిలుస్తారు. చాలామంది ముంజల పైన పొట్టులాగా ఉండే పైపొర తీసేసి



### శరీరానికి శ్రేయస్సు ..
**డాక్టర్ ఉడుగుల సురేష్ సంజీవని హాస్పిటల్.**




ప్రతి సంవత్సరము వేసవి కాలంలో తాటి చెట్లనుండి ప్రకృతిపరంగా సాంప్రదాయపరంగా వస్తున్నటువంటి ముంజకాయలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. ఇందులో సూక్ష్మ పోషకాలు ఉంటాయి. వడ దెబ్బకు గురైన వారికి ఎంతో మేలు చేస్తుంది. శరీరానికి మంచి శ్రేయస్సును అందిస్తాయి.

## డయాబెటిస్
# రోగులకు అలర్ట్..

**దాహం ఎక్కువగా ఉండటం వల్ల కొంతమంది షర్బత్, చెరకు రసం, శీతల పానీయాలు కూడా తాగు తారు. ఈ విషయాలు మధుమేహ రోగుల సమస్యలను పెంచుతాయి. వేసవిలో మధుమేహ రోగులు ఏమి తినకూడదు..? నిపుణులు ఏం చెబుతున్నారు..?**

వేసవిలో శీతల పానీయాలు, చెరకు రసం వంటి తీపి పానీయాలు చక్కెర స్థాయిని వేగంగా పెంచు తాయని ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ సుభాష్ గిరి వివరించారు. ఈ సీజన్‌లో, వీటికి బదులుగా, డయాబెటిక్ రోగులు నిమ్మకాయ నీరు, కొబ్బరి నీరు లేదా చక్కెర లేకుండా హెర్బల్ టీ తాగాలి. డయాబెటిస్ ఉన్న రోగులు ప్యాక్ చేసిన



ఆహారాన్ని తినకూడదు.. ఎందుకంటే వాటిలో చక్కెర, ఉప్పు అధికంగా ఉంటాయి.. ఇది చక్కెర స్థాయిని పెంచుతుంది. వీటికి బదులుగా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు తినాలి.

మద్యం సేవించవద్దు..

వేసవి కాలంలో కొంతమంది బీరు తాగడానికి ఇష్టపడతారు.. అయితే.. చక్కెర స్థాయి ఎక్కువగా ఉన్నవారు ఏ రూపంలోనూ మద్యం తీసుకోకూ డదనిడాక్టర్ సుభాష్ అంటున్నారు. ఆల్కహాల్ రక్తంలో చక్కెరస్థాయిని ప్రభావితం చేస్తుంది. ఇది మధుమేహ రోగులకు హానికరం కావచ్చు. ఈవ్య క్తులు మద్యం వినియోగాన్ని తగ్గించుకోవా లని లేదా పూర్తిగా మానేయాలని సూచిం చారు.

కెఫిన్ తీసుకోవద్దు..

కొంతమంది వేసవిలో కూడా టీ, కాఫీలను ఇష్టం గా తాగుతారు. మధుమేహ రోగులు వీటిని తిన కూడదని సలహా ఇస్తారు. కెఫిన్ అధికంగా తీసు కోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ప్రభావితం అవుతాయి. ఇలాంటి సందర్భంలో కెఫిన్ తీసుకో వడం తగ్గించండి. మీ ఆహారంలో హెర్బల్ టీలేదా కెఫిన్ లేని కాఫీని చేర్చుకోండి. వేసవిలో, డయా బెటిక్ రోగులు తమ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని.. వారి రక్తంలో చక్కెర స్థాయిని ప్ర భావితం చేసే వాటికి దూరంగా ఉండాలని డాక్టర్‌గిరి చెప్పారు. సమతుల్య, పోషకమైన ఆహా రం తీసుకోవడం వల్ల మధుమేహాన్ని నియంత్రిం చవచ్చని..

# ఆ రూ.500 నోట్లతో జాగ్రత్త..:
## హోంశాఖ హెచ్చరికలు



అత్యాధునిక టెక్నాలజీ వాడి తయారుచేసిన రూ.500 దొంగనోట్లు చెలామణిలోకి వచ్చినట్లు కేంద్ర హోంశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు వీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఈ సమాచారాన్ని డీఆర్ఐ, ఎఫ్ఐయూ, సీబీఐ, ఎన్ఐఏ, సెబీతో కూడా పంచుకొంది. ఆ దొంగనోట్ల ప్రింటింగ్, నాణ్యత చాలావరకు అసలు నోట్లులాగే ఉన్నట్లు వెల్లడించింది. వాటిని గుర్తించడం కూడా చాలా క్లిష్టంగా మారిందని వెల్లడించింది. కాకపోతే ఈ నోట్లలో ఒక చిన్న స్పెల్లింగ్ తప్పు ఉందని.. దీనిని గుర్తించడంలో అదే కీలకమని పేర్కొంది. RBI అనే దానిలో RESERVE పదంలో E బదులు A పడినట్లు వెల్లడించింది. ఈ చిన్న తప్పును గుర్తించాలంటే ఆ నోటును క్షుణ్ణంగా పరీక్షించాల్సి ఉంటుంది. ఇలాంటి నకిలీ నోట్లు అత్యంత ప్రమాదకరమని వెల్లడించింది. వీటి విషయంలో ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, ఏజెన్సీలను అప్రమత్తంగా ఉంచినట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఇవి మార్కెట్లో ఉన్నాయని హెచ్చరించారు. మార్కెట్లో మొత్తం ఎన్ని ఉన్నాయో గుర్తించడం కష్టమని ఉగ్ర ఫైనాన్స్‌పై దర్యాప్తు చేస్తున్న ఓ అధికారి చెప్పారు. ప్రజలు, వ్యాపార సంస్థలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

# ఇక నెల నెలా నిరుద్యోగ డేటా..
# మే 15 నుంచి వెల్లడి



**ముంబయి:** దేశంలో నిరుద్యోగ సమస్యను అద్దం పట్టే కీలక గణాంకాలు ఇకపై నెల నెలా విడుదల కానున్నాయి. ప్రస్తుతం ప్రతి త్రైమాసికానికోసారి ఈ గణాంకాలను కేంద్రం విడుదల చేస్తుండగా.. వచ్చే నెల నుంచి నెలవారీ గణాంకాలను విడుదల చేయనున్నట్లు కేంద్రం వెల్లడించింది. మే 15 నుంచి దీనికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి నెల గణాంకాలను ఆ రోజు విడుదల చేయనున్నట్లు కేంద్ర గణాంక, కార్యక్రమాల అమలు మంత్రిత్వశాఖకు చెందిన అధికారి మీడియాకు వెల్లడించారు. ఆపై ప్రతి నెలా గణాంకాలను విడుదల చేయనున్నట్లు చెప్పారు.

అభివృద్ధి చెందిన దేశాల్లో నెల నెలా నిరుద్యోగానికి సంబంధించిన గణాంకాలను అక్కడి ప్రభుత్వం అధికారికంగా వెలువరిస్తుంటుంది. భారత్‌లో మాత్రం మూడు నెలలకోసారి మాత్రమే ఈ గణాంకాలను ప్రభుత్వం విడుదల చేస్తుంటుంది. అది కూడా అర్బన్ ప్రాంతాల్లోని నిరుద్యోగ గణాంకాలు మాత్రమే విడుదలవుతుంటాయి. ఏడాదికోసారి మాత్రమే అర్బన్, రూరల్ నిరుద్యోగిత లెక్కలు వెలువడుతుంటాయి. ఇకపై మాత్రం ప్రతి నెలా ఈ గణాంకాలను కేంద్రం అధికారికంగా విడుదల చేయనుంది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ లెక్కలను సైతం ఇకపై త్రైమాసికోసారి వెలువరించనున్నారు.

## స్టాక్ మార్కెట్లో వరుసగా
# ఐదో రోజూ లాభాలే లాభాలు

**వారం ఆరంభంలోనూ భారత స్టాక్ మార్కెట్లలో బుల్ ర్యాలీ కొనసాగింది. దీంతో వరుసగా ఐదు సెషన్లలో భారత మార్కెట్ సూచీలు లాభాలతో ముగిసినట్లైంది. బీఎస్ఈ సెన్సెక్స్ 855.30 పాయింట్లు లేదా 1.09 శాతం పెరిగి 79,408.50 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ కూడా 273.90 పాయింట్లు లేదా 1.15 శాతం పెరిగి 24,125.55 వద్ద ముగిసింది. బ్యాంక్ నిఫ్టీ ఇవాళ్టి సెషన్లో కూడా భారీగా పెరిగింది. 1,014.30 పాయింట్లు లేదా 1.87 శాతం పెరిగి 55,304.50 దగ్గర స్థిరపడింది. మరోవైపు నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 వరుసగా 2.50 శాతం, 2.21 శాతం లాభాలతో ముగిశాయి.**

బీఎస్ఈ సెన్సెక్స్ వరుసగా ఐదు ట్రేడింగ్ సెషన్లలో 7.5 శాతం లేదా 5,562 పాయింట్లు లాభపడగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 ఇండెక్స్ 7.7 శాతం లేదా 1,726 పాయింట్లు పెరగడం విశేషం. బ్యాంకింగ్ రంగ షేర్లు, ఐటీ, ఆటో రంగాల్లో భారీ కొనుగోళ్లతో బెంచ్ మార్క్ ఇండియన్ ఈక్విటీ సూచీలు బుల్ ర్యాలీని కనబరిచాయి. టెక్ మహీంద్రా, ఇండస్ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు 4.91 శాతం వరకు లాభపడ్డాయి. ఇక, సెన్సెక్స్‌లోని 30 షేర్లలో 23 షేర్లు ఇవాళ లాభాల్లో ముగియడం మరో విశేషం.

సోమవారం 91 స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయిని తాకాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ, ఐషర్ మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ (ఇండిగో), కోటక్ మహీంద్రా బ్యాంక్ ఇంకా శ్రీ సిమెంట్ లాభాల్లో ముగిశాయి. దీనికి విరుద్ధంగా, సాయి సిల్క్స్ (కళామందిర్), పాపులర్ వెహికల్స్ అండ్ సర్వీసెస్, ఉమా ఎక్స్‌పోర్ట్స్ వంటి కొన్ని ప్రముఖ పేర్లతో సహా 48 స్టాక్‌లు 52 వారాల కనిష్ట స్థాయిలను తాకాయి.



ఇవాళ్టి మార్కెట్ల పెరుగుదల ఫిబ్రవరి 2021 తర్వాత అంతటి స్థాయిలో అత్యంత గణనీయమైన ఐదు రోజుల ర్యాలీని సూచిస్తుంది. ఇది బ్యాంక్ నిఫ్టీ లాభాలకు గణనీయంగా దోహదపడింది. ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకుల బలమైన Q4 ఆదాయాలతో బ్యాంక్ ఇండెక్స్ దాదాపు 1.87% పెరిగి 55,304కి చేరుకుంది. బ్యాంకింగ్, ఐటీ, ఆస్తి నిర్వహణ కంపెనీలు (అసెట్ మేనేజ్‌మెంట్ AMCలు) ఈ పెరుగుదలకు దోహదపడ్డ ప్రముఖ రంగాలలో ఉన్నాయి. స్థిరమైన త్రైమాసిక ఫలితాల తర్వాత HDFC AMC షేర్లు 5.73% పెరిగాయి. దేశంలోని పెట్టుబడిదారులలో ఆశావాదం పెరుగుతున్నందున మార్కెట్లు పుష్కలంగా ముందుకు సాగుతున్నాయన్నది నిఫుణులు చెబుతున్న మాట.

**నినాదం మార్కెట్**

## NTPCతో ఎవ్రెన్ విద్యుత్ ఒప్పందాన్ని

భారత్‌లో బ్రూక్‌ఫీల్డ్ ప్రారంభించిన ప్లాట్‌ఫాం ఎవ్రెన్, ఈ రోజు(సోమవారం) ప్రభుత్వ యాజమాన్యంలోని విద్యుత్ దిగ్గజం %చీూజ%తో డిస్పాచబుల్ పునరుత్పాదక ఇంధన సరఫరా కోసం 300 MW విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలిపింది. ఈ విద్యుత్ కొనుగోలు ఒప్పందం ..పవన, సౌర, బ్యాటరీ..పవర్ స్టోరేజ్‌తో సహా దాదాపు 1 GW పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తుందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. 300 మెగావాట్ల ఫర్మ్, డిస్పాచబుల్ పునరుత్పాదక శక్తి కోసం రూపొందించిన ఈ ప్లాంట్, విద్యుత్ డిమాండ్ ఉన్న సమయంలో ఎనర్జీ డిస్పాచ్ కోసం సౌర, పవన, బ్యాటరీ స్టోరేజ్‌ను సమర్థవంతంగా పంపిణీ చేస్తుంది. ఈ పునరుత్పాదక సరఫరా వల్ల విద్యుత్ పంపిణీ సంస్థలకు..ముఖ్యంగా గరిష్ఠ డిమాండ్ సమయాల్లో విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి సహాయపడుతుంది. ఎవ్రెన్, యాక్సిస్ ఎనర్జీతో జాయింట్ వెంచర్‌గా భారతదేశంలో బ్రూక్‌ఫీల్డ్ ప్రారంభించిన అభివృద్ధి వేదిక. ఇది భారతదేశం అంతటా సౌర, పవన ప్రాజెక్టులకు సంబంధించిన 7 GW లేట్, మిడ్-స్టేజ్ పైప్‌లైన్‌తో సహా 11 GW కంటే ఎక్కువ పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది.

# వామ్మో.. పుత్తడి రికార్డ్ బ్రేక్.. లక్షకు చేరిన బంగారం ధర

10గ్రాముల 24 క్యారట్స్ గోల్డ్.. లక్ష రూపాయలను టచ్ చేసింది. ఇవాళ రిటైల్ మార్కెట్లో గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో, లైవ్ మార్కెట్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. బంగారం భగ్గుమంటోంది.. ఎక్కడా తగ్గనంటోంది.. లక్ష మైలు రాయిని చేరుకుంది. ఉంది. ఇక బంగారం రేట్లు ఎడాపెడా పెరగడానికి ఒకే ఒక్క బాధ్యుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఒకవైపు సుంకాలతో బాదేస్తున్న ట్రంప్, మరోవైపు తమ దేశంలోని సెంట్రల్‌బ్యాంక్‌ను కూడా టెన్షన్ పెడుతున్నారు. దీంతో గోల్డ్ రేట్లు ఇంకా పెరిగేలా ఉన్నాయి. మిస్టర్ ట్రంప్ లేటెస్టుగా ఇస్తున్న షాకులేంటో చూద్దాం.

ఇక గోల్డ్ రేట్లు అడ్డగోలుగా పెరిగిపోవడంతో వినియోగదారులు విలవిల్లాడుతున్నారు. బంగారం-లకారం అంటూ గుండెలు బాదుకుంటున్నారు. ఆడపిల్ల పెళ్లి ఎలా చేయాలిరా దేవుడా అంటూ జనం వాపోతున్నారు. పెళ్లిళ్లలో ఇంక బంగారం కొనడం కలే అంటున్నారు మరికొందరు. గోల్డ్ గురించి



మర్చిపోండంటూ సలహా ఇస్తున్నారు.

బంగారం ధర దడ పుట్టిస్తోంది. బ్రేకులు లేకుండా పరుగులు పెడుతోంది. తాజాగా లైవ్ మార్కెట్‌లో 10గ్రాముల బంగారం ధర అక్షరాలా లక్ష రూపాయలకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో 3400డాలర్లకు చేరిన ఔన్స్ బంగారం ధర..

ప్రస్తుతం హైదరాబాద్ రిటైల్ మార్కెట్‌లో మాత్రం 99860రూపాయలకు చేరింది. కేవలం 140 రూపాయల తేడాతో హైదరాబాద్ రిటైల్ మార్కెట్ ఈ ధర నమోదవుతోంది. రేపు ఉదయం మార్కెట్‌లో బంగారం ధర లక్ష రూపాయలు దాటనుంది. ఇక వెండి ధర కూడా తగ్గేదిలే అన్నట్లు పరుగులు పెడుతోంది. కిలో వెండి ధర లక్షా 11 వేల రూపాయలకు చేరుకుంది.

అంతర్జాతీయ మార్కెట్‌ను ట్రంప్ భయం వదలడం లేదు. %ఖూ% ఫెడ్ చీఫ్ పావెల్‌ను తొలగిస్తానంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. ఫెడ్ స్వతంత్రతకు భంగం వాటిల్లవచ్చని ఇన్వెస్టర్ల ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. వడ్డీ రేట్లు తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. దీంతో యూఎస్ ఫెడ్ ట్రంప్ ప్రతిపాదనను తోసిపుచ్చింది. ట్రంప్ తీరుతో గోల్డ్‌పై పెట్టుబడికే ఇన్వెస్టర్ల మొగ్గు. బంగారం రేట్లు ఇంకా పెరిగే ఛాన్స్ ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## ఆల్ఫోర్స్‌లో యూకేజీ విద్యార్థులకు పట్టాలు

- విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి
- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



**సుల్తానాబాద్,ఏప్రిల్ 21(నినాదం న్యూస్):**
డిజిటల్ యుగంలో విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దితేనే వారు అనుకున్నది సాధి. స్తారని ఆ ల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేం దర్ రెడ్డి అన్నారు. స్థాని క ఆల్ఫోర్స్ పాఠశాలలో సోమవారం యూ కేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వ హించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లా డుతూ నిష్ణాతులైన అధ్యాపకులచే నిత్య శిక్షణ తో విద్యార్థులకు తర్ఫీదునిస్తున్నామని దీంతో గ్రా మీణ ప్రాంత విద్యార్థులు సైతం కార్పొరేట్ స్థాయి విద్యార్థులతో పోటీ పడుతున్నారని సంతోషం వ్య క్తం చేశారు. యూకేజీ విద్యార్థులు ఇంగ్లీష్ భాష పై పట్టు సాధిస్తూ ఎంతో అద్భుతంగా మాట్లాడుతు న్నారని అభినందించారు. అనంతరం విద్యార్థు లకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ప్రి న్సిపాల్ తో పాటు విద్యార్థిని విద్యార్థులు తల్లి దం డ్రులు పాల్గొన్నారు.

## పాఠశాల పై అభిమానం చాటుకున్న పూర్వ విద్యార్థులు



**ధర్మారం, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్)**
మండలంలోని నంది మేడారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 1994-95, బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఇటీవల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాలకు 12 కుర్చీలను అందజేశారని హెచ్ఎం కే.వసంత తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాలకు కుర్చీలను అందజేయడం అభినందనీయమని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ బి. రాజకుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల తో పాటు పూర్వ విద్యార్థులు ఆకారి రాజేశం, ఏంపల్లి శ్రీప్రవీణ్, తోకల వంశీ, పెంచికల లింగమూర్తి, ఆవునూరి తిరుపతి పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు రద్దు

### -మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్



**సుల్తానాబాద్, ఎప్రిల్ 21 (నినాదం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పిం చేందుకు రేపు ఏర్పాటు చేసిన రాజీవ్ యు వ వికాసం ఇంట ర్వ్యూలు అనివార్య కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మ మ్మద్ నియాజ్ తెలిపారు.


## హెూమియో వైద్య శిబిరం ద్వారా ఆయుష్ మందుల పంపిణీ



**ధర్మారం, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్) :**
మండల కేంద్రంలోని మండల పరిషత్ హైస్కూల్లో సోమవారం రోజున ఆయుష్ హెూమియో వైద్యాధికారి అరుణ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను రక్తహీనత గుర్తించి ఆయుష్మ మందులు పంపిణీ చేసినారు అలాగే యోగ పరీక్షకులు మంజుల, సుధాకర్లు విద్యార్థులకు యోగ ప్రాముఖ్యత అవగాహన గూర్చి వివరించారు. విద్యార్థులతో యోగా ఆసనాలు చేయించారు. మరియు వైద్యాధికారులు ఆరోగ్యం, జీవితం,విలువలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమర్నాథ్, ఎస్ ఎన్ ఓ విమల్ కుమార్, ఏఎన్ఎం ఊర్మిళ, ఆశా కార్యకర్తలు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత, తదితరులు పాల్గొనినారు.

## ఓటమి భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదు

**మంథని ఏప్రిల్ 21( నినాదం న్యూస్):**



ఓటమి బయంతోనే కాంగ్రేస్ ప్రబుత్వం స్థానిక ఏన్నికలు నిర్వయించడం లేదని ముత్తారం బి అర్ ఎస్ మండల శాఖ అద్యక్షుడు పోతుపేద్ది కిషన్ రేడ్డి ఆదివారం ఓక ప్రకటనలో అరోపించారు. దేశానికి పల్లేలు పట్టు కోమ్మలని మహత్మ గాందీ అన్నమాటలను కాంగ్రేస్ ప్రభుత్వం తూట్లు పోడుస్తుందని స్థానిక సంస్థల ఏన్నికలు నిర్వయించక పోవడం వల్లా కేంద్రం నుండి వచ్చే నిదులు రాక గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. గ్రామాలలో జై బాపుజీ జైం బీం అంటు ప్రచారం చేసే కాంగ్రేస్ నాయకులకు పల్లేలో పరిస్థితులు కనపడటం లేదా అని ప్రశ్నించారు. సర్పంచ్ లు ఉన్నప్పుడు కేంద్రం అభివృద్ధి జరిగినా పంచాయితీలను ఉత్తమ గ్రామ పంచాయితీలుగా ఏంపిక చేసి అవార్డ్ లు రివార్డులు ఇచ్చేవారని ఏన్నికల మేనిపేస్టోలో అరు గ్యారంటీలు 420 హామీలు అమలు చేయలేక ప్రజల వ్యతిరేకతను మూటగట్టుకుని సర్పంచ్ ల పదవి కాలం 15నేలలు పూర్తీ అయినా ఓటమి బయంతోనే స్థానిక సంస్థల ఏన్నికలు నిర్వయించడానికి ప్రభుత్వం బయపడుతుందని అన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్యాడీ క్లీనర్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి
- నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి పై అవగాహన కల్పన
- ఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి,ఏప్రిల్ 21(నినాదం న్యూస్):**
మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ తో కలిసి ఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఎలిగేడు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం,లాలపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు, ఎంపిపిఎస్ పాఠశాల,సుల్తాన్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,నర్సాపూర్ గ్రామంలో ఎంపిపిఎస్,ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం కలెక్టర్ ప్రత్యేకంగా మంజూరు చేసిన నిధులతో చేపట్టిన పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలిగేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు చేపట్టిన డైనింగ్ హాల్,కాంపౌండ్ వాల్ పనులను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. లాలపల్లి గ్రామంలో చివరి దశకు చేరుకున్న కాంపౌండ్ వాల్ పనులు పూర్తి చేయాలని, పాఠశాలకు పెయింటింగ్ పనులు సైతం ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. వేసవి దృష్ట్యా ఉపాధి హామీ పని ప్రదేశాలలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.
సుల్తాన్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయురాలు వావిలాల సంధ్యా రెడ్డి ను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. అక్కడ పూర్తి చేసుకున్న డైనింగ్ హాల్,కాంపౌండ్ వాల్ పనులను పరిశీలించారు. నర్సాపూర్ గ్రామంలో ఎం.పీ.పీ.ఎస్, పాఠశాలలో ఫ్లోరింగ్, విద్యుత్ పనులు, పేయింటింగ్ పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఎలిగేడు,నర్సాపూర్ గ్రామాలలో ప్యాక్స్ ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తప్పనిసరిగా ప్యాడి క్లీనర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. శుభ్రం చేసిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు,తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని,ఆ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. హార్వెస్టర్లతో వ్యవసాయ అధికారులు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పంటలు పచ్చి మీద ఉన్నప్పుడు కోతలు చేయవద్దని అవగాహన కల్పించాలని అన్నారు. అంతకు ముందు ఎలిగేడు రైతు వేదిక వద్ద భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి పై అవగాహన కల్పించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డి.యం.శ్రీకాంత్,ఎలిగేడు మండల తహసిల్దార్ బషీర్,ఎంపీడీవో భాస్కర రావు,మండల పంచాయతీ అధికారి కిరణ్,సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్న రకం ధాన్యం మిల్లింగ్‌కు పకడ్బందీ చర్యలు

- సన్న రకం ధాన్యం కొనుగోలుపై సంబంధిత
- అధికారులతో రివ్యూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ఏప్రిల్ 21(నినాదం న్యూస్):**
సన్న రకం ధాన్యం మిల్లింగ్ కు తరలించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సన్న రకం ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, యాసంగి పంటలో మన జిల్లాలో లక్ష మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. మార్కెట్ లో డిమాండ్ లేని సన్న రకం విత్తనాల గురించి వ్యవసాయ శాఖకు నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సన్న రకం ధాన్యం మిల్లింగ్ చేసేందుకు 10 బాయిల్డ్ రైస్ మిల్లులను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, పౌర సరఫరాల అధికారి సమన్వయం చేసుకుంటూ ఏ కొనుగోలు కేంద్రం నుంచి ఏ రైస్ మిల్లులకు సన్న రకం ధాన్యం రవాణా చేయాలో ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలోని రా రైస్ మిల్లర్ యజమాన్య లతో సమావేశం నిర్వహించి సన్న రకం ధాన్యం కేటాయింపు కు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు సూచించాలని, ప్రభుత్వ నిబంధనలను ఒప్పుకున్న రైస్ మిల్లర్లకు మిల్లింగ్ కేటాయింపులు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు సన్న రకం ధాన్యం దిగుబడికి ముందుకు రాని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అవసరమైన గోదాములను సంసిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఎం శ్రీకాంత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ , సంబంధిత అధికారులు, డి.ఆర్. డి.ఓ కాళిందిని, తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ కాలనీ అంగన్‌వాడీలో పోషణ్ పక్వాడ



**సుల్తానాబాద్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):**
పోషణ్ పక్వాడ కార్యక్రమం లో భాగంగా సుల్తానా బాద్ మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీ అంగన్వాడి కేంద్రంలో సోమవారం ప్రీస్కూల్ మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎ సిడిఎస్ సంపద కుమారి, సూపర్వైజర్ స్వరూప రాణి ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ ,పో షణ పక్వాడ కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెం టర్లో నిర్వహిం చడం జరుగుతుందని అన్నారు. పిల్లలకు ప్రతి రోజు బాలామృతం తినిపించడం వల్ల కలిగే లాభాలను, ఇవ్వ వలసిన పౌష్టికాహా రం గురించి వివరించారు. అలాగే 1000 రోజులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గర్భిణీ లు సాధారణ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని, పుట్టిన గంటలోపు శిశువులకు ముర్రుపాలు తా గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య, ఏఎన్ఎం చైతన్య, ఆశ కోమల, నల్ల శ్రీలత, అంజలీదేవి, సునీత, స్వాతి అంగన్వాడీ టీచర్లతో పాటు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరు పాల్గొన్నారు.

# వరిధాన్యం బకాయిలు చెల్లించాలి



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):**
జిల్లాలో యాసంగి 2022-23 సంవత్సరానికి సంబంధించి వరిధాన్యం బకాయి ఉన్న రైసిమిల్లర్లు బకాయిలను వెంటనే పూర్తిగా చెల్లించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్తో కలిసి జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, రైస్మిల్లర్లతో బకాయి చెల్లింపులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి 2022-23 సంవత్సరానికి గాను రైస్ మిల్లులకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా ఆక్షన్ వరిధాన్యం బకాయి ఉన్న దాదాపు 87 కోట్ల రూపాయలను రైస్ మిల్లర్లు వెంటనే చెల్లించాలని, 1 కోటి రూపాయల లోపు ఉన్న వారు తక్షణమే చెల్లించాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆక్షన్ వరిధాన్యం బకాయి పూర్తి చేసి యాసంగి 2024-25కు సంబంధించి వరిధాన్యం దిగుమతి చేసుకోవడానికి సంసిద్ధంగా ఉండాలని, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

# జల్సాల కోసం గంజాయి విక్రయాలు

### -అరెస్టు చేసిన జైపూర్ పోలీసులు



**చెన్నూర్ ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):**
: జల్సా లకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించేందుకు గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను సోమవారం జైపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం..సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రాటే నగేష్, చౌతాకారి శ్రీకాంత్, ఇద్దరు స్నేహితులు. సులువుగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో అప్పుడప్పుడు ఆసిఫాబాద్ జిల్లా లోని కాగజ్ నగర్ కి వారి యొక్క మోటార్ సైకిల్ పై వెళ్ళి అక్కడ గుర్తు తెలియని వ్యక్తుల వద్దనుండి, సుమారు అయిదు వందల గ్రాముల వరకు గంజాయిని కొనుక్కొని వచ్చి కొంత గంజాయిని తాగుతారు. మిగిలిన గంజాయిని చిన్న చిన్న పాకెట్ లు చేసి ఒక పాకెట్ కి రూ.500 చొప్పున గంజాయి తాగే వారికి అమ్ముతారు. వచ్చిన డబ్బులని జల్సాలకి వాడుకుంటారు. వారం రోజుల క్రితం వారి యొక్క వెహికల్పై ఆసిఫాబాద్ జిల్లా లోని కాగజ్ నగర్ వెళ్ళి అక్కడ ఒక గుర్తుతెలియని వ్యక్తి దగ్గర సుమారు 500 గ్రాముల గంజాయిని రూ.5000 కి కొనుక్కొని వచ్చి కొంచెం గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లు చేసి, గంజాయి తాగే చుట్టూ పక్కల ఏరియా లో వారికి అమ్మి వచ్చిన డబ్బులని జల్సాలకి వాడుకున్నారు. మిగిలిన గంజాయిని రాటీ నగేష్ వద్ద ఉంచినారు. సోమవారం ఇద్దరు వ్యక్తులు ఈ గంజాయిని ఎవరికైనా అమ్ముదామని పట్టుకొని వచ్చి టేకుమట్ల రోడ్డు ప్రక్కన ఉన్న ఇందారం గ్రామనికి చెందిన ప్లాంటేషన్ వద్ద ఉండగా పోలీసువారు వచ్చి పట్టుకున్నారు. రాటీ నగేష్ వద్ద నుండి 102 గ్రాముల గంజాయి సెల్ ఫోన్ మరియు మోటార్ సైకిల్ నీ మరియు చౌతాకారి శ్రీకాంత్ వద్దనుండి సెల్ ఫోన్, స్వాదీన పర్చుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రామలక్ష్మి తెలిపారు...

## రాష్ట్ర కుష్టు వ్యాధి నివారణ బృందం పర్యటన



**పెద్దపల్లి, ఏప్రిల్ 22(నినాదం న్యూస్):**
కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం వైద్య సిబ్బందితో పాటు అందరూ కృషి చేయాలని రాష్ట్ర కుష్టు వ్యాధి నివారణ బృందం పేర్కొంది. సోమవారం మండలంలోని రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని ఆ బృందం సందర్శించి అక్కడి ఏఎన్ఎం ఆశా వర్కర్లకు కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన చేశారు. ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి ఎండిటి డ్రాప్ ద్వారా చికిత్స అందించినచో ఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా వ్యాధిగ్రస్తులకు అంగవైకల్యం కలగకుండా నివారించవచ్చని వారు చెప్పారు. అనంతరం రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రిపోర్టులను పరిశీలించి ఎల్ సి డి సి పై పలు సూచనలు చేసి కుష్టు వ్యాధి నివారణ పద్ధతులపై అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బృందం సభ్యులు డాక్టర్ సంపత్, డిపిఎంఓ వెంకటేశ్వర చారి, శంకర్ రెడ్డి, డాక్టర్ సురేందర్, డి ఎం హెచ్ ఓ అన్న ప్రసన్న కుమారి, డిపిఎమ్ఓ దేవి సింగ్, రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, ఎంపీ కృష్ణమాచారి తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలకు ఫర్నీచర్ అందజేత

### -వీర శారద లక్ష్మణ్



**సుల్తానాబాద్, ఎప్రిల్ 21(నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ కు సోమవారం 40వేల విలువ గల డిస్క్ బెంచీలను ప్రధానోపాధ్యాయురాలు వీ ర శారద లక్ష్మణ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ, 118 మంది కలిగి ఉన్న పాఠశా లలో విద్యా ర్థులు నేలపై కూర్చోవడం చూసి చ లించిపోయ అని, అందుకే సొంత ఖర్చులతో 40 వేల విలువగల 40 డెస్క్ బెంచీలు తయారు చే యించి అందజేశానని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా పట్టణ ప్రజలువిద్యార్థులు,ఉపాధ్యాయు లు వీర శారద లక్ష్మణ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన పోతర వేని క్రాంతి



**మంథని టౌన్ ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** ఇటీవల మంథని తహసీల్దార్ (ఎమ్మార్వో) గా బాధ్యతలు స్వీకరించిన గిరివేన కుమారస్వామిని సోమవారం బిజెపి అధికార ప్రతినిధి పోతర వేని క్రాంతి కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు. ఆయనతో పాటు మంథని బీజేపీ నాయకులు నారమల్ల కృష్ణ ఉన్నారు.

### స్పందించిన అధికారులు...
# ప్రజల దాహార్తిని తీరుస్తున్నరు




**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** నినాదం కథనానికి అధికారులు స్పందించారు. ఇటీవల అనంతగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఏర్పాటుచేసి కనీసం వాటిలో కుండలు ఏర్పాటు చేసి నీటిని అందుబాటులోకి ఉంచక పోవడంతో నినాదం దినపత్రిక సోమవారం చలివేంద్రం సరే కుండ లేవి అంటూ కథనాన్ని ప్రచురించింది. ఈ కథనానికి అధికారులు స్పందించారు . చలివేంద్రంలో మూడు కుండలు ఏర్పాటు చేయడంతో పాటు, సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు వాహనదారులకు నీటిని అందిస్తూ దాహార్తిని తీరుస్తున్నారు. విపరీతమైన ఎండవేడికి ప్రజలు చలివేంద్రం వద్ద కొద్దిసేపు ఆగి మంచినీటిని తాగి తిరిగి తమ ప్రాంతాలకు ప్రయాణం కొనసాగిస్తున్నారు.

# మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ

### పట్టించుకోని అధికారులు

**కొడంగల్, ఏప్రిల్ 21 (నినాదం న్యూస్):** కొడంగల్ మండలం లోని ఉడిమేశ్వరం గ్రామంలో మిషన్ భగీరథ పైల్‌లైన్ లీకేజీ కావడంతో నీరు వృథా అవుతుం దనీ,సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆరోపించారు.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ కావడంతో తాగునీరు వృథా అవుతుందని వెల్లడించారు. భగీరథ పైప్‌లైన్ లీకేజి చాలా రోజులుగా అవుతుందని సంబంధిత అధికారులు, పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు ఆరోపించారు. పైప్ లైన్ లీకేజీ తో నీరు వృధాగా పోవడమే కాక నీరు నిలిచి దోమలకు, ఈగలకు ఆవాసాలుగా మారే ప్రమాదం ఉందన్నారు, బయటకు వచ్చిన నీరు లీకేజీ తో ఆగిన తర్వాత పైపులలోకి మురికి నీరు చేరుతుందని ఆ నీటినే ప్రజలు తాగితే అనారోగ్య సమస్యలు వచ్చే పరిస్థితి ఉందన్నారు, తక్షణమే లీకేజీ అరికట్టి మళ్లీ పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు పూర్తి జాగ్రత్తలు చేపట్టేలా అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుకుంటున్నారు. పంచాయతీ కార్యదర్శి రమేష్ ను వివరణ కోరగా



ఎలాంటి పైప్ లైన్ లీకేజీ లేదని మా దృష్టికి అలాంటిదేమీ రాలేదని ఒకవేళ లీకేజీ ఉంటే అరికడతామని తెలిపారు.

# ప్రజావాణిలో సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 21(నినాదం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి నుండి దరఖాస్తులు స్వీకరించారు. భీమిని మండలం చిన్నగుడిపేట గ్రామానికి చెందిన రెడ్డి స్వామి తన భూవివాదం విషయంలో తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం నంనూర్ గ్రామానికి చెందిన ఆత్మకూరి అనూష తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన ఎండి. అప్సర్ ఖాన్ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ భూములను అక్రమంగా విక్రయించడంతో పాటు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం పెద్దనపల్లి గ్రామానికి చెందిన కొక్కర లక్ష్మి తాను గతంలో కొనుగోలు చేసిన భూమి నుండి జాతీయ రహదారి విస్తరణలో కొంత భూమి పోయిందని, మిగిలిన భూమికి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం ర్యాలీ గ్రామానికి చెందిన బియ్యాల శంకర్ తనకు గ్రామ శివారులో గల భూమికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన ఎస్. అంజయ్య తనకు గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ఇట్టి భూమి నిషేధిత జాబితాలో చేర్చబడిందని, సవరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణంలోని విద్యానగర్కు చెందిన ఆవుల నిర్మల తన తండ్రికి హాజీపూర్ మండలం వేంపల్లి శివారులో లావుని పట్టా భూమి ఉందని, ఆన్లైన్ రికార్డులలో ఇతరుల వివరాలు చూపుతున్నాయని, ఈ విషయంపై విచారించి తన తండ్రి మరణించినందున ఇట్టి భూమిని తన పేరిట విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం ఊరు మందమర్రి గ్రామానికి చెందిన మెరుగు పోసు తనకు వంశ పారంపర్యంగా సంక్రమించిన భూమికి సంబంధించి హద్దులు నిర్ణయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నామని, ఇట్టి భూమికి సంబంధించి హైకోర్టు నందు కేసు కొనసాగుతుందని, భూమి హద్దులు సమర్పించవలసి ఉన్నందున త్వరగా హద్దులు నిర్ణయించి ఇవ్వగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 21(నినాదం న్యూస్)**భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్.ఓ. ఆర్. చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతులు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో గల రైతు వేదికలో భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, తహశిల్దార్ శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టంలో హక్కులు, రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్స్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందు పర్చడం జరిగిందని తెలిపారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఇందు కొరకు కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేసిన మండలంలో జూన్ 2వ తేదీ వరకు సమస్యల పరిష్కరించి, మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి ఆగస్టు 15వ తేదీ లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, సర్వే ప్రక్రియలో సంబంధిత సర్వేయర్లు, ఇతర అధికారుల నియామకంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, రైతులకు పట్టాభూమి, లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, టైటిల్, పొసెషన్ సంబంధిత సమస్యలు, కోర్టులో కొనసాగుతున్న కేసులను మినహాయించి మిగిలిన వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్.ఓ. ఆర్. చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతు ప్రయోజనం దిశగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నినాదం సినిమా

### ట్రెండీ లుక్స్‌తో కుర్రాళ్లను ఫిదా చేస్తున్న మాళవిక మోహనన్

సౌత్ హీరోయినే అయినా.. గ్లామర్ విషయంలో నార్త్ బ్యూటీస్‌కు కూడా పోటీ ఇచ్చే అందాల భామ మాళవిక మోహనన్. కెరీర్‌లో బిగ్ సక్సెస్‌లు లేకపోయినా.. ఫిలిం సర్కిల్స్‌లో ఈ బ్యూటీ పేరు గట్టిగానే వినిపిస్తుంటుంది.తాజాగా సోషల్ మీడియా వేదిక ఈ కోమలి షేర్ చేసిన ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. మీరు కూడా ఈ ఫోటోలపై ఓ లుక్కేయండి.సౌత్ హీరోయినే అయినా.. గ్లామర్ విషయంలో నార్త్ బ్యూటీస్‌కు కూడా పోటీ ఇచ్చే అందాల భామ మాళవిక మోహనన్. కెరీర్‌లో బిగ్ సక్సెస్‌లు లేకపోయినా.. ఫిలిం సర్కిల్స్‌లో ఈ బ్యూటీ పేరు గట్టిగానే వినిపిస్తుంటుంది. తాజాగా సోషల్ మీడియా వేదిక ఈ కోమలి షేర్ చేసిన ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. మీరు కూడా ఈ ఫోటోలపై ఓ లుక్కేయండి.4 ఆగస్టు 1993న కేరళ రాష్ట్రంలోని కన్నూర్ జిల్లాలోని పయ్యనూర్ లో జన్మించింది వయ్యారి భామ మాళవిక మోహనాన్. ప్రముఖ టోగ్రాఫర్ కె.యు.మోహనన్ కూతురు ఈ బ్యూటీ. మహారాష్ట్ర రాజధాని ముంబైలో పెరిగింది ఈ ముద్దుగుమ్మ.తన తండ్రిలనే టోగ్రాఫర్‌గా లేదా దర్శకురాలిగా అవ్వాలన్న ఆశతో ముంబైలోని విల్సన్ కాలేజీలో మాస్ మీడియాలో డిగ్రీ పూర్తి చేసింది. ప్రముఖ మలయాళ నటుడు మమ్ముట్టి నటించిన ఫెయిర్‌నెస్ క్రీమ్ కోసం కమర్షియల్ షూట్‌కి ఆమె తన తండ్రితో కలిసి వెళ్లింది.మాళవికకు నటనపై ఉన్న ఆసక్తి గురించి నటుడు ఆరా తీసి మలయాళ చిత్రంలో తన కుమారుడు దుల్కర్ సల్మాన్ సరసన నటించే అవకాశం కల్పించారు. తన నిర్ణయం కోసం కొంత సమయం తీసుకుని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆలా పట్టం పోల్ అనే మలయాళీ చిత్రంతో కథానాయకిగా తొలిసారి నటించింది. 2016లో నాను మట్టు వరలక్ష్మి అనే చిత్రంతో కన్నడలో పరిచయం అయింది. 2019లో పేట చిత్రంతో తమిళ అరంగేట్రం చేసింది. ప్రస్తుతం ప్రభాస్ ప్రధాన పాత్రలో మారుతి దర్శకత్వంలో రాజా డీలక్స్ లో హీరోయిన్ గా తొలిసారి డైరెక్ట్ తెలుగు మూవీ చేస్తుంది.




# ఆనంది ఓ అందాల నిధి

### నీ చూపుతో చంపకే అందరినీ

బ్యూటీ, అందాల తార ఆనంది చీర కట్టులో అందరినీ ఆకట్టుకుంటుంది. శ్రీదేవీ సోడా సెంటర్ తో మంచి ఫేమ్ అందుకున్న ఈ ముద్దుగుమ్మ తాజాగా తన ఇన్ స్టాలో చీరలో అందంగా ఉన్న ఫొటోలు షేర్ చేసింది.ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.అందాల ముద్దుగుమ్మ ఆనంది గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. డిసెంబర్ 10న ఈ అమ్మడు వరంగల్ జిల్లాలో జన్మించింది. డ్యాన్స్ మీద ఉన్న ఇష్టంతో ఆట జూనియర్స్ లో తన డ్యాన్స్ తో అందరినీ అలరించింది ఈ ముద్దుగుమ్మ. తర్వాత నటిగా వెండితెరపైకి ఎంట్రీ ఇచ్చింది.ఈ బ్యూటీ 2012లో వచ్చిన బస్టాఫ్ ద్వారా వెండితెరకు పరిచయం అయ్యింది. తర్వాత ఈ రోజుల్లో, ప్రియతమా నీవచట కుశలమా, నాయక్, గ్రీన్ సిగ్నల్ వంటి చాలా ల్లో నటించి మెప్పించింది.తెలుగులోనే కాకుండా తమిళంలో కూడా చాలా లు చేసి, తన నటనతో ఎంతో మందిని ఆకట్టుకుంది ఈ చిన్నది. అక్కడగ కూడా ఈ బ్యూటీ అందానికి, నటనకు చాలా మంది ఫిదా అయిపోయారు.రీసెంట్ గా శివంగి తో మరోసారి తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ ముద్దుగుమ్మ తన నటనా విశ్వరూపం చూపిందనే చెప్పాలి. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుతున్నాయనడంలో అతిశయోక్తి లేదు. అంతగా ఆకట్టుకుంది.ఇక తాజాగా ఈ బ్యూటీ చీరలో తన అందాలతో కుర్రకారును మాయ చేసింది. సింపుల్ చీరలో, గ్లామర్ గా కనిపిస్తూ అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



### కొత్త ప్రయాణం మొదలు..
# సమంత ఆశలన్నీ దానిపైనే

ఏ మాయ చేశావే తో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ సమంత. ఈ బ్యూటీ గురించి ఎంత చెప్పినా తక్కువే. అతి తక్కువ సమయంలోనే తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకొని, స్టార్ హీరోయిన్ గా సత్తా చాటింది.ఎన్నో అవార్డ్స్ కూడా అందుకుంది.ఇక నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ నటి, పెళ్లైన



నాలుగు సంవత్సరాల తర్వాత మనస్పర్థల కారణంగా ఇద్దరు పరస్పర అంగీకారంతో విడిపోయిన విషయం తెలిసిందే.డివోర్స్ తర్వాత నుంచి సమంత నిత్యం వార్తల్లో నిలుస్తోంది. ఎప్పుడూ సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి సంబంధించిన ఏదో ఒక వార్త చక్కర్లు కొడుతూనే ఉంటుంది.ఇక డివోర్స్, మయోసైటీస్ తర్వాత సమంత చాలా రోజుల పాటు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉన్న విషయం తెలిసందే.ఇక ఈ మధ్య సెకండ్ హిన్నింగ్స్ స్టార్ట్ చేసి పలు లు, వెబ్ సిరీస్ లతో ఫుల్ బిజీ అయిపోయింది.ముఖ్యంగా ఈ నటి ట్రలాలా అనే సొంత నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.ఈ బ్యానర్ మీద శుభం అనే మే 9న విడుదల కానుంది. దీంతో సమంత ఆశలన్నీ ఈ మీదే పెట్టుకున్నట్లు తెలుస్తుంది. ఎందుకంటే తాను నిర్మించిన నిర్మాణ సంస్థ నుంచి వస్తున్న తొలి మూవీ విడుదలై మంచి హిట్ అందుకోవాలని. దీంతో తన కొత్త ప్రయాణం మొదలు కావాలని ఈ బ్యూటీ కోరుకుంటుంది. ఈ క్రమంలోనే ఈ చిన్నది తన హిట్ కావాలని తిరుమలకు వెళ్లి పూజలు చేసిన విషయం తెలిసిందే.ప్రస్తుతం సమంత శుభం మూవీ ప్రమోషన్స్ లో పాల్గొంటుంది. ఈ క్రమంలోనే ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన పలు ఫొటోలు నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి.



### ఉల్లి పొరలాంటి చీరలో
# కావ్య అందాల సెగలు

చీర కడితే ఏ అమ్మాయి అయినా సరే అందంగా కనిపిస్తుంది. కానీ ఈ బ్యూటీ మాత్రం చీరలో అందంగా కాదు, అచ్చం అప్సరసలానే ఉంది అంటున్నారు ఈ ముద్దుగుమ్మ అభిమానులు.ఉల్లి పొరలాంటి చీరలో హాట్ లుక్స్ తో కుర్ర కారును ఆగం చేస్తుంది ఈ బ్యూటీ. నటి కావ్య చీరలో తన అందంతో మాయ చేస్తుంది.అందాల ముద్దుగుమ్మ కావ్య కళ్యాణ్ రామ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. గంగోత్రి లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించిన ఈ బ్యూటీ, బలంగం తో ఓ వర్ నైట్ స్టార్ అయిపోయింది.బలంగం తో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకున్న ఈ చిన్నది తర్వాత వరసగా లు చేస్తూ ఫుల్ బిజీ అయిపోతుందని అందరూ అనుకున్నారు. కానీ ఊహించిన స్థాయిలో ఈ అమ్మడుకు అవకాశాలు రావడం లేదు అనే చెప్పాలి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫొటోస్ షేర్ చేస్తూ కుర్రకారును మాయ చేస్తుంటుంది. మోడ్రన్ డ్రెస్ ల్లో, స్కిన్ టైట్ డ్రెస్ ధరిస్తూ.. గ్లామర్ గేట్లను ఎత్తేస్తుంది ఈ ముద్దుగుమ్మ.కానీ ఇప్పుడు ఈ బ్యూటీ చీరకట్టులో అందంగా కనిపించింది. ఉల్లిపొరలాంటి చీరలో తన అందాలతో కుర్రకారుకు మత్తెక్కిస్తుంది. చేతిలో పుస్తకం పట్టుకొని ఫొటోలకు ఫోజులిచ్చింది. మరో ఫొటోలో తన పెట్ డాగ్ ను ప్రేమగా దగ్గరికి తీసుకుంటూ ఉన్న ఫొటోలు షేర్ చేసింది.ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి. వీటిని చూసిన ఈ ముద్దుగుమ్మ ఫ్యాన్స్, చీరలో అందంగా కాదు అచ్చం అప్సరసలానే ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741